సంపుటము : IV
నెం. : 3

18 ఏప్రిల్, 1998,
శనివారము,
(శక సం. 1920,
చైత్ర – 28).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు
అధికార నివేదిక
విషయ సూచిక

పేజీ నెం

1. సభా కార్యక్రమము.
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి. .. 261

2. ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు . 262

3. స్వల్ప వ్యవధి ప్రశ్న .. 290

4. ప్రకటన:
   ఎథిక్స్ కమిటీ ఏర్పాటు గురించి. .. 293

5. ఎథిక్స్ కమిటీ ఏర్పాటు గురించి చర్చ .. 294

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు . 321

7. ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు:
   ఆరోగ్య విధానము గురించి. .. 322

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1998.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

సభాపతి:		శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్ మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక		శ్రీ పి. చంద్రశేఖర్ శ్రీమతి కె. ప్రతిభా భారతి శ్రీ కర్రా సుబ్బారెడ్డి శ్రీ డి ఎస్. రెడ్యానాయక్ శ్రీ డి రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి .	:	శ్రీ ఎస్.డి.కమలాకర్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి వి. శర్మ శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు
ఉప కార్యదర్శులు:	:	శ్రీ కె. తుల్జానందసింగ్ శ్రీ అహమద్ అతావుల్లా శ్రీమతి టి. అంజనీబాయి శ్రీ టి.వి. సత్యనారాయణ శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఖాజా మొయినుద్దీన్ శ్రీ ఆర్. భాస్కరన్ శ్రీ ల్మెకూర్ రెహమాన్ అన్సారీ శ్రీ ఆర్. అంజయ్య శ్రీ సయ్యద్ అహమద్ శ్రీ ఎస్.వి. రామిరెడ్డి శ్రీమతి వి. జయకుమారి శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ పి కాశిరాజు శ్రీ కె. హరినారాయణరావు శ్రీ పి. వెంకటరామారావు.
చీఫ్ రిపోర్టర్	:	**శ్రీ ఎస్. రాజ సదారామ్.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షలు

అధికార వేదిక

(పదమూడవ సమావేశము : ఇరవై ఒకటవ రోజు)

శనివారము, ఏప్రిల్ 18, 1998

(సభ ఉదయం 9 00 గంటలకు సమావేశమైనది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నంబర్ 4724. మిస్టర్ ఫర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్

శ్రీ పి నాగేశ్వరరావు(ఖమ్మం) - సార్, టొబాకో ప్యాకెజెస్ గురించి అడ్జర్నమెంట్ మోషన్స్ ఇచ్చాముండీ

Mr. Speaker:- The Adjournment Motion given notice of by Smt. N. Lakshmi Parvathi, Sri T.S.L. Naicker and Sri H. Appaiah Dora with regard to illegal purchase of temple Land worth Rs.30 lakhs for Rs.3,25,000/- only at Gullapalli Village of Guntur District by Smt. E. Seetharamamma, MLA in connivance with the Minister for Endowments and Commissioner of Endowments has been disallowed.

I advise the Members that this type of allegations should not be made in the notice of adjournment motion. This is not a good practice. Unless you give notice under Rule 281 you are not supposed to make allegations against a Member. You give notice under different head and I will try to adjust.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్, టొబాకో ప్యాకెజస్ గిట్టుబాటు ధర గురించి.

Mr. Speaker:- I have received. The Adjournment Motion given notice of by Sarvasri P. Nageswara Rao, Ch. Rajeswara Rao, V. Satyanarayana, V. Abbaiah, G.M.N.V. Prasad, K. Subba Raju, Ch. Vittal Reddy, M.B.Chowhan, D. China Mallaiah and

B. Pullaiah with regard to falling down of the rates of Varginia Tobacco in Khammam, Ongole, West Godavari and other Districts resulting in severe problems to the farmers has been disallowed.

You are at liberty to give notice under different head or you raise during Zero-Hour.

శ్రీ పి నాగేశ్వరరావు:- మీరు ఇస్తామంటే, We will be very happy.

Mr. Speaker:- We see how many 304s we can takeup during this Session. I am not disallowing matters under 304 or 74 or any other notice. Answers are ready. If you want to get answers on the floor of the House you have to co-operate with the Chair.

Sri K. Vidyadhar Rao:- Sir, one submission.

Mr. Speaker:- I do not allow now.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సార్, సోమవారం ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:- మీరు వేరే నోటీసు ఇవ్వండి. నేను టైమ్‌ను బిఎ అడ్జస్ట్ చేసి ఇస్తాను

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సోమవారం ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:- టైమ్‌ను బిఎ ఇస్తాను ఇప్పటికే 304లు నాలుగైదు ఉన్నాయి

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మత్స్యగెడ్డ వంతెన నిర్మాణము

1.

*4724-(పి) సర్వశ్రీ కె వెంకటనాయుడు(పాడేరు), శ్వేతంసెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం):- రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా:

(అ) పాడేరు, లోతుగెడ్డ ఆర్. అండ్ బి. రోడ్డుపై మత్స్యగెడ్డవద్ద ఎక్కువ ఎత్తుఉండే వంతెన నిర్మాణానికి ప్రపంచబ్యాంక్ నిధులనుండి 1995-96 సంవత్సరంలో 1 కోటి 20 లక్షల రూపాయలను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) మునుపటి ప్రభుత్వ హయాంలో, మత్స్యగెడ్డ వంతెన నిర్మాణానికై శంకుస్థాపన చేసిన విషయం కూడ వాస్తవమేనా;

(ఇ) ఎప్పటిలోగా సదరు వంతెన నిర్మాణాన్ని పూర్తిచేస్తారు? ఈ విషయమ్మై ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

రోడ్లు, భవనాల శాఖమంత్రి (శ్రీ ఎస్ వి. సుబ్బారెడ్డి):- (అ) లేదండి

(ఆ) అవునండి

(ఇ) ఈ పనికోసం పరిపాలక మంజూరును ఇవ్వడం జరుగలేదు. దానిని మంజూరు చేసి, ఏజన్సీని నిర్ణయించిన తరువాత రెండు సంవత్సరాలలో ఆ పనిని పూర్తి చేయడ మవుతుంది

శ్రీ కె వీర్రాజనాయుడు.- అధ్యక్షా, పాడేరు లోతుగడ్డ రోడ్డు చాల ఇంపార్టెంట్ రోడ్డు మా పార్లమెంటరీ నియోజకవర్గమ్మైన భద్రాచలానికి వెళ్లడానికి ఇదే ప్రధానరోడ్డు అంతేకాకుండా మా ఏజన్సీ ప్రాంతంలోని పింతపల్లి, కొయ్యూరు, జీ కె వీధి, జి. మాడుగుల మండలాలకు వెళ్లాలన్నారే ఇదే రోడ్డు, వరగలు వస్తినప్పుడు కనీసం వారం రోజులపాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతూ ఉంటుంది. నేను అనేక పర్యాయాలు ఈ విషయమ్మై చెప్పడం జరిగింది. మంత్రిగారు సమాధానం చెపుతూ మత్స్యగెడ్డ వద్ద వంతెన నిర్మాణానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేదని చెప్పారు. శాంక్షన్ లేకుండా శంఖుస్థాపన ఎట్లాచేశారు? కనీసం ఈ 1997-98 సంవత్సరానికి అయినా వంతెన నిర్మాణం చేపట్టడానికి వర్యలు తీసుకొంటారా?

శ్రీ ఎస్ వి సుబ్బారెడ్డి:- అధ్యక్షా, 5.11.1990వ తేదీన అప్పటి మినిస్టర్‌గారు ఫౌండేషన్ వేశారు అప్పటికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వలేదు. ఆ పని కూడ శాంక్షన్ కాలేదు అదేవిధంగా వరల్డ్‌బ్యాంక్ వాళ్లు ఇరిగేషన్ కు సహాయం చేస్తామని ఎలాంటి నోమ్ ఇవ్వలేదు ప్రస్తుతం అక్కడ ఒక కాజ్-వే ఉంది కాబట్టి ట్రాఫిక్‌కు ఏమాత్రం అంతరాయం లేదు. ఎప్పుడైనా వరదలు వస్తినప్పుడు తప్పిస్తే, మిగతా రోజుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం లేదు. ఫండ్స్ ప్రాబ్లమ్ వల్ల ఆ ప్రాజెక్టు టేకప్ చేయలేదు.

Whenever funds are available we are able to takeup that bridge Sir.

శ్రీ కె. వీర్రాజనాయుడు:- అధ్యక్షా, మంత్రిగారు ఫండ్స్ వస్తిన తరువాత కడతా మంటున్నారు. దీనివల్ల చాల ఇబ్బంది ఉంది. ఏజన్సీ ఏరియాలో ఆ రోడ్డు చాల ఇంపార్టెంట్ కాబట్టి మత్స్యగడ్డ వద్ద వంతెన లేకపోతే ఏజెన్సీ ప్రాంతాల్లో వివిధ మండలాలకు రవాదారి సౌకర్యం ఉండదు. కాబట్టి దయచేసి వరల్డ్ బ్యాంక్ నుండి నిధులు తెప్పి త్వరగా కంప్లీట్ చేస్తారా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను

శ్రీ ఎస్.వి సుబ్బారెడ్డి:- సార్, గౌరవసభ్యులకు ఇంతకుముందే మనవిచేశాను ఇప్పుడు అక్కడ ఒక కాజ్-వే ఉంది. అక్కడి ట్రాఫిక్‌కు అంతరాయం లేదు. ఫండ్స్ పొజిషన్ బట్టి మేము దానిని తప్పకుండా గుర్తింపులోకి తీసుకొని పని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాం.

Mr. Speaker:- Q.No. 192(6594) is postponed at the request of the Member.

ఎయిడెడ్ పాఠశాలలకు గ్రాంట్లు

193–

*3147–శ్రీ కె రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం)– వారిశాల విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) డొనేషన్‌లను వసూలు చేస్తున్నప్పటికీ ఎయిడెడ్ పాఠశాలలకు సుమారు రూ 1698/– కోట్ల విద్యా గ్రాంటును మంజూరు చేస్తున్న విషయం వాస్తవమేనా,

(ఇ) అయినచో, అట్టి ఎయిడెడ్ పాఠశాలలకు గ్రాంట్లను నిలుపు చేయాలని పిటిషన్‌ను ప్రభుత్వం పరిశీలిస్తుందా?

వారిశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కె ఇ ప్రభాకర్) – (అ) లేదండీ ఎయిడెడు సంస్థలతోపాటు మొత్తం పాఠశాల విద్యాశాఖకు చెందిన అన్ని పథకాలకొరకు రూ 1698 కోట్ల మొత్తాన్ని ఉద్దేశించబడమయింది. 1997–98 సంవత్సరంలో, రాష్ట్రంలోని అన్ని ఎయిడెడు వారిశాలలకొరకు టీచింగు గ్రాంటు నిమిత్తం రూ 171 82 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసింది ఎయిడెడు పాఠశాలలలో డొనేషన్స్ వసూళ్లకు సంబంధించి ఏ విధమైన రిపోర్టులు అందలేదు

(ఆ) అవునండీ 1983, ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థల (అడ్మిషన్స్ క్రమబద్ధీకరణ, క్యాపిటేషను ఫీజు వసూళ్ల నిషేధం) చట్టంలోని 5, 6, 7 విభాగాల క్రింద ఏవైనా విద్యా సంస్థలు డొనేషన్లు వసూలు చేయడాన్ని నిషేధిస్తున్నది నిబంధనల ప్రకారం చర్య తీసుకోవడమవుతుంది

9 10 ఉ.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి – అధ్యక్షా, మీద్వారా మంత్రివర్యులను కోరేదేమి టంటే ప్రయివేట్ స్కూల్స్ అన్నీ డొనేషన్స్ వసూలు చేయడం జరుగుతున్నది కాని కొన్ని స్కూల్స్‌కు సెవెన్త్ క్లాస్‌వరకే పర్మిషన్ ఉంటే, టెన్త్‌క్లాస్ వరకు స్కూడెంట్స్‌ను చేర్పించుకొని, వాళ్లనుండి వేల రూపాయలను ఫీసుక్రింద వసూలు చేస్తున్నారు అయితే ఆ టెన్త్‌క్లాస్ పిల్లలను పరీక్షల సమయంలో ప్రయివేట్ విద్యార్థులుగా పరీక్షలకు కూర్చోబెడుతున్నారు. దానివల్ల వారికి జూనియర్ కాలేజీలో ఎక్కడైనా సీటు దొరకాలంటే, ప్రయివేట్ క్యాండిడేట్స్ అయినందువల్ల సీటు ఇవ్వడం లేదు కాబట్టి ఈ విధంగా సెవెన్త్ క్లాస్‌వరకే పర్మిషన్ ఉన్నప్పటికీ, టెన్త్ క్లాస్‌లో అడ్మిషన్స్ కల్పిస్తున్న స్కూల్స్‌మీద మీరు ఏమైనా చర్య తీసుకొంటారా? కొన్ని స్కూల్స్‌లో డొనేషన్స్ అనే పేరుతో కాకుండా, బిల్డింగ్ ఫండ్ అని, మరో ఫీజు అని చెప్పి డొనేషన్లు వసూలుచేయడం జరుగుతున్నది. వారిమీద ఏమైన యాక్షన్ తీసుకొంటారా?

శ్రీ కె.ఇ. ప్రభాకర్ –1983 ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. ఏమైన స్పెసిఫిక్ ఆరోపణలు ఉంటే, వాటిని గౌరవ సభ్యులు తెలియచేస్తే, వాటిమీద చర్య తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్· గాంధి(వేపంటెరి) – అధ్యక్షా, రాష్ట్రమొత్తంమీద ఎన్ని ఎయిడెడ్ పాఠశాలున్నాయి దానిని మంత్రిగారు తెలియచేయాలి ఇకపోతే, ఎయిడెడ్ పాఠశాలల్లో టీచర్స్ రిక్రూట్‌మెంట్ విషయంలోనూ, స్టూడెంట్స్ అడ్మిషన్స్ విషయాల్లోనూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నారా? లేదా? పాటించకపోయినట్లయితే అటువంటి ఇన్‌స్టిట్యూషన్స్ మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటున్నదో, మంత్రిగారు చెప్పవలసిందిగా మీద్వారా కోరుతున్నాను

శ్రీ టి జనార్ధన్ – సార్, మినిస్టరుగారు ఆన్సర్‌చెపుతూ డొనేషన్స్ తీసుకోవటం లేదనే విధంగా చెప్పారు కాని అది వాస్తవం ట్విన్‌సిటీస్‌లో చాల స్కూల్స్‌లో చాల పెద్ద మొత్తాల్లో పేరెంట్స్ నుండి డొనేషన్స్ తీసుకొంటున్నారు మరోవైపున ఆ ప్రయివేట్ పాఠశాలలు ప్రభుత్వం నుండి గ్రాంట్స్ తిసుకొంటున్నాయి దీనిపైన ఒక అధికారితో విచారణ జరిపిస్తే బాగుంటుందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను అదేవిధంగా ట్విన్ సిటీస్‌లో ఎన్ని స్కూల్స్‌కు గ్రాంట్స్ ఇస్తున్నారో ఆ వివరాలను టేబుల్‌మీద పెడితే బాగుంటుందని మీద్వారా తెలియచేస్తున్నాను

శ్రీ కె రామకృష్ణ – అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ క్యాపిటేషన్ ఫీజు ఉందన్నారు అయితే క్యాపిటేషన్ ఫీజు అనే పేరుతో కాకుండా, బిల్డింగ్ ఫండ్, స్కూల్ డెవలప్‌మెంట్ ఫండ్ పేర్లతో వసూలు చేస్తున్నారు· ఈ విధంగా చేసే వారికి గ్రాంట్స్ ఆపమని కోరడం లేదు· కాని మీరు వారిపైన ఏమి చర్య తీసుకొంటున్నారు? ముఖ్యంగా ఈ విద్యా సంవత్సరంలో ఎంతమంది ఈవిధంగా డొనేషన్స్ వసూలు చేశారు వారిమీద తీసుకొన్న చర్యలు ఏమిటో చెప్పాలి అదేవిధంగా ఎయిడెడ్ స్కూల్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నారా?

శ్రీ ఎం ఎ గఫూర్(కర్నూలు) – అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ డొనేషన్స్ వసూలు చేయడం లేదన్నారు వాస్తవం అందరికీ తెలుసు సమాధానం చెప్పిన మంత్రిగారికి, ప్రశ్నలు అడిగిన మా అందరికీ తెలుసు రాష్ట్రంలో పెద్ద ఎత్తున విద్య వ్యాపారంగా మారిపోయి, వేల రూపాయల్ని డొనేషన్స్ క్రింద వసూలు చేస్తున్నారు చిన్న పిల్లలను చేర్పించాలన్నా, 20, 25 వేల రూ లను కట్టవలసిన పరిస్థితులున్నాయి మంచి స్కూల్స్‌లో చేర్పించాలంటే ఈ డొనేషన్స్ కట్టలేక విద్యార్థులు విద్యావకాశాన్ని కోల్పోతున్నారు కొన్నిచోట్ల డొనేషన్స్ పేరుతో కాకుండా డిపాజిట్ క్రింద తీసుకొంటున్నారు తరువాత దానిని ఇవ్వరు కాబట్టి ఏ పేరుతో డబ్బు తీసుకొన్నా, దానిని నిషేధించడానికి ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొంటుందా?

శ్రీ టి· జీవన్‌రెడ్డి(జగిత్యాల) – గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ డొనేషన్స్ వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి రాలేదని చెప్పారు ఎంత దురదృష్టకరం అధ్యక్షా? బహుశా రాష్ట్రంలో గ్రాంట్ పొందని స్కూల్ లేదు· అదేవిధంగా క్యాపిటేషన్ ఫీజు కాని, డొనేషన్ కాని తీసుకోకుండా పనిచేస్తున్న స్కూల్ ఒకటి కూడా లేదని చెప్పడంలో అతిశయోక్తి లేదు మీరు ఏ ఒక్క జిల్లాను అయినా తీసుకొని విచారణకు ఆదేశించండి మేము బుజువు చేస్తాం మీకు సూచన ఏమిటంటే క్యాపిటేషన్· ఫీజు వసూలు ఆపుచేయడం సాధ్యం కాకపోవచ్చు కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, గ్రాంట్–ఇన్–ఎయిడ్ రద్దు

చేయండి ప్రయివేట్ పాఠశాలలకు ఇస్తున్న 171 82 కోట్ల రూ·లను ప్రభుత్వ పాఠశాలలకు వెచ్చిస్తే, ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుంది అదేవిధంగా ఎయిడెడ్ పాఠశాలల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు కావడం లేదు· ప్రభుత్వం దీనిగురించి కూడ ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి(ఖైరతాబాద్):-అధ్యక్షా, నేను మీద్వారా మనవి చేసేదేమిటంటే, ఎయిడెడ్ పాఠశాలలు డొనేషన్స్ వసూలు చేస్తున్నట్లుగా సమాచారం ఏదీ అందలేదని మంత్రిగారు అంటున్నారు కాని రాష్ట్రి మొత్తంగా అన్ని ప్రయివేట్ పాఠశాలలు డొనేషన్స్ వసూలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే మరి మంత్రిగారికి ఎట్లా ఇన్‌ఫర్మేషన్ రాలేదో నాకు అర్థం కావడం లేదు ఎయిడెడ్ సంస్థలతోపాటు మొత్తం పాఠశాల విద్యాశాఖకు చెందిన అన్ని పథకాల కొరకు రూ 1698 కోట్ల మొత్తాన్ని ఉద్దేశించడమయిందని అదే విధంగా 1997-98 సం లో రాష్ట్రంలోని అన్ని ఎయిడెడ్ పాఠశాలల కొరకు టీచింగ్ గ్రాంటు నిమిత్తం రూ 171 82 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు యాక్చువల్‌గా ఎయిడెడ్ స్కూల్స్‌కు ఎంత గ్రాంట్ ఉంది? ఎంత శాంక్షన్ చేశారు? వారి డిమాండ్ ఎంత ఉంది? గత సంవత్సరంలో ఎంత ఇచ్చారు? ఈ సంవత్సరం ఎంత ఇస్తున్నారు? అదేవిధంగా ప్రయివేట్ ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు డొనేషన్స్ వసూలు చేయడానికి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందా, లేదా తెలియచేయాలి ఎయిడెడ్ స్కూల్స్‌కు ఇంకా ఇవ్వవలసిన గ్రాంట్స్ బాకీ ఎంత? ఇప్పటివరకు మీరు ఎంత ఇచ్చారు?

శ్రీ పి పురుషోత్తమరావు(సిర్పూర్):- అధ్యక్షా, మంత్రిగారికి తెలుసు డి ఇ ఓ లు, డిప్యూటీ డి ఇ ఓ·లు ఏదైన ఒక ఊరికి ఇన్‌స్పెక్షన్‌కు వెళ్లితే ముందుగా గవర్నమెంట్ పాఠశాలు తనిఖీ చేయరు మొదలు ప్రయివేట్ స్కూల్స్‌కు వెళతారు ఎందుకంటే వారు అతిగా మర్యాదలు చేస్తారు కాబట్టి ముందుగా వారి ఆతిథ్యం స్వీకరించి, లాస్ట్‌లో టైమ్ ఉంటే గవర్నమెంట్ స్కూల్స్‌కు వోతారు· ·

మిస్టర్ స్పీకర్:- పలానా స్కూల్స్‌లో ఇలా జరుగుతున్నదని ప్రభుత్వ దృష్టికి తీసుకొనినప్పు యాక్షన్ తీసుకొంటారు·

శ్రీ పి పురుషోత్తమరావు:- ప్రయివేట్ పాఠశాలలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ పూర్తిగా ఇవ్వవద్దని చెప్పడం లేదు కాని దీనిమీద విచారణ జరుపవలసిన అవసరం ఉంది రాష్ట్రంలో విద్య వ్యాపారం అయిపోయింది· కాలేజీల్లో కూడ వసూలు చేస్తున్నారు· కాబట్టి వీటి అన్నిటి మీద విచారణ జరపడానికి ప్రయత్నం చేయండి·

శ్రీ టి· భద్రయ్య(పాలకొండ)·– రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలున్నాయో, అంతకంటే ఎక్కువ ప్రయివేట్ పాఠశాలున్నాయి అందులో ఎయిడెడ్ పాఠశాలు కూడ ఉన్నాయి ప్రభుత్వం ఎయిడ్ ఇస్తుంది తప్ప, కనీసం అక్కడి టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం కూడ ప్రభుత్వానికి లేదు· రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదు ప్రయివేట్ స్కూల్స్‌లో డొనేషన్స్ పే చేసినా, ఎస్·టి· స్టూడెంట్స్‌కు సీట్స్ అవైలబుల్‌గా లేవని చెప్పి అడ్మిషన్స్ ఇవ్వడం లేదు కాబట్టి తమరు దీనిమీద ఒక అరగంటసేపు చర్చించేందుకు

స్పెషల్‌గా పరిమిషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అప్పుడే విద్యార్థులకు ముఖ్యంగా ఎస్ టి విద్యార్థులకు న్యాయం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

Mr. Speaker:- Education Demands are coming up for discussion today. You can discuss at that time.

శ్రీ టి భద్రయ్య:- సార్, చాల అన్యాయం జరుగుతున్నది మంచి స్కూల్స్‌లో చదువుకోవడానికి ఎస్ టి. స్టూడెంట్స్‌కు అవకాశం లభించడం లేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు స్పెసిఫిక్‌గా ఇవ్వండి. యాక్షన్ తీసుకొంటారు.

శ్రీ కె ఇ ప్రభాకర్.- సార్, ఎయిడెడ్ స్కూల్స్‌లో డొనేషన్స్ వసూలు చేస్తున్నారని ఎమ్మార్వోనీరెడ్డిగారు, జీవన్‌రెడ్డిగారూ, రామకృష్ణగారు, పురుషోత్తమరావుగారు, భద్రయ్యగారు చెప్పడం జరిగింది కాని డొనేషన్స్ వసూలు చేస్తున్నట్లుగా ప్రభుత్వానికి ఇప్పటివరకు ఎటువంటి సమాచారం అందలేదు.

శ్రీ టి భద్రయ్య – అధ్యక్షా, అది వాస్తవం కాదు.

శ్రీ జి బాబూరావు.- మేము సిరూపిస్తాం అధ్యక్షా,.

9 20 ఉ

శ్రీ కె ఇ. ప్రభాకర్ – అధ్యక్షా, ఎయిడెడ్ స్కూల్స్‌లోని విద్యార్థులు కాని, వారి తల్లిదండ్రులు కాని స్పెసిఫిక్‌గా ఆరోపణలు చేస్తే యిమీడియెట్‌గా చర్య తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇటువంటి ఆరోపణలతో, తల్లిదండ్రులు ముందుకు రావడం లేదు చాలామంది సభ్యులు రోస్టర్ సిస్టం ఫాలో అవుతున్నారా అని అడిగారు. 25 ఖాళీలు ఉన్నచోట్ల రోస్టరు సిస్టం తప్పకుండా పాటించడం జరుగుతోంది.

శ్రీ టి భద్రయ్య – అధ్యక్షా,.

మిస్టర్ స్పీకర్.- ఎడ్యుకేషను డిమాండ్సు ఈవేళ వస్తాయి మాట్లాడండి.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి:- అధ్యక్షా, కొన్ని ప్రైవేటు స్కూల్స్‌లో 7వ తరగతి వరకే పరిమిషన్ ఉంది స్టూడెంట్స్‌ను 10వ తరగతి వరకూ చేర్చుకొని వారిని ప్రైవేటుగా పంపి పరీక్షలు వ్రాయిస్తున్నారు.

Mr. Speaker:- Do not generalise. I have given you an opportunity to put supplementary

శ్రీ కె రాంభూపాల్‌రెడ్డి.- ప్రతి స్కూలులోనూ యిది జరుగుతోంది సార్. 50 శాతం వరకూ యిదే ఉంది

శ్రీ టి భద్రయ్య.- ఒక అరగంట డిస్కషన్‌కు అలవ్ చేయండి సార్

Mr. Speaker:- I will convert it into half-an-hour discussion.

(Interruptions)

I have converted it into half-an-hour discussion. On Friday it will come.

డబ్ల్యు డి సి డబ్ల్యు శాఖ ఆధ్వర్యంలోని 'దీపిక షోరూం'పై విచారణ

194–

*7087–శ్రీమతి కె ప్రతిభా భారతి (ఎచ్చెర్ల), శ్రీ పి కేశవ్ (ఉరవకొండ) – మహిళా, శిశుసంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) 1985లో మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నెలకొల్పబడిన 'దీపిక షోరూం'ను ఉత్తమ వ్యాపారానికి అనుగుణంగా లేని పద్ధతిలో నడిపినందున దానిని 1992లో మూసివేసిన విషయం, ఎటువంటి నగదు చిట్టాలను, స్టాకు జాబితాలను నిర్వహించని విషయం వాస్తవమేనా,

(ఆ) అరువు పద్ధతిపై వస్త్రువులను అమ్మి, ఆ విదంగా అరువు పద్ధతిపై వస్త్రువులను తీసుకుపోయిన వ్యక్తుల జాబితాలను రూపొందించలేదా,

(ఇ) 1997, సెప్టెంబరులో 'దొంగతనం' జరిగిందని నివేదించి తర్వాత దానిపై ఎటువంటి అనంతర చర్య తీసుకోని విషయం కూడా వాస్తవమేనా,

(ఈ) ఎటువంటి లెక్కలను నిర్వహించని విషయం, అలహాబాద్ బ్యాంక్‌నుండి సుమారు రూ 17 00 లక్షలను డ్రా చేసిన విషయం, 1992, అక్టోబర్‌లో ఆ దీపిక షోరూంను మూసివేసినా, 1992, డిసెంబరువరకు ద్రవ్య సంబంధ లావాదేవీలు కొనసాగిన విషయం వాస్తవమేనా,

(ఉ) అయినచో, ఆ తప్పుడు వ్యవహారాలపై ఏదైనా విచారణ నిర్వహించారా?

మహిళా శిశుసంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి పి.అరుణ):– (అ) అవునండీ దొంగతనం జరిగినందువల్ల 1992లో షోరూమ్‌ను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది.

(ఆ) క్రెడిటులో తీసుకున్న వ్యక్తుల జాబితాను నిర్వహించడం జరుగుతున్నది

(ఇ) అవునండీ. దొంగతనం జరిగింది సంక్షేవరెడ్డి నగర్‌లోని పంజాగుట్ట పోలీసు స్టేషనులో ఫిర్యాదు దాఖలు చేయడమయింది అచూక్ తేయలేకపోయినందున ఈ కేసును 9.3 1993న మూసివేయడం జరిగింది.

(ఈ) లేదండీ ప్రపంచబ్యాంకు ఏక్షీకృత శిశు అభివృద్ధి పధకం, పారశాల పూర్వ సామగ్రికి సంబంధించి 1992, నవంబరు వరకు ఆర్థికపరమైన లావాదేవీలను నిర్వహించడ మైనది

(ఉ) అవునండీ. 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద 3.5.1994 తేదీన విచారణకు ఆదేశించడమయింది

శ్రీమతి కె. ప్రతిభాభారతి(ఎచ్చెర్ల).– అధ్యక్షా, మంత్రిగారు జవాబుచెప్పారు తమరు ఒకసారి చూడండి. మొత్తం అన్నరీలో అంతా అవకతవకలే మొదటి ప్రశ్నకు జవాబు చెబుతూ దొంగతనం జరిగిందని చెప్పారు, అదేవిధంగా 2వ ప్రశ్నకు జవాబిస్తూ, క్రెడిట్ తీసుకున్న మాట వాస్తవమని అన్నారు. కేసు పెట్టడం జరిగిందని, తేది 9 3.1993లో

క్లోజ్‌చేశామని చెప్పారు అలాగే ప్రపంచ బ్యాంకుకు సంబంధించి వేగంగా సమాధానం చెప్పారు మొత్తం అంతా మాస్క్, ఒక పెద్ద విషన్ సర్కిల్ యిందులో కనిపిస్తోంది 1985వ సంవత్సరంలో మంచి ఉద్దేశ్యంతో, సదుద్దేశ్యంతో, మహిళలకు ట్రైనింగు యిచ్చేక, ఆ వోడకున్నకు మార్కెటింగు ఉండదనే ఉద్దేశ్యంతో, దీపికా షోరూమ్ ఏర్పాటు చేయడం జరిగింది ఆ సందర్భంలో ట్రైనీస్ తయారుచేసిన వస్తువుల మార్కెటింగు కోసం ఏర్పాటుచేసే దీపికా షోరూము విషన్ సర్కిల్‌లో తయారై కోట్లాది రూపాయలు స్వాహా చేసి, దుర్వినియోగం కావడమే కాకుండా దానిని ఆన్వరుచేస్తూ స్పెసిఫిక్‌గా చేయలేదు ఆ విధంగా స్పష్టంగా మంత్రిగారిని కోరేదేమిటంటే బాధ్యత కలిగిన అధికారులు అక్రమాలకు పాల్పడితే, వారిని సస్పెండ్ చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదని తెలియజేస్తున్నాను. ఇక్కడ సెక్రటరీగారు, డైరెక్టరుగారు వున్నారు. దీనిపైన సమగ్రమైన విచారణ చేయడానికి ఒక సీనియర్ ఐ ఎ ఎస్ అధికారిని వేసి, వర్యాప్తు చేయించి బాధ్యులైన వారిపై యాక్షను తీసుకోవాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీమతి పి అరుణ – అధ్యక్షా, దీపికా షోరూం ఇవేది చాలామంచి ఆశయంతో మహిళలకు ఆర్థికంగా సహకరించాలని ఇనాడు స్వర్గీయ ఎన్ టి రామారావుగారు పెట్టడం జరిగింది తమకు యిచ్చిన ఆన్సరులో చెప్పిన ప్రకారం, దీపికా షోరూమ్ 3 కొంటర్లు 1985లో స్టార్టుచేస్తే 3 చోట్లకూడా తెప్పే జరిగింది ఆ రోజు వున్న ఎం-డి గారు కంప్లయింట్ యిచ్చారు దానిమీద ఆమాకి రానందున కేసు క్లోజు చేయడం జరిగింది

శ్రీమతి కె ప్రతిభా భారతి – ఆమాకి రాకపోతే అన్ని కేసులూ క్లోజు చేస్తారా?

శ్రీమతి పి అరుణ.– అధ్యక్షా, యిది యిప్పుడు జరిగింది కాదు. 1993లో జరిగింది దీనిపైన ఆల్‌రెడి సహకార సంఘాల నుంచిలోని 5వ విభాగం కింద ఎంక్వయిరీ జరుగుతోంది కోఆపరేటివ్ రిజిస్ట్రారు ద్వారా దీనిమీద ఒక సి ఎస్-ఆర్ ను ఎపాయింటు చేశాము చేశాక, 5 సంవత్సరాలైనప్పటికీ ఎంక్వయిరీ రిపోర్టు రానందున ఆయనకు సపోర్టింగుగా యిద్దరు ఎకౌంట్సు ఆఫీసర్సును యిచ్చి దర్యాప్తు చేయించడం జరగుతోంది గౌరవసభ్యులకు తెలుసు ఎటువంటి పరిస్థితులలోనూ దోషులు ఎవరైనప్పటికీ వారిపై చర్య తీసుకుంటాము. రిపోర్టు 5 సంవత్సరాలు అయిన్నప్పటికీ రాలేదని ఒక సి ఎస్-ఆర్ ను, యిద్దరు ఆకౌంట్సు ఆఫీసర్సును సపోర్టింగ్‌గా యిచ్చి త్వరితగతిన ఎంక్వయిరీ చేయించడం జరుగుతుంది దీనిపైన రిపోర్టు వచ్చేక తప్పకుండా చర్య కేసుకుంటాం

శ్రీమతి కె ప్రతిభా భారతి.– కేసు ఎందుకు క్లోజ్‌చేశారు సార్?

శ్రీమతి పి. అరుణ – 1993లో దీనిపైన ఎటువంటి ఎంక్వయిరీ చేయించారో ఆ ఐ-ఎ ఎస్ ఆఫీసరు శ్రీ పి వి రమేష్ క్రిమినల్ కేసు ఒకటి పోలీసు స్టేషనులో పెట్టారు 3 నెలలు జరిగేక ఎటువంటి ఎంక్వయిరీ రాలేదని పోలీసులు ఈ కేసు క్లోజ్ చేశారు. ప్రతిభాభారతిగారు కోరినదానిపై తెలియజేసేది ఏమిటంటే, దీనిపైన ఎంక్వయిరీ చేయించడం, తగు చర్య తీసుకునే నిమిత్తం ముఖ్యమంత్రిగారి దృష్టికి తేవడం కూడా జరిగింది. తగు చర్యలు తీసుకోవడం కూడా జరిగింది సి-ఎస్ ఆర్ ను ఆకౌంట్సు ఆఫీసర్సును వేసి ఎంక్వయిరీ యిమీడియెట్‌గా చేయమని చెప్పడం జరిగింది. క్రిడిట్

తీసుకున్న వారి పేర్లు తీసుకున్నాం డబ్బు కట్టేమని వారు చెప్పడం జరిగింది సర్టెన రికార్డు లేనందువల్ల ఈ తప్పు జరిగింది దోషులు ఎటువంటి వారైనా తప్పకుండా చర్య తీసుకుంటాం. 1993లో పోలీసులు కేసు క్లోజుచేయడం జరిగింది.

శ్రీ పి కేశవ్.– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం యిస్తూ క్రెడిట్ రికార్డులు మొత్తంవున్నాయని చెబుతున్నారిందులో మరి యిప్పుడు మాట్లాడుతూ సర్టెన రికార్డులు లేనందువల్ల ఈ తప్పు జరిగిందని వారే చెబుతున్నారు మరి ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో తెలియని స్థితిలో వున్నాం. రెండవది, యిది1992లో జరిగితే 1995 వరకూ విచారణ కొనసాగిందా? It is a clear case of avoiding. విచారణ జరిపి చర్య తీసుకోవాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉందా? క్లియర్‌గా చాలా పకడ్బందీగా మూపించడం జరిగింది రికార్డులు లేకుండా 17 లక్షల రూపాయలు తినేసినా, అధికారులు మభ్యపెడుతూ విచారణ కొనసాగిస్తున్నారు. ఒక షాపు రికార్డులను ఎంక్వయిరీ చేయించడానికి వారం రోజులు చాలు మరి 5 సంవత్సరాలందుకు పడుతోంది? క్రిమ్ ఫ్రేం పెట్టి, కంప్లీట్ చేసి వారిపై తగు చర్య తీసుకుంటారా? లేకపోతే, క్రెడిట్ లిస్టు సభముందు ఉంచుతారా?

శ్రీమతి పి. అరుణ:– గౌరవసభ్యులు శ్రీ కేశవ్ చెప్పినట్లు లేటు జరిగిన మాట వాస్తవం దీనిమీద శ్రీమతి ప్రతిభాభారతి కోరినట్లు సీనియర్ ఐ ఎ ఎస్ అధికారిని వేసి ఎంక్వయిరీ చేయించి, తప్పకుండా చర్యలు తీసుకుని సభముందు ఉంచుతానని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

9.30 ఉ.

శ్రీ వంకా సత్యనారాయణ(పెనుగొండ) – అధ్యక్ష మహాశయా, 'ఇ' ప్రశ్నకు సమాధానం ఇవ్వడంలో మంత్రిగారు చాలా అన్యాయంగా చెప్పారు. సెక్షన్ 51 క్రింద ఎంక్వయిరీవేశాము. సుమారు 17లక్షల రూపాయల ఫ్రాడ్ అయిందన్నారు లేటు అయిందని ఒప్పుకొంటున్నారు. సెక్షన్ 51 క్రింద వేసేస కేసులు సంవత్సరాల తరబడి ఎంక్వయిరీ జరగకుండా పెండింగ్‌లో పెడుతున్నారు సిబిసిఐడి కి కేసు రిఫర్ చేసి నిందితులను శిక్షించడం కోసం ప్రభుత్వం ఈ సెక్షనును మార్చి స్పెషల్ ఆఫీసర్‌ను వేసి ఎంక్వయిరీ చేస్తారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి(నక్కెకల్).– అధ్యక్షా, తమరు ఈ ప్రభుత్వానికి ఈ విషయంలో ఒక సూచన చేయాలి ఒకసారి ప్రశ్నవేసిన తరువాత ఇప్పటికి ప్రశ్నవేసి 8 మాసాలు అయింది. జరిగింది అని వారి దృష్టికి వచ్చిన తరువాత, మేము అడిగిన తరువాత యాక్షన్ తీసుకొంటాను, కఠినంగా చర్య తీసుకొంటాను అంటే జరిగింది 93లో అయితే ప్రశ్నవేసి ఏడాది అయితే ఎప్పుడు తీసుకొంటారు? తెల్లారి మర్చిపోతే మరల ఇంకొక ప్రశ్న వస్తుంది. ఖచ్చితంగా ఎప్పుడు యాక్షన్ తీసుకొంటారో చెప్పమనండి ఇన్ని అవినీతి కేసులు వచ్చాయి గదా ఫలానా దానిమీద కఠినమయిన చర్య తీసుకొన్నాము అనే లిస్టు ఏదయినా వుంటే సభముందు పెట్టమనండి. ప్రశ్నవేసి లాభం లేకుండా పోతోంది ఎందుకు సార్? ప్రశ్నవేయడం వలన ఫలానా సమాచారం రాబట్టాము అంటే లాభం ఎప్పటికప్పుడు తప్పించుకొనే మార్గం వచ్చిన తరువాత ప్రశ్నవేసి లాభం ఏమిటి సార్?

మిస్టర్ స్పీకర్ – మీరు కఠినంగా అడిగితే వారు కఠినంగా చర్య తీసుకొంటారు.

శ్రీ ఆర్ వందేశేఖరరెడ్డి(వనపర్తి).- మంత్రిగారు సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేస్తామని చెప్పారు దానికి టైం బౌండ్ పెట్టి ఎంక్వయిరీ చేయిస్తారా అని అడుగుతున్నాను

శ్రీమతి పి అరుణ.- 51 సెక్షన్ క్రింద యాక్షన్ తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఒక సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్‌ను పెట్టి టైంబౌండ్ ప్రకారం తప్పకుండా ఎంక్వయిరీ చేసి సభలో పెడతానని తెలియజేస్తున్నాను

Mr. Speaker:- Question No. 195(6726) is postponed at the request of the member.

ఎ-పి-ఎస్ ఆర్ టి-సి లో మహిళా కండక్టర్లకు రిజర్వేషను

196-

*6970-సర్వశ్రీ జక్కా వెంకయ్య(అచ్చంపేట), పోచారం భాస్కర్‌రెడ్డి(బోధన్), ఎం ఎ గఫూర్(కర్నూలు), ఎన్ రాఘవరెడ్డి(నకిరేకల్), డి రంగారెడ్డి(మిర్యాలగూడ), డి రాజగోపాల్(ఆచంట), ఎన్ రాంమోహన్‌రావు, శ్రీమతి పి భారతి(సత్తెనపల్లి), సర్వశ్రీ కె బోజ్జి(భద్రాచలం), బి వెంకయ్య.- రవాణా శాఖమంత్రి, దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను, రవాణా సంస్థలో కండక్టర్ల నియామకాలలో ప్రభుత్వం మహిళల రిజర్వేషనును అమలు చేయుచున్నదా,

(ఆ) అయినచో, ఖచ్చితముగా ఎంతమంది మహిళా కండక్టర్లకు కల్పించాలనుకున్న సదుపాయాలు లేవి?

రవాణా శాఖమంత్రి (శ్రీ కె చంద్రశేఖరరావు):- (అ) అవునండీ

(ఆ) కండక్టర్లుగా పనిచేస్తున్న స్త్రీలకు ప్రత్యేక టాయిలెట్లు, ప్రత్యేక విశ్రాంతి గదులను ఏర్పాటు చేయడమయింది

శ్రీ జక్కా వెంకయ్య.- సారీ ఇప్పుడు మహిళా రిజర్వేషన్ ప్రకారం ఆర్ టి సి లో ఎంతమంది మహిళా కండక్టర్లు ఉన్నారు? వారికి కనీసావసరాలు ఏర్పాటుచేశామని అన్నారు అనేకచోట్ల నుండి వారి అవసరాలకు తగినట్లు విశ్రాంతి గదులు లేవని చెబుతున్నారు త్వరగా ఏర్పాటుచేసి 33 33 శాతం మహిళలను తీసుకొనే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎమ్ రాఘవరెడ్డి.- అధ్యక్షా, మహిళలను తీసుకొంటే వారికి ప్రత్యేక మూత్రశాలలు ఏర్పాటుచేయాలి వారి అవసరాలు ఇంతేనా? వారికి రాత్రిడ్యూటీలు వేయకుండా మాడాలి రెండవది వారు గర్భిణీగా వున్నప్పుడు ప్రసూతి సెలవులు ఎంత ఇస్తారు? ఇంకా వారికి కల్పిస్తున్న సౌకర్యాలు ఏమిటి? కొన్నిచోట్ల బస్సులలో మహిళా కండక్టర్లను టీజ్‌చేసే అవకాశం ఉంది. అటువంటి సంఘటన జరిగితే ఎటువంటి చర్యలు తీసుకొంటారు కఠినమయిన నియమాలు పెడితే తప్ప మహిళలు ముందుకురావడం కష్టం కనుక అటువంటి ఏర్పాట్లు చేస్తారా?

శ్రీమతి పి· భారతి·- అధ్యక్షా, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుచేయడం లేదు· మరొక విషయం ఏమిటంటే లాంగ్‌జర్నీ బస్సులలో మహిళలకు స్లీపర్‌డ్యూటీలు వేయడం జరుగుతోంది· వారి నివాసం ఒక చోటయితే డ్యూటీ వేరే రూట్లో వేస్తున్నారు· ఆమె పిడ్లలు ఫ్యామిలీ వేరేచోట ఉంటుంటే వారు మరొక రూట్లో ఉండి డ్యూటీ చేయవలసి వస్తున్నది వారు ఎక్కడ ఉంటున్నారో, ఆ రూట్లోనే డ్యూటీ ఇచ్చే ఏర్పాటుచేస్తారా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి -- అధ్యక్షా, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అన్నారు కండక్టర్లకు ఆర్·టి·సిలో 33 శాతం రిజర్వేషన్ అమలుచేస్తున్నారా లేదా స్పష్టంగా చెప్పాలి కండక్టర్లకు జాబ్ సెక్యూరిటీ అవసరం ఉంది మన రాష్ట్రంలో వారికి జాబ్ సెక్యూరిటీ లేదు ఎప్పుడు బడితే అప్పుడు తీసివేస్తున్నారు ఇది మంచి పద్ధతి కాదు మహిళలను తీసివేసినట్లు కంప్లయింట్లు వస్తున్నాయి వారు జాబ్ సెక్యూరిటీ కావాలని కోరుతున్నారు

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి(పాతపట్నం).– అధ్యక్షా, డ్యూటీలో ఉన్న మహిళా కండక్టర్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు· అల్లరిచిల్లర వారివలన అనేకరకాలయిన ఇబ్బందులను వారు ఎదుర్కొంటున్నారు దీనికి ప్రభుత్వం ఎటువంటి సదుపాయం చేస్తున్నది? సిటీ బస్సులలో చాలామంది ఆకతాయి కుర్రాళ్లు ఎక్కడం అల్లరిచేయడం జరుగుతోంది దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటోంది?

శ్రీ కె చంద్రశేఖర్‌రావు – అధ్యక్షా, 33శాతం రిజర్వేషన్ అమలుచేయబడడం లేదని గౌరవసభ్యులు ఏదయితే చెబుతున్నారో అది సత్యదూరం ఆర్ టి సి లో 33 శాతం రిజర్వేషన్ చాలా పకడ్బందీగా అమలుచేస్తున్నారు· 1995లో జి ఓ ఎం ఎస్ నెం 920 ద్వారా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువుల మేరకు 30శాతం రిజర్వేషన్ అమలుచేశారు 96లో, మరొక జి ఓ ద్వారా 33 33 శాతం ఖచ్చితంగా రిజర్వేషన్ అమలుచేయాలని ఆదేశాలు ఇచ్చిన తరువాత చేస్తున్నారు· గౌరవసభ్యులు అడిగిన వివరణ మేరకు 95–96లో 34 మందిని, 96–97లో 1044 మందిని, 97–98లో 594 మంది మహిళా కండక్టర్లను ఆర్·టి సి వారు రిక్రూట్ చేశారు· జి·వో అమలులోకి వచ్చిన తరువాత ఆర్·టి సి తీసుకొన్న మొత్తం కండక్టర్ల సంఖ్య 6851, మహిళలు 1981 That is coming to 28 per cent. ఇర్వాత ఉన్నవారిని తీసుకొంటున్నాము· రిజర్వేషన్ విషయంలో గౌరవసభ్యులు ఎటువంటి అనుమానం పడనవసరం లేదు రాఘవరెడ్డిగారు చెప్పారు వారికి టాయిలెట్స్, విశ్రాంతి గృహాలు కాకుండా ఇతర సదుపాయాల గురించి అడిగారు అది చాలా పర్మనెంట్ క్వశ్చన్· కండక్టర్లు కాకుండా గతంలో రిక్రూట్ చేయబడిన 2 వేలమంది మహిళా ఉద్యోగినులకు ఏవయితే సదుపాయాలు వున్నాయో ఆ బెనిఫిట్స్ అన్నీ అదే పద్ధతిలో కండక్టర్లకూ కూడా ఇస్తాము· భారతిగారు చెప్పారు ఉన్న గ్రామం కాకుండా వేరేచోట డ్యూటీ ఇస్తున్నారని· ఎక్కడ కూడా రాష్ట్రంలో మహిళా కండక్టర్లకు రాత్రి డ్యూటీ వేయడం లేదు· వారంతా డే డ్యూటీలోనే ఉన్నారు ఆర్·టి సి· 199 డివోలలోనూ మహిళా కండక్టర్లు వున్నారు· వారికి ఇబ్బంది కలుగకుండా వారి విజ్ఞప్తిని మన్నించి వీలయినంత వరకు సదుపాయాలు కల్పిస్తున్నాము·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – జాబ్ సెక్యూరిటీ గురించి చెప్పలేదు చెప్పమనండి సార్·

కరీంనగర్‌జిల్లా ఎస్ సి· మహిళారైతులకు స్ప్రింక్లర్లు సరఫరా

197–

*6623–శ్రీమతి యర్నేని సీతాదేవి(ముదినేపల్లి), సర్వశ్రీ శేతంసెట్టి వెంకటేశ్వర రావు(ఎల్లవరం), వై· శ్రీనివాసులు రెడ్డి (గురజాల), శ్రీమతి కె ప్రతిభా భారతి(ఎచ్చెర్ల), సర్వశ్రీ పి కేశవ్, పి చంద్రశేఖర్, రెడ్డి సత్యనారాయణ·– వ్యవసాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా·

(అ) కరీంనగర్‌జిల్లాలో ఎస్ సి మహిళా రైతులకు స్ప్రింకర్ల సరఫరా నిమిత్తమై గత సంవత్సరం మంజూరు చేయబడిన సబ్సిడీలలో, ఒక కోటి రూపాయలు దుర్వినియోగమైన విషయం వాస్తవమేనా,

(ఆ) వ్యవసాయ శాఖకు చెందిన ఏ అధికారి అయినా జారీచేసిన 'యుటిలైజేషన్ సర్టిఫికెట్లు' లేనందున, నిజానికి కనీసం ఒక స్ప్రింక్లర్‌ను అయినా పంపిణీ చేయనప్పటికీ 986 స్ప్రింక్లర్లను పంపిణీ చేసినట్లుగా రికార్డులలో చూపుతున్నారా,

(ఇ) అయినచో, 2 6 1997 నాటికి 'ఈనాడు దిన పత్రికలో వచ్చిన ఆ ఆరోపణ నిజమేనని లేదా నిజంకాదని ధృవపరచడానికై ఏదైనా విచారణ ప్రారంభిస్తారా?

వ్యవసాయ శాఖామంత్రి(శ్రీ కె విద్యాధరరావు) – (అ) లేదండీ

(ఆ) లేదండీ

(ఇ) అయినప్పటికీ లోగడ ఇదేవిధమైన ఆరోపణలపై వ్యవసాయశాఖ అదనపు డైరెక్టరు (విస్తరణ) ఒక సవివరమైన విచారణను నిర్వహించారు ఆరోపణలను రుజువు చేయడానికి అవసరమైన గట్టిసాక్ష్యం ఏదీ లభ్యం కాలేదు·

9·40 ఉ·

శ్రీమతి వై· నీతాదేవి·– అధ్యక్షా, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఈ క్వశ్చన్‌లో సాధారణంగా అన్నిజిల్లాలలోకూడా ఎక్కువగా నిధులు దుర్వినియోగమవుతున్నాయి కరీంనగర్ జిల్లాతోపాటు ఇంకా ఇతర జిల్లాలలో స్ప్రింక్లర్ సిస్టమ్‌లో, ఒకచోట చూపించి అనేకచోట్ల తీసుకోవడం జరుగుతోంది ఒకచోట చూపించి 10చోట్ల వారు తీసుకుంటున్నారు· అది మీ దృష్టికి వచ్చిందా? దీనిని పకడ్బందీగా నిర్వహించడానికి ఏ ఏ జిల్లాలలో ఎంతవరకూ మీరు చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఎస్· వెంకటేశ్వరరావు:– స్పీకర్ సర్, కరీంనగర్ జిల్లా వ్యవసాయ శాఖాధికారులు ఆయిల్ సీడ్ ప్రోగ్రామ్ క్రింద ఎస్·సి మహిళా రైతులకు 75 శాతం సబ్సిడీ క్రింద 20,000 రూపాయల స్ప్రింకర్లను కొనుగోలు చేయడానికి ఒక పథకం తయారు చేసిన విషయం వాస్తవమేనా? 986 స్ప్రింకర్లను ఏ విధంగా కొనుగోలు చేసారంటే – ఇ·టి·సి ఇరిగేషన్–608, మాణిక్య ప్లాస్టిక్స్–104, నోసిల్, బాంబే–100, గంట ఇరిగేషన్–99 గోదావరి మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్–24, ప్రీమియర్ ఇరిగేషన్–23, పయనీర్ ప్లాస్టిక్స్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్–15, పాల్‌మార్స్ ఇండస్ట్రీస్–23 చొప్పున కొనుగోలు చేయడం జరిగింది ఈ స్ప్రింకర్లను ఇది వాస్తవమేనా కాదా?

కరీంనగర్ జిల్లాలో కొడిమడూర్ మండలంలో 90, సిరిసిల్లలో 56, కడిమిసేలలో 47, కరీంనగర్‌లో 32, జగిత్యాలలో 5, రామగుండంలో 44, హుస్నాబాద్‌లో 50, జమ్మికుంటలో 66, గంగాధర, చొప్పదండి మండలాలలో 55 చొప్పున పంపిణి చేసిన విషయం వాస్తవం అవునా కాదా? వారు లేదంటున్నారు ఆ సంవత్సరంలో వ్యవసాయ శాఖలో కేటాయించిన నిధులు మొత్తంపై ఎంక్వైరీ కండక్ట్ చేస్తారా? ఆనాటి జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది కాని ఆయన ఉద్యోగంలో వుండగా మీరు విచారణ చేయకుండా వుండి రిటైర్ అయిన తరువాత ఆయనపై ఇప్పుడు ఛార్జిషీటు దాఖలు చేసారు. ఇది వాస్తవం అవునా కాదా అనే విషయాన్ని స్పష్టం చేయ వలసిందిగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను

శ్రీ టి జీవన్‌రెడ్డి – అధ్యక్షా, కరీంనగర్‌జిల్లాలో స్ప్రింక్లర్ సబ్సిడీ డిస్ట్రిబ్యూషన్‌లో అవకతవకలు జరగలేదని మంత్రిగారు చెప్పారు జరగకపోతే సంతోషమే కాని స్ప్రింకర్లను విడుదల చేసిన తరువాత స్థానికంగా వుండే వ్యవసాయాభివృద్ధి అధికారి యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇస్తేనే, అప్పుడు మాత్రమే సబ్సిడీని కంపెనీవారు చెల్లించవలసిన అవసరం ఉంటుంది. కానీ కరీంనగర్‌లో హుస్నాబాద్‌కు చెందిన వ్యవసాయాభివృద్ధి అధికారి ఆ ప్రాంతంలో స్ప్రింకర్లను ఎవరెవరికి సబ్సిడీపై విడుదల చేయడం జరిగిందో మీరు లిస్టు ఇచ్చినట్లయితే ఆయన వెరిఫై చేసి యుటిలైజేషన్ సర్టిఫికెట్ విడుదల చేసిన తరువాత మీరు సబ్సిడీ ఇవ్వవచ్చునని జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్‌కు ఒక లెటర్ వ్రాస్తే జె డి దానికి స్పందించకుండా స్థానికంగా వుండే వ్యవసాయాభివృద్ధి అధికారినుండి ఎటువంటి యుటిలైజేషన్ సర్టిఫికెట్ లేకుండా మొత్తం సబ్సిడీని విడుదల చేయడం జరిగింది

అంతేకాకుండా కరీంనగర్‌జిల్లాలో సెలక్ట్ చేయబడిన స్ప్రింకర్లకు సంబంధించిన పైపులు మొత్తం, అదిలాబాదు జిల్లా ఉట్నూరు ప్రాంతంలో విజిలెన్సు అధికారులు కనుగొనడం జరిగింది దీనిమీద ఏమి యాక్షన్ తీసుకున్నారు?

శ్రీ పి కేశవ్ – అధ్యక్షా, 1996-97 సంవత్సరానికి గాను మొత్తం ఎన్ని యూనిట్లను కేటాయించాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు? ఫైనల్‌గా ఎన్ని యూనిట్లను సబ్సిడీపై మంజూరు చేసారు? యుటిలైజేషన్ సర్టిఫికెట్లను ఇచ్చిన అధికారులు ఎవరు? అసిస్టెంట్ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్లకు ఈ లోపాలను ఎత్తిచూపుతూ లెటర్ వ్రాసిన మాట వాస్తవమేనా?

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి – ఇది అన్ని జిల్లాలలో జరిగింది

Mr. Speaker:- You put a separate question. This question relates to the S.C. woman farmers of Karimnagar District.

శ్రీ డి చినమల్లయ్య:- అధ్యక్షా, ఈ క్వశ్చన్ వేయడానికి ముందు జిల్లా పరిషత్తు, డి.డి.ఆర్.సి మీటింగులో నేను దీనిని లేవనెత్తాను హుస్నాబాద్ నా ప్రాంతం నా ప్రాంతంలో స్ప్రింక్లర్లు సరఫరా చేయకుండానే యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఇవ్వకుండానే బోధన్‌వంటి ఇతర ప్రాంతాలకు తరలించారు అనేదాని మీద మీటింగులో చర్చ జరిగింది దానిపైన ఎంక్వైరీ చేశారు ఎంక్వైరీ యొక్క ఫలితం ఈనాటివరకు రాలేదు. ఆ

విధంగా ప్రక్క జిల్లాలకు అమ్ముకున్న సంఘటన వుంది దానిపైన ఇప్పటికైనా విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపైన తగిన చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె విద్యాధరరావు – కర్నింనగర్ జిల్లాలో ఈ స్క్రాంక్లర్లు మొత్తం 986 ఉన్నాయి యాక్సువల్‌గా 1995-96లో ఆ జిల్లాకు టార్గెట్స్ ఇవ్వకుండానే 986 స్క్రాంకర్లను కొనుగోలు చేసి కంపెనీల ద్వారా రైతులకు సరఫరా చేయడం జరిగింది 218 యూనిట్లకు 1995-96లో పేమెంట్ చేయడం జరిగింది, అదేవిధంగా 768 యూనిట్లకు 1996-97 సంవత్సరంలో పేమెంట్ చేయడం జరిగింది దీనిపైన అనేక ఆరోపణలు వస్తే అసిస్టెంట్ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్లతో ఎంక్వైరీ కాకుండా విజిలెన్సు డిపార్ట్‌మెంట్ ద్వారా కూడా విచారణ జరిపించడం జరిగింది నా దగ్గర పెద్ద లిస్టు ఉంది కావాలంటే గౌరవ సభ్యులకు ఇస్తాను అందుకు నాకు అభ్యంతరం లేదు అందులో ఉన్నది ఏమైనా వాస్తవం కాదు అని మీ అభిప్రాయం తెలియజేస్తే

Mr. Speaker:- You supply the details to the members.

Sri K. Vidyadhara Rao:- Sir, I will place the whole list of 986 names on the Table of the House. I have no objection. మా విచారణలో లోటు జరగలేదని విజిలెన్సు డిపార్ట్‌మెంట్‌వారు కూడా రిపోర్టు ఇచ్చారు ఆ లిస్టులో పేర్లు చూసిన తరువాత అవకతవకలు జరిగినట్లు మీ దృష్టికి వస్తే నేను మళ్లీ విచారణ జరిపిస్తాను ఈ విషయంలో ప్రభుత్వం ఎవరినీ ఏ విధంగా రక్షించాలని అనుకోవడంలేదు వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లు ఆ జాయింట్ డైరెక్టర్‌పై అనేక ఆరోపణలుంటే మేము విచారణ జరిపిస్తున్నాము ఇందులో ఎవరినీ రక్షించవలసిన అవసరం ప్రభుత్వానికి లేదని తెలియజేస్తున్నాను

ఆర్·అండ్·బి· శాఖచే డ్రైనేజి పైపుల కొనుగోలు

193-

*5002-సర్వశ్రీ ఎస్ వి సి పైచ్ అప్పలనాయుడు(బొబ్బిలి), జి విజయరామారావు (గజ్వేల్), వి చందర్‌రావు(కోదాడ), సి కృష్ణయాదవ్(షామాయత్‌నగర్), ఎస్ అబ్దుల్ రహమాన్(విశాఖపట్టణం-1), ఇ· పెద్దిరెడ్డి(హుజూరాబాద్), ఎన్ ఆంజనేయులు(ఏల్లా రెడ్డి), కె హరీశ్వరరెడ్డి(పరిగి), బి జనార్దన్ (చిన్నూరు), వి కనకసుందరరావు (తాడేపల్లిగూడెం), బి గోవర్ధన్(కామారెడ్డి), ఎ·జె వి బి మహేశ్వరరావు(అల్లవరం), పై కిష్టారెడ్డి.-రోడ్లు, భవనాల శాఖమంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా

(అ) ప్రభుత్వ భవనాలలో అమర్చడానికి డ్రైనేజీ పైపులు/వి·వి సి· పైపులు కొనుగోలు చేయడంలో నగర ఆర్ అండ్ బి ఇంజనీర్లు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన విషయం వాస్తవమేనా,

(ఆ) పైపుయొక్క రన్నింగ్ మీటరు రేటును రూ 113/-లకు బదులుగా రూ 260/-లను క్లయిము చేసిన విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) అయినచో అధిక రేటును క్లయిముచేసిన ఆర్ అండ్ బి ఇంజనీర్లపై ప్రభుత్వం తీసికొనదలచిన చర్యఏమి?

రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ ఎస్ వి సుబ్బారెడ్డి) - (అ) ఇంటినగరాలలోని రోడ్లు, భవనాల శాఖ డివిజన్‌లో పనిచేస్తున్న అధికారులు 1994-95వ సంవత్సరంలో కొన్ని అవకతవకలకు పాల్పడినట్లు విజిలెన్స్ నిరోధక శాఖ దర్యాప్తు ఏజెన్సీ నిర్వహించిన విచారణలో వెల్లడయింది.

(ఆ) హైదరాబాదులోని హెడ్‌క్వార్టర్స్ సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు ఆమోదించిన ఆర్ఎంటి ఒక్కింటికి రూ 113 25పైసల రేటుకు బదులు డైవాటర్ డౌన్‌టేక్ పైపు ఆర్ఎంటి ఒక్కింటికి రూ 250/- చొప్పున పివిసి పైపుల రన్నింగ్ మీటరు రేటు చెల్లించినట్లు దర్యాప్తు ఏజెన్సీ కనుగొన్నది

(ఇ) సంబంధిత రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును సస్పెండు చేయడం జరిగింది వి సి సి పైపుల కొనుగోళ్లు ఆరోపిత అవకతవకలలో ప్రమేయమున్న 18మంది అధికారులపై అభియోగాలు మోపడం జరిగింది 1991, ఎపిసిఎస్ (సిసిఎ) నియమావళిలోని 20(2) నియమంక్రింద శాఖీయపరమైన విచారణ నిమిత్తం ఎంక్వయిరీల కమీషనరేట్‌కు అప్పగించడం జరిగింది.

శ్రీ ఎస్ వి సి హెచ్ అప్పలనాయుడు:- అధ్యక్షా, మినిస్టర్‌గారు జవాబు చెపుతూ ఇందులో కొందరిని సస్పెండ్ చేసినట్లు తెలియజేశారు దాదాపు రు 35 నుండి రు 50 00 లక్షలవరకు కుంభకోణం జరిగినట్లు పత్రికలలో వచ్చింది 1996లోనే విజిలెన్సు కమీషనర్ గారు ఈ నివేదికను అందజేయడం జరిగింది దాదాపు 18 మంది ఇంజనీరింగ్ అధికారులు ఇందులో ఇన్వాల్వ్ అయ్యారని చెప్పడం జరిగింది ఈ క్వశ్చన్ అడిగిట్ అయిన తరువాత ఒకరిని సస్పెండు చేసినట్లుగా మాకు వచ్చిన సమాచారం పైపుల రేటు రన్నింగ్ మీటరు 9-50 ఉ ఒక్కింటికి రూ-60/- ఉంటే రూ 260/- ఇందులో ఖర్చు చేయడం జరిగింది వేడా ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో జరిగింది వారి రేటు రు 113/- ఉన్నప్పుడు రు 266/- ఖర్చు పెట్టారు మిగతా అధికారులమీద ఎప్పుడు చర్య తీసుకుంటారు? విజిలెన్స్ అధికారులు నిర్ధారణ చేసిన తరువాత మళ్లీ డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ అవసరం ఏమిటి? దీనిలో కాలాన్నారం జరగడానికి అవకాశం ఉంది

శ్రీ ఎస్.వి సుబ్బారెడ్డి:- గౌరవసభ్యులు ఆరోపించినట్లు అవినీతి రు 30,00,000/- లకు కాదు కేవలం రు 3,82,266/-లు విజిలెన్స్ కమీషన్ ప్రభుత్వానికి రిపోర్టు పంపించిన తక్షణం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను సస్పెండ్ చేశారు ఎ సి బి.ఎంక్వయిరీ అయ్యింది. తరువాత చర్య తీసుకోవడం జరుగుతుంది

శ్రీ కె.వారీశ్వర్‌రెడ్డి(పరిగి):- అధ్యక్షా, రు 13 00 లక్షలు కాదు. మూడు లక్షల చిల్లర అని మంత్రిగారు చెప్పారు మూడు లక్షలు అయినా, రెండు లక్షలు అయినా తప్పు జరిగిందని తేలింది రెండు సంవత్సరాలు అయ్యింది ఇంకా చర్య తీసుకోక పోతే ఎలా? ఇలా అయితే అధికారులకు భయం ఎలా ఉంటుంది? అవకతవకలు జరిగాయి హ్యాపీ అయ్యింది. విజిలెన్స్ అధికారులు ఎంక్వయిరీ చేసిన తరువాత డిపార్ట్‌మెంట్‌లో ఎంక్వయిరీ చేయరు డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ సరిగ్గా జరగదు. కాబట్టి ఈ విషయమై సీరియస్‌గా చర్య ఎన్ని రోజులలో తీసుకుంటారు?

శ్రీ ఎస్ వి సిహెచ్ అప్పలనాయుడు – విజిలెన్స్ కమీషన్ ఎ·సి బి వారు 1996లో నివేదిక ఇచ్చారు 1998కి మనం వచ్చిన తరువాత అంటే 2 సంవత్సరాలు అయ్యింది· ఇంకా ఎంక్వయిరీ అంటే చర్య ఎప్పుడు తీసుకుంటారు? ఎంక్వయిరీలో క్లియర్‌గా 18 మంది దోషులని తేలింది మంత్రిగారు చెప్పిన సమాధానం ప్రకారం దాదాపు రు 3 50 లక్షల మిస్ అప్రాప్రియేషన్ జరిగింది 18 మంది దోషులు అని తేలిన తరువాత ఇంతవరకూ చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు ఏమిటి? ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు? మిస్‌అప్రాప్రియేషన్ అయిన సొమ్మును రికవరీ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ ఎస్ వి సుబ్బారెడ్డి:– ప్రభుత్వానికి విజిలెన్స్ కమీషన్ నుండి to initiate action on all A.A.Os. and to Keep the A.A.Os. under suspension- 13 11 96న ప్రభుత్వానికి రిపోర్ట్ వచ్చింది దాని తరువాత డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ అయ్యింది 20 11 96న – Engineer - in - Chief has been requested to frame article of charges. 1 3 97న ఇంజనీర్-ఇన్-చీఫ్, ఆర్·అండ్ బి· he framed article of charges based on the draft charges furnished by the A.C.B. authorities. ఈ విషయంలో ప్రభుత్వం ఎక్కడా నిర్లక్ష్యవైఖరిని అవలంభించలేదు మేము ఎప్పటికప్పుడు చర్య తీసుకుంటున్నాము ఎవరిని విడిచిపెట్టడం లేదు

శ్రీ పి కనకసుందరరావు(తాడేపల్లిగూడెం).– అధ్యక్షా, అవకతవకలు జరిగాయని మంత్రిగారు ఒప్పుకున్నారు అతనిని సస్పెండ్ చేస్తానని అన్నారు ఇటువంటి అధికారులను సస్పెండ్ చేయడం కాదు ఉద్యోగంలో నుండి తీసివేస్తే సమంజసంగా ఉంటుంది ఆ అవసరం ఎంతయినా ఉంది కాబట్టి అతనిని ఉద్యోగం నుండి తీసివేయడానికిగాను తగు చర్యలు గైకొంటారా?

శ్రీ సి కృష్ణయాదవ్.– అసలు పి సి సి పైపులు కొనుగోలు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? అంటే వాటిని మార్చు ఎందుకు చేశారు? విజిలెన్స్ కమీషన్ వారు రిపోర్ట్ ఇచ్చారు ఆ నివేదిక ఆధారంగా మంత్రిగారు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకున్నారు 18 మందిపై శాఖాపరమయిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రిగారు చెప్పారు క్లియర్‌గా విజిలెన్స్ కమీషన్ 18 మంది అధికారులను తప్పు పట్టడం జరిగింది ఆ విజిలెన్స్ కమీషన్ నివేదిక మంత్రిగారు టేబుల్‌మీద పెడతారా? 18 మంది అధికారులపై చర్య తీసుకోవడంలో ఇంతవరకూ జాప్యం ఎందుకు జరిగింది?

శ్రీ పి నాగేశ్వరరావు – మంత్రిగారు విజిలెన్స్ కమీషన్ గురించి చెప్పారు· సౌత్ బిల్డింగ్ డివిజన్‌లో పైపులు మార్చారు ఏ పి జెన్‌కో హౌజ్ డివిజన్‌లో మార్చారు· సెంట్రల్ బిల్డింగ్ డివిజన్‌లో మార్చారు· నార్త్ బిల్డింగ్ డివిజన్‌లో మార్చారు· ఇందులో పోలీసు, వైద్యశాలలు ఉన్నాయి సెక్రటేరియట్‌లో, ఎం·ఎల్ ఏ క్వార్టర్స్‌లో ఇవన్నీ మార్చారు ఇక్కడ కాదు అసలు ఆంధ్రప్రదేశ్‌లో ఈ సిమెంట్ పైపుల బదులు పి సి సి పైపులు కొనడం 1995లో శ్రీ రామారావుగారు ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు ఎ·సి బి ఎంక్వయిరీ చేయడం జరిగింది తరువాత విజిలెన్స్ కమీషన్ వచ్చింది ఆనాడు పత్రికలలో

దీనిమీద ఒక కవిత్వం కూడా వ్రాశారు. అది ఏమిటంటే "ఆహారమే లేదు టన్నుల కొద్దీ సిమెంటును హాల్వాలా ఆరగించవగలరు యూనిట్లకొద్ది కంకరును శనగగుగ్గిళ్ళుగా తిని ఛేర్దించుకోవడంలో వారికి వారే సాటి లారీల కొద్దీ ఇసుకను పంచదారలా చప్పరించగలరు" అప్పుడు రామారావుగారు స్పందించి ఎ సి బి ఎంక్వయిరీ వేశారు " చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వచ్చిన తరువాత విచారణ నిమిత్తం ఎంక్వయిరీల కమీషనరేట్‌కు అప్పగించడం జరిగింది 19 మంది ఇంజనీర్లపై రెండు సంవత్సరాలు అయినా కూడా చర్య లేక పోవడం ముదావహం, అర్థరహితము ఇలా అయితే అవినీతిని అరికట్టడం సాధ్యం కాదు ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్ ప్రభుత్వమని, తాము దోషులను శిక్షిస్తామని అంటూ ఉంటుంది మంత్రిగారు ఇప్పుడయినా దయచేసి చర్య తీసుకుంటారా, ఏమి చర్య తీసుకోబోతున్నారు దయచేసి చెప్పమనండి

శ్రీ వై కిష్టారెడ్డి(కల్వకుర్తి) – అధ్యక్షా, 1994-95లో జరిగిన సంఘటన ఇందులో కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కయి చేశారు లక్షలాది రూపాయలు కాజేశారు. మంత్రిగారు ఇచ్చిన సమాధానం చూస్తే, అది అధికారులను కాపాడడానికి ఇచ్చినట్లు ఉంది అది సంతృప్తికరంగా లేదు అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులు రిటైర్ అయినారు. సిమెంట్ పైపులు బాగా ఉంటే, వాటిని పగులగొట్టి పి సి.సి పైపులు అధిక రేట్లుపెట్టి కొన్నారు మూడు సంవత్సరాలు అవుతోంది కమీషన్ రిపోర్ట్ వచ్చినా చర్య తీసుకోలేదు ప్రభుత్వం అధికారులను కాపాడడానికి ప్రయత్నం చేస్తోంది. దయచేసి ఈ విషయంలో తగు చర్య గైకొనమనండి

శ్రీ జె సి దివాకరరెడ్డి(తాడిపత్రి).– అధ్యక్షా, ఈ 18 అధికారులను ఎందుకు సస్పెండ్ చేయలేదు. ఏదయినా ఫోకల్ పాయింట్స్‌లో ఫుని చేస్తున్నారా? అభియోగం నిర్ధారణ అయిన తరువాత సస్పెండ్ చేయలేదు వారు ఫోకల్ పాయింట్‌లో ఉన్నారా?

శ్రీ డి ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్) – అధ్యక్షా, మనకు ఉన్న శాఖలలో ఆర్.అండ్.బి. మంచిగా పనిచేసే శాఖ ఇది నా ఉద్దేశ్యం క్వాలిటీ ఆఫ్ వర్క్స్, రోడ్లు మొదలయిన విషయంలో బాగా పనిచేస్తోంది హైదరాబాదులో మాత్రం ఆ మాదిరిగా పనులు జరగడం లేదు ముఖ్యంగా ఎం ఎఫ్ ఏ క్వార్టర్స్‌లో పనులు జరగడం లేదు కాబట్టి ఇటువంటి వారిపైద మంత్రిగారు చర్యలు తీసుకోవాలి

శ్రీ ఎస్ వి సుబ్బారెడ్డి – కిష్టారెడ్డిగారు చెప్పినట్లు ఈ ప్రభుత్వం ఎవరినీ రక్షించాలని అంటే అవినీతిపరులను, ఆ అధికారులను ఎవరినీ రక్షించే పరిస్థితిలో లేదు. 1997లో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ని సస్పెన్షన్‌లో పెట్టడం జరిగింది The E.E. in responsible for issuing the cheques and sanctioning the Bills. ఆయనను సస్పెన్షన్‌లో పెట్టాము. మిగతా ఇంజనీర్లకు ఎంక్వయిరీ ఆర్డర్ ఉంది కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీ చేత విచారణ జరుగుతోంది ఎవరినీ రక్షించవలసిన అవసరం లేదు. 18 మంది పేర్లు చెప్పమంటే చెబుతాను 30 రోజుల లోపల ఎంక్వయిరీ పూర్తిచేసి వారిపైద చర్య తీసుకోవడం జరుగుతుంది.

నూతన చక్కెర కర్మాగారాల మంజూరు

199–

*3192–సర్వశ్రీ పి రామస్వామి(మహారాజ్‌గండ్), బద్మం బాల్‌రెడ్డి(కార్వాన్), చిక్కాల రామచంద్రరావు(తాళ్లరేవు) – వ్యవసాయ, చక్కెర శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) రాష్ట్రంలో ఏవైనా నూతన చక్కెర కర్మాగారాలకు మంజూరు ఇచ్చారా,

(ఆ) అయినచో చక్కెర కర్మాగారాలను నెలకొల్పుటకు ఎంపికచేసిన ప్రదేశాలేవి?

వ్యవసాయ మరియు చక్కెర శాఖమంత్రి (శ్రీ కె విద్యాధరరావు):– (అ) అవునండీ కేంద్రప్రభుత్వం 20 అంగీకార పత్రాలను (1994 మార్చినెలలో 15, 1996–97లో 5 పత్రాలు) జారీచేసింది

(ఆ) రాష్ట్రంలో కొత్త చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి సంబంధించి ఎంపిక చేసిన ప్రదేశాలు, అంగీకార పత్రాల చెల్లుబాటు కాలపరిమితి, వివరాలు, నిర్వహించిన పని ప్రగతిని సూచించే వివరణను సభ సమక్షంలో ఉంచడమయినది

(ఆ) అంశానికి సంబంధించి సభాసమక్షంలో ఉంచిన వివరణ
కొత్త చక్కెర ఫ్యాక్టరీలు నిర్వహించిన పని ప్రగతి వివరాలు

వరుస సంఖ్య	కొత్త చక్కెర ఫ్యాక్టరీ పేరు, ప్రదేశం	అంగీకారపత్రం చెల్లుబాటు కాలపరిమితి	నెరవేర్చిన షరతులు నిర్వహించిన పని ప్రగతి	గానుగాడు కాలం ప్రారంభం కాగల తేదీ/నెల
(1)	(2)	(3)	(4)	(5)
I	శ్రీకాకుళం జిల్లా:			
1	మెస్సర్స్ కోస్టల్ పేపర్స్ లిమిటెడ్, కోరస్వాడ	అంగీకార పత్రాల కాలపరిమితి 1997 మార్చిలో ముగిసింది పొడిగించిన చెల్లుబాటు కాలపరిమితి కూడ 2 3 1998 తేదీకి ముగిసింది	పని ప్రగతి లేదు ఫ్యాక్టరీ టోనును ప్రకటించడమయింది	ఇచ్చిన గడువుకాలం లోపల పనిని పూర్తిచేయలేక పోయింది.
2.	మెస్సర్స్ వరలక్ష్మి షుగర్స్, సంకిలి	అంగీకార పత్రాన్ని చక్కెర తయారీ ఫ్యాక్టరీగా మార్పిడి చేసే లైసెన్సు అందినది	ప్లాంటు పూర్తయింది	1997-98 సీజనునుండి గానుగాడే కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి
II	విశాఖపట్టణం జిల్లా			
3	మెస్సర్స్ సింహాద్రి షుగర్స్ లిమిటెడు, కొత్తకోట	అంగీకారపత్రాల చెల్లుబాటు కాలపరిమితి 1 3 1997 తేదీన ముగిసింది.	ఫ్యాక్టరీల టోనును ప్రకటించమయినది విశాఖ పట్టణం జిల్లా, రోలుగుంట మండలం, దొగపురం సమీపంలోని కుంతియాలం గ్రామంలో 100 ఎకరాల భూమిని సేకరించడమైనది	కాలపరిమితిలోపల పూర్తిచేయలేక పోయింది

(1)	(2)	(3)	(4)	(5)
			చక్కెర ఫ్యాక్టరీ నీటి అవసరాలను తీర్చడానికి బోరు బావులను త్రవ్వించడమయింది సివిలు పనులలోగాని, యంత్రాలను కొనుగోలు చేయడంలోగాని ఎటువంటి ప్రగతి లేదు	
III	పశ్చిమ గోదావరి జిల్లా			
4	మెస్సర్స్ ఆంధ్రా షుగర్స్ యూనిట్ - II తాడువాయి	అంగీకార పత్రాన్ని చక్కెర తయారీ ఫ్యాక్టరీగా మార్పిడిచేసే లైసెన్సు అందినది	ప్లాంటు పూర్తయింది	1996-97 సీజనులో గానుగాడే కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి
II	కృష్ణాజిల్లా:			
5.	మెస్సర్స్ వడ్డె శోభనాద్రి కంచికచర్ల	అంగీకార పత్రం చెల్లుబాటు కాలపరిమితి 1 3 1997 నాటికి ముగిసింది	బోనును ప్రకటించలేదు ఇంతవరకు ఎటువంటి ప్రగతి లేదు 1994, మే నెలలో, ఔత్సాహిక, పారిశ్రామికవేత్త మరణించాడు మరణించిన లైసెన్సుదారు వారసులనుండి, లైసెన్సు బదిలీనిమిత్తం ఏవిధమైన దరఖాస్తు అందలేదు	

(1)	(2)	(3)	(4)	(5)
V. చిత్తూరు జిల్లా:				
6	సుదాలగుంట షుగర్స్, బుచ్చినాయుడు, కండ్రిక	అంగీకార పత్రాన్ని చక్కెర తయారీ ఫ్యాక్టరీగా మార్చిడి చేసే లైసెన్సు అందినది	ప్లాంటు పూర్తయింది	1997-98 సీజనులో గానుగాడు కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.
7	సాగర్ షుగర్స్ నేలవాయి గ్రామం	అంగీకారపత్రం చెల్లుబాటు కాలపరిమితి 1 3 1997 నాటికి ముగిసింది	ప్లాంటుకు కోసం భూమిని సేకరించడమయింది ఫ్యాక్టరీ జోనును ప్రకటించడమయినది సివిలు పనుల నిర్మాణం ఇంతవరకు మొదలు	ఇచ్చిన గడువులోగా పూర్తి చేయడం సాధ్యంకాలేదు కాలేదు
VI. కర్నూలు జిల్లా:				
8.	శ్రీ వశిష్ట షుగర్స్, అండ్ కెమికల్స్ లిమిటెడ్ మహబూబాబాద్.	అంగీకార పత్రం చెల్లుబాటు కాలపరిమితి 1.3.1997 నాటికి ముగిసింది	ఎటువంటి ప్రగతి లేదని గమనించడమయినది ఫ్యాక్టరీ జోనును ప్రకటించడమయింది	ఇచ్చిన గడువులోగా పూర్తి చేయడం సాధ్యం కాలేదు
9	మన్య షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్, తన్నగర్ పూడి.	అంగీకారపత్రం చెల్లుబాటు కాలపరిమితి 1 3 1997 నాటికి ముగిసింది	ఎటువంటి ప్రగతిలేదు ఫ్యాక్టరీ జోనును ప్రకటించడమయింది	- డిటో -
10.	ప్రొడెన్షియల్ మౌళి షుగర్స్, గారపల్లి, సుల్తానాబాద్	అంగీకారపత్రం చెల్లుబాటు కాలపరిమితి 19 8 1999 వరకు అమలులో ఉంటుంది	ఎటువంటి ప్రగతిలేదు ఫ్యాక్టరీ జోనును ప్రకటించడమయింది	- డిటో -

(1)	(2)	(3)	(4)	(5)
VII.	నిజామాబాదు జిల్లా			
11	ఎన్ సి ఎస్ గాయత్రి షుగర్స్ లిమిటెడ్, అడ్లూరు, ఎల్లారెడ్డి గ్రామం, కామారెడ్డి మండలం.	అంగీకార పత్రాన్ని చక్కెర తయారీ ఫ్యాక్టరీగా మార్పిడి చేసే లైసెన్సు అందినది	ప్లాంటుపూర్తయింది	1997-98 నీజనునుండి గానుగాడే కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి
12.	మంజీరా షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్, దిష్క్‌కొండ	అంగీకార పత్రం చెల్లుబాటు కాలపరిమితి 1 3 1997 నాటికి ముగిసినది.	ఫ్యాక్టరీ టోనును ప్రకటించడమయింది స్థాపక పనులను ఇంకా ప్రారంభించవలసి ఉన్నది.	ఇచ్చిన గడువుల్లోగా పూర్తి చేయడం సాధ్యం కాలేదు
VIII.	మెదక్ జిల్లా			
13.	గణపతి షుగర్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కులాభ్‌నగర్	అంగీకారపత్రాన్ని చక్కెర తయారీ ఫ్యాక్టరీగా మార్పిడి చేసే లైసెన్సు అందినది.	ప్లాంటు పూర్తయింది	1997-98 నీజనునుండి రెగ్యులర్‌గా గానుగాడే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి
14	ప్యూడెన్షియల్, అమన్న షుగర్స్ లిమిటెడ్, కడక్‌కొండ్ల	అంగీకార పత్రం చెల్లుబాటు 1997, మార్చిలో ముగిసింది అంగీకార పత్రం చెల్లుబాటును పొడిగించిన తేదీక్‌కూడా 2.3.1998 నాటికి ముగిసింది	టోనుగా ప్రకటించడ మైనది సివిలు పనుల నిర్మాణం ఇంకా చేపట్టవలసి ఉన్నది	నిర్ణీత సమయంలో పూర్తి చేయడం షీలుపడదు.

(1)	(2)	(3)	(4)	(5)
IX.	అదిలాబాదు జిల్లా:			
	15. ఫ్రాడెన్షియల్ తిరుమల షుగర్స్ లిమిటెడ్, నిర్మల్.	అంగీకారపత్రం చెల్లుబాటు 1997, మార్చిలో ముగిసింది. అంగీకారపత్రం చెల్లుబాటును పొడిగించిన తేదీకూడా 313.1998 నాటికి ముగిసింది	ఫ్యాక్టరీ టోనును ప్రకటించడ మైనది భూమిని సేకరించడ మైనది. నిర్మల్ గ్రామంలో షుగర్ ఫ్యాక్టరీ ఫేసేడిమెంటు భూమిని కొనుగోలు చేసి దాదాపు 6000 మెట్రిక్ టన్నుల చెరకును పండించింది. కోతకు సిద్ధంగావున్న పంటను ఇతర షుగర్ ఫ్యాక్టరీలకు మళ్లించడమైనది	- డిట్టో -
X.	ప్రకాశం జిల్లా			
	16 ఎం.పి.ఇ.ఇ షుగర్స్ లిమిటెడ్, శివరాంపురం	అమలుపరచే కార్యక్రమాన్ని పూర్తిచేయడానికి ఒక సంవత్సరం సమయాన్ని ఇస్తూ అంగీకార పత్రాన్ని 28.1.97న జారీ చేయడమైనది	పని ప్రగతిలేదు. ఫ్యాక్టరీ టోనును ప్రకటించడమైనది.	- డిట్టో -
	17 సర్కార్ పేపర్‌మిల్స్ తాలూరు.	అమలుపరచే కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి ఒక సంవత్సరం సమయాన్ని ఇస్తూ అంగీకార పత్రాన్ని 28.1.97న జారీ చేయడమైనది	పని ప్రగతి లేదు ఫ్యాక్టరీ టోనును ప్రకటించమైనది	- డిట్టో -

(1)	(2)	(3)	(4)	(5)
	18. శ్రీ డి సింగరయ్య వొదిలి, నెల్లూరు.	- డిట్టో -	పని ప్రగతి లేదు ఫ్యాక్టరీ టోను ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి	- డిట్టో -
11.	<u>నెల్లూరు జిల్లా:</u>			
	19. ర్యాంక్స్ షుగర్స్ సంగన్.	పూర్తిచేయడానికి ఒక సంవత్సరం పాటు సమయాన్ని ఇస్తూ అంగీకారపత్రం వెల్లుబాటును 14 5 97న జారీచేయడమైనది	పని ప్రగతి లేదు. ఫ్యాక్టరీ జోను ప్రతిపాదనలు ఇంకా అందలేదు.	- డిట్టో -
	20. మెస్సర్స్ గాయత్రి షుగర్స్ కాంప్లెక్సు ప్రైవేటు లిమిటెడ్, పృథగిరి పట్టణం.	అంగీకార పత్రం వెల్లుబాటు 2.3.98 నాటికి ముగిసింది	ప్రాజెక్టు పూర్తి అయ్యే దశలో ఉన్నది	1998-99 సీజనులో గానుగాడే కార్యకలాపాలను ప్రారంభించాలని ఆశించడమైనది.

10.00 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి – అధ్యక్షా, దేశంలో చక్కెర ఫ్యాక్టరీలు సుమారు 416 ఉండగా అందులో మన రాష్ట్రంలో పబ్లిక్ మరయు ప్రయివేటు సెక్టార్స్‌లో 36 ఉన్నాయి అందు నాలుగు ఫ్యాక్టరీలు మూతపడ్డాయి కేంద్రప్రభుత్వం ద్వారా ప్రయత్నం చేయగా 20 ఫ్యాక్టరీలు వచ్చాయి అందులో నాలుగు మాత్రమే నడుస్తున్నాయి మిగతా 16 పనిచేయడం లేదు. దానికి కారణం ఏమిటి? ఆయా ప్రాంతాలలో జోన్స్ ప్రకటించకపోవడం వల్లనా లేక సదుపాయాలు కల్పించక పోవడం వల్లా? లేక రైతులను ప్రోత్సహించక పోవడం వల్లా తెలియజేయాలని కోరుతున్నాను

Sri K. Vidyadhara Rao:- Speaker Sir, I have very much placed on the Table of the House, all the details. సభ్యులు శ్రీ బాల్‌రెడ్డిగారు అడిగిన ప్రశ్నలన్నింటికీ నేను జవాబు ఇందాకనే ఇచ్చాను లెటర్ ఆఫ్ ఇంటెంట్ 20 ఫ్యాక్టరీలకు ఇచ్చినా 5 ఫ్యాక్టరీలు మాత్రమే క్రష్పింగ్ ప్రారంభించాము నెల్లూరు డిల్లాలోని ఫ్యాక్టరీ వచ్చే సంవత్సరం ప్రారంభమౌతుంది ప్రభుత్వపరంగా ఎటువంటి అటంకాలు లేవు జోన్స్ డిక్లేర్ చేశాము కొన్ని లెటర్ ఆఫ్ ఇంటెంట్స్ (ఎల్ ఓ ఐ) కి ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. వారు కంప్లీట్ చేయకపోతే ఇప్పుడున్న రాయితీలను కేంద్రప్రభుత్వం సవరణ చేయడానికి అవకాశం ఉంది మేము ఫాలోఆప్ చేయడానికి అన్ని చర్యలు తీసుకొన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను

శ్రీ జి ఎర్రన్నాయుడు(ఖోడవరం) – అధ్యక్షా, మెసర్స్ సింహాద్రి షుగర్స్ లిమిటెడ్, కొత్తకోట ఎవరిపేరుతో లైసెన్సు వచ్చింది ఇప్పుడది ఎన్ని చేతులు మారింది? ఏ నిబంధనల క్రింద ఫ్యాక్టరీలకు జోన్స్ ప్రకటించడం జరిగింది? ఏ నిబంధనల క్రింద షీరు ఫ్యాక్టరీ జోన్ తీసుకొన్నారు? ఒక్కో ఫ్యాక్టరీకి ఒక్కో ఎకరం కావాలంటే సుమారు లక్ష రూపాయలు ఖర్చుచేస్తూ ఉంటారు. క్రొత్తగా ఫ్యాక్టరీలు తీసుకువచ్చే ప్రయివేటు వ్యక్తులకు ఫ్యాక్టరీ జోన్స్‌గా వారు అంగీకారం లేకుండా తీసుకొన్నారు దిని విషయమ్మై నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లగా అయన స్పందించి న్యాయం చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను అంగీకారపత్రాల చెల్లుబాటు కాలపరిమితి 1 3 1997 తేదీన ముగిసిందని చెప్పారు దీనిని ఎక్స్‌టెండ్ చేస్తారా? లేకపోతే వారి లైసెన్సులు రద్దు చేస్తారా? మంత్రిగారు పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ కె విద్యాధరరావు – అధ్యక్షా, సింహాద్రి షుగర్స్ లిమిటెడ్, కొత్తక్కోట అంగీకార పత్రాల చెల్లుబాటు 1 3.97తో ఎక్స్‌పైర్ అయినది వారు 100 ఎకరాల భూమి కొన్నారు సివిల్ వర్క్స్, మెషినరీ కోనుగోలు చేయలేదు లైసెన్సు చేతులు మారిందని సభ్యులు తెలిపారు ఆ సమాచారం నా వద్దలేదు నేను ఎంక్వయిరీ చేస్తాను. అనుకొన్న ప్రకారం నిబంధనల ప్రకారం కార్యక్రమాలు వారు చేయాలి కాలపరిమితి ముగిసిందని తెలియజేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ(పెనుగొండ):- అధ్యక్షా, కొన్ని కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ లైసెన్సులు రద్దుచేయడం, అంతకుముందు రద్దయిన ఫ్యాక్టరీల విషయంలో రిజర్వుచేశారు. షుగర్‌కేన్ పండించడానికి ప్రయత్నం చేసేవారికి లైసెన్సులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? కొన్ని తాలూకాల్లో ఈ షుగర్ ఫ్యాక్టరీల క్రింద ఉన్నాయని అనౌన్స్

చేశారు కేన్ పండించే రైతులు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు దీనియారిటీ ఇచ్చి లైసెన్సులు ఇవ్వడానికి అవకాశం ఉందా?

శ్రీ కె విద్యాధరరావు – అధ్యక్షా, వారడిగిన ప్రశ్నకు ఈ ప్రశ్నకు సంబంధం లేదు అయినప్పటికీ నేను సమాధానం చెప్పడానికి సిద్ధముగా ఉన్నాను పాలకొల్లు, గుర్రజాల, నందాల, కడప ఫ్యాక్టరీలను నిక్ యూనిట్స్‌గా డిక్లేర్ చేసి డిజిన్వెస్ట్ చేయడానికి డెసిషన్ తీసుకోవడం జరిగింది ఈ మూడు ఫ్యాక్టరీస్‌కి సెపరేట్‌గా టెండర్స్ చేశాము వచ్చిన ఆఫర్స్‌తో యూనిట్స్‌ని రిపేష్ చేయడానికి రీటెండరింగ్ చేస్తున్నాము అప్పుడు కావాలంటే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది క్రొత్తలైసెన్సులు ప్రకటించడానికి ఎటువంటి అవకాశం లేదు

శ్రీ సిపెచ్ విఠల్‌రెడ్డి(నర్సాపూర్) – అధ్యక్షా, మెదక్‌జిల్లాలో ఫ్రాడెన్సియల్ అమన్న షుగర్స్ లిమిటెడ్ అనే ఫ్యాక్టరీ వారు ఇప్పటికీ ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు షేరికి ఇచ్చిన అంగీకారపత్రం తేదీకూడా దాటిపోయింది ఈ ఫ్యాక్టరీ విషయంలో రాష్ట్రప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటోందా? కేంద్రప్రభుత్వానికి ఈ ఫ్యాక్టరీ లైసెన్సు రద్దుచేయడానికి రికమండ్ చేస్తారా?

శ్రీ ఎం వెంకటేశ్వరరావు(డిచ్‌పల్లి) – అధ్యక్షా, నిజామాబాద్ అలాగే చాలా ఫ్యాక్టరీల వద్ద బోన్స్ మనం ప్రకటించాము ఫ్యాక్టరీలకు లైసెన్సులు తెచ్చుకొన్నారు. షేరే క్రొత్త లైసెన్సులు అప్లయి చేయాలంటే గవర్నమెంట్ పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఇబ్బంది అవుతోంది దీనిని క్యాన్సిల్ చేయడానికి షే దగ్గర నుండి కేంద్రప్రభుత్వానికి పంపిస్తారా? ప్రభుత్వం వేరే వారికి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుందా? చెప్పండి

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ 20 అంగీకార పత్రాలను (1994 మార్చి నెలలో 15, 1995-97లో 5 పత్రాలు) జారీ చేసిందని అన్నారు. కేంద్రప్రభుత్వం మంజూరుచేసిన యజమానులే ఉన్నారా? లేక వేరెవరికైనా ట్రాన్స్‌ఫర్ చేశారా? ట్రాన్స్‌ఫర్ చెసి మార్పు జరిగితే ఎన్ని మార్పులు? ఒరిజినల్‌గా కేంద్ర ప్రభుత్వం ఒకరికి మంజూరు ఇస్తే మధ్యలో మార్చుకొన్నారు అలా చెయవచ్చా? 20 మందికిగాను ఎంతమంది అలా మార్చుకొన్నారు చెప్పండి

శ్రీ బద్దం బాల్‌రెడ్డి.– అధ్యక్షా, రాష్ట్రంలో అన్ని జిల్లాలకు చక్కెర ఫ్యాక్టరీలు కవర్ అయినాయి 20 సంవత్సరాల నుండి రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్ డివిజన్‌కి ఇంతవరకు లేదు గత ప్రభుత్వాలు, ఈ ప్రభుత్వం కూడా ఏర్పాటుచేస్తామన్నా చెప్పింది కానీ చేయలేదు చంద్రబాబునాయుడుగారు కూడా ఇస్తామని ప్రకటించారు. అసలు ఇంతవరకు వికారాబాద్‌లో లేకపోవడానికి కారణమేమిటి? అది ఈ లిస్ట్‌లో ఎందుకు లేదని అడుగుతున్నాను

శ్రీ కె విద్యాధరరావు – అధ్యక్షా, నిజామాబాద్‌లో ఎన్.సి ఎస్. గాయత్రి షుగర్స్ లిమిటెడ్, ఎల్లారెడ్డిలో పూర్తి అయ్యింది మంజీరా షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్, బీవ్‌కొండలో ఎల్.ఓ ఐ. ఇవ్వడం జరిగింది. బోన్స్ డిక్లేర్ అయినా కొన్ని వర్క్స్ చేయలేదు అక్కడ ఏ రకమైన కార్యక్రమాలు జరగడం లేదు. ఎల్ ఓ ఐ పీరియడ్ పూర్తి ఐనా అక్కడ ఎందుకు స్టార్ట్ చేయలేదో, చేసే ఉద్దేశ్యంతో – లో లేదో

కనుక్కొంటాము గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి తెలియజేయడం జరుగుతుంది ప్రభుత్వం రెండాంగానికి నష్టము జరుగకుండా చర్యలు తీసుకొంటుంది.

10.10 డి. జనార్ధన్‌రెడ్డిగారు లైసెన్సులు చేతులు మారుతున్నాయి అన్నారు. ఆ విధంగా లైసెన్సులు ఎందుకు మారుతున్నాయని అడుగుతున్నారు నా దగ్గర ఆ సమాచారం లేదు. మాకు ఎవరినీ రక్షించవలసిన అవసరం లేదు. తమరిదగ్గర అటువంటి సమాచారం వుంటే మాకు పంపండి. తగు చర్యలు తీసుకుంటాము మా వద్ద సమాచారం లేదు సమాచారం పంపితే లైసెన్సులు చేతులు మారినట్లయితే తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాము I am not hiding anything. I will verify. If there is any violation I will take action. As per the rules I will act. There is no need to hide anything or protect anybody వీరభద్రారెడ్డిగారు అడిగారు అది సరిగా వినపడలేదు మరొకసారి చెప్పండి

శ్రీ సివోష్ వీరభద్రారెడ్డి:– ప్రిడెన్షియల్ అమ్మకాన్ని షుగర్ ఫ్యాక్టరీ, మెదక్ గూర్చి దయచేసి తెలియజేయండి. అది పని ప్రారంభించలేదని, షీ సమాధానంలో నిర్దేశిత సమయంలో పూర్తిచేయడం కీలు పడదని అన్నారు. మరి మీరు స్పష్టంగా చెప్పండి లైసెన్సును రద్దుచేయమని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయండి

శ్రీ కె. విద్యాధరరావు – మార్చి 1997 వరకు దానికి పర్మిషను యిచ్చారు. తరువాత మళ్లీ 2 3.98 వరకు ఎక్స్.ఓ ఏ ఎక్స్‌టెండ్ చేశారు అయినప్పటికీ వారు పని ఇన్‌స్టిట్యూట్‌లో చేయలేదని తెలిసింది ఇంతవరకూ ఒక్క సివిక్ వర్క్ కూడా చేయలేదు మేము పర్మిషను యిచ్చిన 20 ఫ్యాక్టరీలలో ఎవరికైతే ఇంటరెస్ట్‌లేక పనిచేయడంలేదో, రైతులు యిబ్బందులు పడుతున్నారో గమనించి, ఆయా ఫ్యాక్టరీలకు సంబంధించిన రిమార్క్స్‌ను రాస్తూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఇన్ఫర్మేషను పంపడం జరుగుతోంది It is for Government of India to take action. The State Government has to powers.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వంవారు 20 ఫ్యాక్టరీలకు లైసెన్సులు యిచ్చారు 1994-95లో 15 ఫ్యాక్టరీలకు, 1996-97లో 5 ఫ్యాక్టరీలకు ఇచ్చారు అయితే ఈ 20లో ఒరిజినల్‌గా ఎవరెవరికి లైసెన్సులు యిచ్చారు? వాటిని ఎవరు నడిపిస్తున్నారు? అవి చేతులు మారుతున్నాయి. లైసెన్సులు తీసుకున్న వారు వేరే వారికి అమ్ముకుంటున్నారు ప్రమోటర్స్‌కు యిస్తున్నారు ఈ విషయాలను గూర్చి చెప్పమని అడిగితే మంత్రిగారు ఇన్ఫర్మేషను మమ్ములనే చెప్పమంటున్నారు. ఇదెక్కడి న్యాయమండి? మరి మంత్రులుగా వారు వుండి ఏమి చేస్తున్నట్లు, రికార్డులు లేకపోతే లేవని చెప్పమనండి మమ్ములను చెప్పమనేది పద్ధతికాదు.

Sri K. Vidyadhara Rao:- I distinctly said that licence cannot be changed. Only management changes. It does not come to our notice. In do not have that information. If action is to be taken I will take. If rules are violated I will take

action. I have already said that I do not have any such information. If any such information is there let it be given to me. I will take action if there is any violation of rules.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – ఒరిజినల్‌గా లెసెన్సులు ఒకరి పేరుతో వుంటున్నాయి ప్రమోటర్స్ వున్నారు వారు మేనేజ్‌మెంట్ మారి వుండవచ్చు అంటున్నారు మరి మేనేజ్‌మెంట్ మారితే బ్యాంక్ అకౌంట్స్ కూడా మారుతాయి

Mr. Speaker:- He says he has no information.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – లెసెన్సులను తమ పేరిట తెచ్చుకుని, దానిని ఇతరులకు డబ్బులకు అమ్ముకుంటున్నారు వారు మిస్‌యూజ్ చేస్తున్నారు మరి ప్రభుత్వం యిలాంటి వాటిని ఎందుకు చూస్తూ వూరుకుంటున్నది?

శ్రీ కె విద్యాధరరావు.– గౌరవ సభ్యులు జనార్ధన్‌రెడ్డిగారికి తెలుసు· ఇతర పెద్దలందరికీ తెలుసు The letter of intent or licence is given by Government of India. If the factory is not functioning as per the rules and procedure. మేనేజ్‌మెంట్ మారినా మనకు సంబంధం లేదు We have no powers. It is within the purview of Government of India. We have no authority. The State Government has no authority. క్వాషింగ్ సరిగా జరగకపోయినా, అందుకు సంబంధించిన మిషినరీ కండిషన్స్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ సరిగా వారు పాటించకపోతే మనం ఏదైనా కండిషన్స్ మనం పెట్టవచ్చు· లేకపోతే ఏమీ చేయలేము We have no purview at all.

Mr. Speaker:- Question No. 200 (6647) postponed.

రాష్ట్రంలో సంచార పశువైద్య ఆస్పత్రులు

38–

*7161–శ్రీ జి ఎస్·ఎస్· శివాజీ(సోంపేట) –పశు సంవర్ధక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) రాష్ట్రంలో సంచార పశువైద్య ఆస్పత్రులను ప్రవేశపెడుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దాని వివరాలెవ్వి?

పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమ శాఖామంత్రి (శ్రీ బి· వీరారెడ్డి).– (అ) లేదండి

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ డి ఎస్ ఎస్ శివాజి – అధ్యక్ష్, ఇది సంచార వైద్యశాలకు సంబంధించిన విషయం దీని గూర్చి పత్రికా ప్రకటన స్పష్టంగా వచ్చింది· అందులో ఆలోచన వుందనీ, సంచార వైద్యశాలలను ప్రవేశపెడతాము అన్నారు· గత జన్మభూమి కార్యక్రమంలో కూడా దీనికి సంబంధించి క్యాంప్స్‌ను నిర్వహించడం జరిగింది క్యాంప్స్ రన్ చేశాము· దానికి మంచి స్పందన లభించింది ప్రతిసారీ పశువులను తరలించుకుని వైద్యశాలలకు తీసుకు పోవడం కష్టమవుతున్నది కనుక సంచార వైద్యశాలల అవసరం ఎంతైనా ఉంది మరి మంత్రిగారు సమాధానంగా అలా చెప్పలేదు కనీసం భవిష్యత్తులో అయినా వాటిని గురించి ఆలోచించే అవకాశం ఉంది అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను

మిస్టర్ స్పీకర్.– మంత్రిగారూ భవిష్యత్తులో అయినా కన్సిడర్ చేస్తారాని అడుగ తున్నారు

శ్రీ బి వీరారెడ్డి – అధ్యక్ష్, 5 వేల పశుగణానికి ఒక పశువైద్యశాలను స్థాపించా లనే ఆలోచన ఉంది అందువల్ల ఈ మధ్యనే కొత్తగా 4090 పశువైద్యశాలలను మంజూరు చేయడం అయింది కావున సంచార పశువైద్యశాలల అవసరం లేదు

స్వల్పవ్యవధి ప్రశ్న

7300–డి–సర్వశ్రీ డి ఎస్ ఎస్ శివాజి, కె అచ్చన్నాయుడు, టి· భద్రయ్య – వ్యవసాయ, ఉద్యానవనాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

–

(అ) కొబ్బరితోటను ఒక రకమైన గొంగళి పురుగు ఆశించినందువల్ల శ్రీకాకుళం జిల్లాలో కొన్ని వందల ఎకరాల కొబ్బరి తోట పూర్తిగా పాడైపోయిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం చేసుకొన్న ముందు జాగ్రత్త చర్యలు ఏమిటి?

శ్రీ కి· విద్యాధరరావు.– (అ) అవునండీ శ్రీకాకుళం జిల్లాలో 33750 ఎకరాల విస్తీర్ణానికిగాను 268 ఎకరాల విస్తీర్ణంలో ఒక రకమైన గొంగళి పురుగు ఆశించినందు వల్ల కొబ్బరితోటలు పాడైపోయిన మాట వాస్తవమే

కంచిలి మండలము	162 ఎకరాలు
సోంపేట మండలము	31 ఎకరాలు
ఇచ్ఛాపురం మండలము	75 ఎకరాలు
మొత్తం:	268 ఎకరాలు

(ఆ) ఉద్యానవన శాఖ సాంకేతిక సిబ్బంది మరియు ఆముదాలవలసలోని క్షేత్ర విజ్ఞాన కేంద్రంలోని తోటల పెంపకం సాంకేతిక సిబ్బంది షీడపీడలను నియంత్రించడానికి కొన్ని పద్ధతులను సూచించారు· తెగుళ్లవల్ల దెబ్బతిన్న కొబ్బరి తోటలను 25·2 1998న

అంబాజీపేటలోని కొబ్బరి తోటల పరిశోధనా కేంద్రంలో పనిచేసే శాస్త్రవేత్తలు డాక్టర్ రాజమన్నార్ మరియు డాక్టర్ సుజాతగారలు సందర్శించారు వీడలవల్ల దెబ్బతిన్న ప్రతి చెట్టుకు షేళ్లద్వారా ఒక్కొక్క తడవకు 10 మిల్లీలీటర్ల చొప్పున రెండుసార్లు మోనోక్రోటోఫాస్ మందును ఇవ్వవలసి ఉంటుంది

ఆశించిన తెగుళ్లు ప్రస్తుతం నియంత్రణలో వున్నాయి

తెగుళ్లవల్ల దెబ్బతిన్న కొబ్బరి తోటలను తిరిగి పునరుద్ధరింపజేయడానికి ప్రభుత్వం ఒక్కొక్క కొబ్బరి చెట్టుకు ప్రస్తుతం రూ 150/-లు అందచేస్తున్నది

10 20 ఉ. | శ్రీ జి ఎస్ ఎస్ శివాజి - అధ్యక్షా, ఒక విషయం మీరు గమనించాలి ఈ శాసన సభలో ప్రతి రైతుల సమస్యల గురించి చర్చలు జరిగినాయి మొగపెన పంటలు పోతే ఆ నష్టం ఒక సంవత్సరానికే పరిమితం అవుతుంది కొబ్బరిచెట్లు పోతే ఆ రైతు 8 సంవత్సరాల వరకు తేరుకోలేని ప్రత్యేక పరిస్థితి. మంత్రిగారు ప్రకటించిన సహాయం చెట్లు తెగులు అరికట్టడానికి చాలదు ఇప్పటికే కొబ్బరి చెట్లు తెగులు వలన పూర్తిస్థాయిలో నష్టపోయాయి రైతులు మళ్లీ చెట్లు వేసుకొని పెంచడానికి అవకాశాలు ఎంతవరకు కల్పిస్తారు? తెగులు సోకిన చెట్టుకు 150/- రూపాయలు ఇచ్చారు పూర్తిగా చెడిపోయిన చెట్టుకి అదనంగా సహాయం చేస్తారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను కొబ్బరి రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి అవసరం అయితే అదనపు సిబ్బందిని ఉపయోగించి తెగులును అరికట్టడానికి కృషిచేస్తారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను

శ్రీ కె విద్యాధరరావు - అధ్యక్షా, నా జవాబులో స్పష్టంగా చెప్పడం జరిగింది కొబ్బరి చెట్లు, ఆకు ఈనలాగా తీనివేయడం జరిగింది వారు నాకు ఒక సాంపల్ తీసుకొని వచ్చి చూపించారు మా డిపార్టుమెంటు వాళ్లు కూడా వెళ్లి వెరిఫై చేయడం జరిగింది తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో తుఫాను వచ్చినప్పుడు చనిపోయిన చెట్టుకి 150/- రూపాయలు క్వాన్ డ్యామేజి అయిన దానికి 50/- రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగింది అంతేకాకుండా సాంకేతిక సూచనలు ఇవ్వడానికి అంబాజీపేట నుంచే కాకుండా మా డిపార్టుమెంటు నుంచి స్పెంటిస్టులు కూడా విజిట్ చేశారు వారి అసిస్టెంట్స్‌తో ఇది ఇంప్లిమెంటు అవుతుందని చెప్పి తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను

శ్రీ టి భద్రయ్య - అధ్యక్షా, మా జిల్లాలో ప్రతి సంవత్సరం ఈ కొబ్బరి చెట్లుకు తెగులు వస్తున్నటువంటి పరిస్థితి వున్నది కొబ్బరి చెట్టుకు 150/- రూపాయలు చొప్పున మా జిల్లాల్లో ఎంత ఎమౌంటు రిలీజ్ చేశారు? ఎంత ఎమౌంటు మీరు రైతులకు ఇచ్చారు? మీరు ఇచ్చే 150/- రూపాయలు పురుగు మందులకు ఇస్తున్నారు ఈ రోజు ఒక చెట్టు నాటితే 8 సంవత్సరాలకు పంట వస్తుంది చనిపోయిన కొబ్బరి చెట్లుకు కాంపెన్‌సేషన్ ఇవ్వాలని మా డిమాండు ప్రతి సంవత్సరం కొబ్బరి చెట్లు నాశనం అయిపోతున్నాయి ఇప్పుడు చెట్టు నాటితే 8 సంవత్సరముల తరువాత ఫలసాయం వస్తుంది దానిమీద పర్మనెంట్ సొల్యూషన్‌కు మీరు ప్రయత్నం చేస్తారా అని ఈ సందర్భంగా మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈనాడు కొబ్బరి తోటలు దెబ్బతిన్న మాట వాస్తవం స్పెంటిస్టులను పంపించి రైతులకు తగు సూచనలు ఇవ్వడం జరుగుతోంది అంతేకాకుండా రెగ్యులర్‌గా ఫరమ్స్ ఎక్స్‌టెన్షన్ ప్రారంభించి రైతులకు సూచనలు ఇవ్వడం కోసం పండ్లతోటలు వ్యవసాయరంగంలో ఈ సంవత్సరం ప్రతి వ్యాటిటేషన్‌లో కూడా డిపార్టుమెంటు నుంచి గ్రూప్సును పంపించి తెగులు నివారణకు, పండ్లతోటల పెంపకానికి యాజమాన్యానికి సూచనలు ఇవ్వడానికి ప్రభుత్వం నుంచి హెల్ప్‌గ్రూప్ ప్రారంభించ బోతున్నాము ప్రకృతి చేసే నష్టం ఈనాడు ఏ ప్రభుత్వం తీర్చలేదు. కాని రైతుకు చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతోటే ఈనాడు 4 లక్షల 12 వేల రూపాయలు అక్కడ అసిస్టెంటు డైరెక్టర్, హార్టీకల్చర్‌ను రిలీజ్ చేయమని అడగడం జరిగింది ఆ ఎమౌంటు రిలీజ్ చేయడం జరిగింది త్వరలోనే రైతులకు డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది ఇంప్లిమెంటేషన్‌లో కూడా స్పెంటిస్టులను డిపార్టుమెంట్ ఆఫీసర్సును పంపించి రైతుల కొరకు చర్యలు తీసుకొంటామని మరొకసారి తెలియచేస్తున్నాను

శ్రీ వి. రాంభూపాల్‌రెడ్డి (గిద్దలూరు).- తెగులువల్ల కొబ్బరి చెట్లు చనిపోయే ప్రమాదం ఉంది. మంత్రిగారు శ్రీకాకుళం జిల్లాలోనే ఇస్తామని అంటున్నారు అన్ని జిల్లాల్లో కూడా ఇచ్చేదానికి షీలు వుందా లేదా? అనేది మీద్వారా మంత్రిగారి కోరుతున్నాను.

శ్రీ జి అమృత రామయ్య (ఇచ్ఛాపురం) - అధ్యక్షా, నా నియోజకవర్గంలో కొబ్బరి చెట్లకు తెగులు ఎక్కువగా ఉంది దానిని నివారించడానికి ఎటువంటి చర్య తీసుకొనే దానికి మీరు ఆర్డర్సు ఇచ్చారు 150/- రూపాయలు మీరు చెట్టుకు ఇస్తామని అంటున్నారు అది సరిపోవడం లేదు దానిని పెంచడానికి ఏమైనా చర్య తీసుకొంటారా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, చెడిపోయిన చెట్టుకు 150/- రూపాయలు ఇస్తామని ప్రకటించడం జరిగింది చెడిపోయిన చెట్టు నరికి తీసి వేయడానికే 150/- రూపాయలు సరిపోతుంది. అందువల్ల అదనంగా మళ్లీ కొబ్బరి చెట్టు వేసుకోడానికి రైతుకు డబ్బులు కేటాయిస్తుందా?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, కోకోనెట్ డీజనరేషన్ వల్ల గింద ఈనాడు 150/- రూపాయలు ఇచ్చే దానికి అవకాశం ఉంది ఏ జిల్లాలో అయినా డ్యామేజ్ అయితే బడ్జెటు లోపల చేయడానికి అవకాశం ఉంది అందుచేత తప్పకుండా ఎక్కడైనా ఉంటే, రిప్లెజెంటేషన్ స్కీం ఎగ్జామ్ చేసి అవసరమైన మేరకు సహాయం చేయడం జరుగుతుంది రైతులకు సూచనలు ఇవ్వడం జరుగుతుంది ఏ విధంగా ఇంప్లిమెంటు చేయాలన్న రైతులకు సీసార్టుమెంటు ద్వారా చేయూత నిస్తారు చెట్టుకు 150/- రూపాయలు సరిపోవడం లేదు. అదనంగా కావాలని అడుగుతున్నారు. చెట్టు తీసివేయడానికి 150/- రూపాయలు కాదని చెప్పి సవినయంగా తెలియచేస్తున్నాను. మొక్క వేసుకోడానికి ఎటువంటి లోటు వుండదని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను

శ్రీ చిక్కాల రామచంద్రరావు.- అధ్యక్షా, 1996లో తుఫాను వచ్చినప్పుడు కొబ్బరి చెట్టుకు 150/- రూపాయలు ఇచ్చారు వారు డ్యామేజ్ చెట్లకు కూడా ఇచ్చారు. కాని

గబ్బ మీదను ఇళ్ళ దగ్గర ఉన్న చెట్లకు ఇంతవరకు నష్టపరిహారం రైతులకు చెల్లించలేదు అది వెంటనే చెల్లిస్తారా, అని తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను

శ్రీ కె విద్యాధరరావు – అధ్యక్షా, ఈనాడు ప్లాంటుచెట్లే ఉన్నవాటికి కొంత వరకు టోకెన్ పేమెంట్స్ నోటిఫైడ్ అయిన దానికి 150/– రూపాయలు చెల్లించాము కొన్ని డ్యామేజ్ అయిన దానికి 50/– రూపాయలు చెల్లించాము గబ్బమీద ఇళ్ళదగ్గర పోయిన చెట్లకు దానికి మొన్న తూర్పుగోదావరి జిల్లాలో డి డి ఆర్ సి లో పర్సించడం జరిగింది 25 లక్షల కొబ్బరి మొక్కలు అక్కడ పెంచడం జరిగింది ఈ సీజన్‌లోనే అవి డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను

ప్రకటన.

ఎథిక్స్ కమిటీ ఏర్పాటు గురించి

Mr. Speaker:- I would like to inform the House that today the zero hour is allocated for seeking the suggestions ont he constution oif Ethics Committee, which is being proposed to constitute in our Legislature. I would further like to inform to the House that during the Presiding Officers' Conference held in 1997 at Shimla which was Chaired by Sri P.A. Sangma, the then Chairman of the Presiding Officers Association decided to constitute the Committee on Ethic in the respective Legislature Bodies to prevent the unwanted unparliamentary behaviour of the Members during the proceedings of the House and within the premises of the Assembly. I need suggestions from the House on the following terms.

(1) Constitution of the Committee like Membership and the terms of the Committee etc.

(2) What type of cases to be referred to the Ethics Committee.

(3) Whether the House has got power or the Speaker has got power to refer the matters to the Committee.

I request the Members, particularly, the Floor Leaders to give their suggestions on the matter.

ఎథిక్స్ కమిటీ ఏర్పాటు గురించి చర్చ

10.30 ఉ. | శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి – సర్, మీరు జీరో అవర్ ఇస్తారని అనుకున్నాము మా వద్ద చాలా ఇంపార్టెంట్ ఇస్యూ ఉన్నది

Mr. Speaker:- That is why I am placing it before the House. You can discuss it.

(Interruptions from Treasury Benches)

Don't disturb. I will give time to you also. Don't make any comments. You can express when the opportunity comes to you.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి – ఈ రోజు జీరో అవర్‌లో మాట్లాడటానికి మాకు చాలా ఇంపార్టెంట్ ఇస్యూ ఉన్నప్పటికీ జీరో అవర్ ఫీకే కావాలని మీరు అన్నప్పుడు మేము మాట్లాడకుండా గమ్మున కూర్చున్నాము అప్పటి పార్లమెంట్ స్పీకర్ సంగ్మా అధ్యక్షతన సిమ్లాలో జరిగిన కాన్ఫరెన్స్‌లో ఎథిక్స్ కమిటీ గురించి తీసుకున్న నిర్ణయాన్ని మీరు చెప్పటం జరిగింది ఎథిక్స్ కమిటీ వేయడం మంచిదే కాని ఎథిక్స్ కమిటీ గురించి మాట్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు లేచి వెళ్ళిపోవడం జరిగింది ఇది మాకు బాధ కలిగించింది. వారు వెళ్ళిపోవడం కొద్దిగా ఆశ్చర్యకరంగా ఉంది ఎథిక్స్ కమిటీకి కొన్ని సూచనలు చేయవలసిన అవసరం ఉంది దీనిని ధీర్ఘంగా చర్చించాలి

Mr. Speaker:- This is the decision in the Presiding Officers Conference. I wanted to take the opinion of the Members before the constitution of the Committee. That is why I am placing it before the House.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- కాంగ్రెస్ పార్టీలో 25 మంది శాసన సభ్యులం ఉన్నాము మేము ఏదైనా మాట్లాడేప్పుడు ముఖ్యమంత్రిగాని, లెజిస్లేటివ్ మినిస్టర్‌గాని కలుగచేసుకుని ఉన్న 25 మందిలో 10మంది లేరు 15 మందే ఉన్నారని రెచ్చగొట్టినట్లు మాట్లాడుతున్నారు. అది మంచి పద్ధతి కాదు ఫీరు మాకు అవకాశం కల్పించినప్పుడు ముఖ్యమంత్రిగారు, మంత్రులు రెచ్చగొట్టినట్లు, మాట్లాడితే ఎట్లా? ఎంతమంది ఉన్నారన్నది వేరే సంగతి ప్రజలే చెబుతారు 1994 ఎలక్షన్స్‌లో మేము 25 మందిమి ఎలక్ట్ అయ్యాము. 1999 ఎలక్షన్స్‌లో మీరు ఎంతమంది ఎలక్ట్ అవుతారో చూద్దాము ఆ ఎలక్షన్స్ 1998లో అవుతాయో, 1999 లోనే అవుతాయో కూడా చూద్దాము

(అంతరాయం)

Mr. Speaker:- Let him express his opinion.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – కొన్ని ఇంపార్టెంట్ ఇస్యూలు ఉంటాయి. వాటిమీద డిస్కషన్ జరుగుతున్నప్పుడు అక్కడికి వచ్చి అల్లరి చేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు ప్రజల సమస్యలు, ప్రజల బాధలు, ఇబ్బందులు మరియు హరిజనులు, గిరిజనులు, మైనారిటీలు, మున్సిపలైన జరుగుతున్న అత్యాచారాలు, అన్యాయాలు ఫీద్వారా

ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వారికి న్యాయం జరిగేటట్లు చూడటం ప్రతిపక్షంగా మా బాధ్యత 25 నుంది ఉన్నామా, ఎక్కువ నుంది ఉన్నామా అన్నది వేరే సంగతి ఇటువంటి ఇస్యూలు వచ్చినప్పుడు ప్రభుత్వం తరఫున సరైన జవాబు ఇవ్వకుండానే వారి స్టాండ్‌ను రెండు గంటల వరకు హోల్డాంగ్ చేసుకుంటూ ముఖ్యమంత్రిగారు జవాబు ఇవ్వగానే, దీనికి అనుబంధ ప్రశ్నలు అడగకముందే వాకౌట్‌ను అడ్వర్టైజ్ చేస్తున్నారు. దానివల్ల, మాకు ఇబ్బంది కలుగుతోంది దాని గురించి రెండవ రోజు కూడా మాట్లాడటం జరిగింది

Mr. Speaker:- In what way it is related to the subject? Let us follow the procedure. I have invited suggestions about the terms of reference of the proposed Committee.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - కొన్ని కొన్ని విషయాల్లో రూలింగ్ పార్టీ మంత్రి ముఖ్యమంత్రిగారు సరిగా ప్రవర్తిస్తే ఎథిక్స్ బాగుంటాయి ముఖ్యమంత్రిగారు బాబూఖాన్ రాజీనామా చేసిన రోజున ..

Mr. Speaker:- In what way it is related to the constitution of the Ethics Committee? Why do you go into the controversy? That is a different matter. Let us save the time. We have to discuss four subjects under Rule 304.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- సర్, మీవల్ల మాకు ఛీప్ ఇబ్బంది లేదు అధికారంలో ఉన్నవారి నుండి సరైన సమాధానం వస్తే బాగుంటుంది.

Mr. Speaker:- That is a different matter. You confine to the subject. This is a national and international level committee which we are going to introduce here You suggest as to what should be the terms of reference of the committee.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- ఏమైనా కోరేది ఏమంటే మీరు వేయబోయే ఎథిక్స్ కమిటీ నియమ కూడా పారదర్శకంగా ఉండేటట్లు చూడాలి

Mr. Speaker:- Yes, I told in my announcement about the behaviour during the proceedings of the Houe and within the premises of the Assembly. I am not concerned about the activities that take place outside the premises of the Assembly. This thinking has started not in India but at the international level.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి - బి జె.పి కి సపోర్ట్ చేసిన దానిమీద బాబూఖాన్ రాజీనామా చేస్తే ముఖ్యమంత్రిగారు కాంగ్రెస్‌పార్టీ మా ప్రధాన శత్రువంటూ మాట్లాడారు మేము

మాట్లాడాలంటే ఎమ్మెల్సీ చెప్పనీయటంలేదు మాకు మైక్ ఇవ్వటంలేదు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఎథిక్స్ కమిటీ వేయండి

Mr. Speaker:- That I cannot help. You are wasting the time of the House. I want to make it very clear that even in the international conference, the constitution of Ethics Committee has come up. Hence, the Presiding Officers Conference has decided that Ethics Committee should be constituted in every Legislature. In pursuance of that decision, I have decided to constitute this Committee. It is not a new invention. You are a Senior Member and Floor Leader. Please confine to the subject and give your suggestions..

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- మీరు కమిటీ వేయండి మీరు వేయవద్దని నేను చెప్పటం లేదు·

మిస్టర్ స్పీకర్ – మీ సజెషన్స్ చెప్పండి

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- నేను చెప్పేది ఏమంటే అధికారంలో ఉన్నవారు కూడా బాగుండి హౌస్‌ను ప్రశాంతంగా నడిపితే, అప్పుడే ఎథిక్స్ బాగుంటాయి· ముఖ్యమంత్రిగారు ఫ్లోర్‌లో చెప్పిన మాటలమీద నిలబడకపోతే ఎథిక్స్ ఉండవు ఇందుకొరకు అవసరమైన బరష్స్ అండ కండిషన్స్ పెట్టండి

మిస్టర్ స్పీకర్ – ఏయే బరష్స్ అండ్ కండిషన్స్ పెట్టాలో మీరు చెప్పండి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – నేను చెబుతుంటే అది కాదు ఇదని మీరు చెబుతున్నారు ముఖ్యమంత్రిగారు మొన్న ఎలక్షన్స్‌కు ముందు కాంగ్రెస్‌పార్టీ, బీ జె పిలను ఈక్వల్ డిస్టెన్స్‌లలో ఉంచుతామని అన్నారు చర్చ వచ్చినప్పుడు అటువంటి చర్చ జరపండి· వైస్రాయ్ హోటల్‌కు ఎమ్·ఎల్ ఎ లను తీసుకువోయి పెట్టారు వీటన్నింటిలో ఎథిక్స్‌కు సంబంధం ఉంది ఎథిక్స్ అందరికీ సంబంధించినవి వైస్రాయ్ హోటల్‌లో ఎమ్·ఎల్ ఎ లను పెట్టడం ఎథిక్సా? ఎథిక్స్ ఎక్కడ ఉన్నాయి సర్?

10 40 ఉ· | శ్రీ వంకా సత్యనారాయణ.– అధ్యక్ష మహాశయా

(Interruptions from Sri Gali Muddukrishnama Naidu)

Mr. Speaker:- What is this? You are not interested in the constitution of the Committee. Please take your seat.

Sri Gali Muddukrishnama Naidu:- We are more interested.

Mr. Speaker:- I have invited suggestions in regard to the terms of reference to the Committee. Please follow the procedure. If you are not interested you go out. The constitution

of this Committee is not for Muddukrishnama Naidu or for myself. It is for the better functioning of the Assembly. Why do you waste the time of the House.

Sri Gali Muddukrishnama Naidu:- The Chief Minister should have ethics and the Government should have ethics.

(Interruptions)

Mr. Speaker:- Then you have a right to refer it to the Committee on Privileges. I am leaving it to the House. If anybody is interested in giving suggestions on the formation of the Ethics Committee then they are welcome.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి - అధ్యక్ష, ప్రభుత్వం పాటిస్తున్న ఎథిక్స్ మాస్తుంటే నోట్లో వేలు పెట్టుకోవాలి

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్ష, హౌస్‌లో చెప్పిన విధంగా ప్రభుత్వం తమ మాట మీద నిలబడితే బాగుంటుంది. రెండు రూపాయలకు కిలో బియ్యం అని చెప్పారు. మద్య నిషేధం అమలుచేస్తామని చెప్పారు బీ జె పి కి దూరంగా ఉంటామని చెప్పారు.

Mr. Speaker: Why do you waste the time of the House? (Addressing Sri E. Pratap Reddy) If you are not interested then you don't speak. I am not compelling you.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- ముఖ్యమంత్రిగారిని పిలిపించండి వారిని మాట్లాడమనండి అప్పుడు మేము చెబుతాము

Mr. Speaker:- You are not serious about the issue.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి.- ప్రభుత్వం చేస్తున్న వాగ్దానాలు నిలబెట్టుకోకపోతే ఇంక ఎథిక్స్ ఎందుకు? ఇక్కడ ఒక పద్ధతి ప్రకారం నడమకోవాలి అలాగే బయట కూడా పద్ధతి ప్రకారం నడమకోవాలి. ఇంతకుముందు వైస్రాయ్ హోటల్‌లో ఎన్.టి.ఆర్ ను దించి వేశారు ఇప్పుడు బీ.జె పి కి సపోర్ట్ ఇవ్వమని చెప్పి ఇచ్చారు. ఇవన్నీ చేసినప్పుడు ఎథిక్స్ ఏముంటాయి? మీరు ఏ విధంగా కట్టుదిట్టం చేస్తారు? వీటిని కూడా ఎథిక్స్ కమిటి క్రిందకు తీసుకురావాలి

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్ష మహాశయా,

(అంతరాయం)

Mr. Speaker:- You are unable to understand as to what I have said.

శ్రీ వంకా సత్యనారాయణ – మన అసెంబ్లీ ప్రొసీడింగ్స్ అన్నీ కూడా సక్రమంగా జరగడానికి, అలాగే మనము ప్రజలకు బాధ్యత వహించడానికి ఎథిక్స్‌మీద ఒక కమిటీని వేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను ప్రజాసేకం అనేక ఆశలతో మనలను అసెంబ్లీకి పంపిస్తున్నారు వారి ఆశలను ఇక్కడ ప్రతిబింబించడానికి కూడా కొన్ని ఎథిక్స్ మనం పాటించవలసిన అవసరముంది డెమోక్రసీలో ప్రజల భావనను సక్రమంగా ఇక్కడ ప్రతిబింబించడానికి, సక్రమంగా ప్రవర్తించడానికి ఇది చాల ఎసెన్షియల్ లేకపోతే అది ప్రజాస్వామ్యానికి ప్రమాదమే ఉదాహరణకు ఒక సభ్యుడు లేచి నిలబడి మాట్లాడుతున్నప్పుడు ప్రొసీజర్ ప్రకారం నడుచుకోకుండా 10 మంది లేచి నిలబడి మాట్లాడుతూ అంతరాయం కలిగించడం ఎథిక్స్ క్రిందకు వస్తుంది అటువంటి వాటిని నివారించవలసిన అవసరముంది

(అంతరాయం)

Mr. Speaker:- Don't interrupt the proceedings of the House.

శ్రీ వంకా సత్యనారాయణ – ప్రభుత్వ పాలసీలో ఎం ఎల్ ఎ ల పాత్ర బయట సంబంధం లేదని అంటున్నారు. ఎలా ఉండదు? ఎం ఎల్ ఎ గా ఎన్నికై వచ్చిన తరువాత క్రమశిక్షణ పాటించాని బయట కూడా క్రమశిక్షణలో మెలగాలి ఉదాహరణకు ఎం ఎల్ ఎ సారా వ్యాపారం చేస్తున్నాడనుకోండి. ఇక ఎథిక్స్‌ఏమిటి? బ్లాక్ మార్కెట్ వ్యాపారం చేస్తున్నాడు అనుకోండి ఎం ఎల్ ఎ. ప్రవర్తనమీద ప్రజలకు అసహ్యం పుట్టుకుతుంది. కాబట్టి, బయట వారి ప్రవర్తనను కోడీకరించడానికి ఒక కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ప్రవేశపెట్టాలి. దానికొరకు ఒక కోడ్‌ను తయారు చేయడం అవసరం. దానిని అందరూ తూ చ తప్పకుండా పాటించాలి దాని ఆచరణకు అందరూ కట్టుబడి ఉండాలి అటువంటి ఎథిక్స్‌ను తయారు చేసుకుంటే బాగుంటుంది అటువంటి కమిటీ ఉండడం మన ప్రజాస్వామ్యానికి భవిష్యత్తులో ఎంతో అవసరమని విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ ఎన్. రాజసుందరెడ్డి.– అధ్యక్షా, తమరు ఉద్దేశించినట్లు అటువంటి ఎథిక్స్ కమిటీ ఉండడం అవసరమే. కేవలం సభ వరకే పరిమితమైతే బాగాలేదు బయట ప్రవర్తనకు కూడా పరిమితం కావాలి. కాసేన సభ్యుడిగా ఎన్నికైన తరువాత మన ప్రవర్తనను ప్రజలు గమనిస్తుంటారు దానివల్ల క్రమక్రమంగా సభ్యులన్నా అదేవిధంగా సభలన్నా ప్రజలకు గౌరవం తగ్గిపోతున్నదని చెప్పనవసరం లేదు నేను గత 28 ఏళ్ళుగా చూస్తున్నాను సభ యొక్క పిలుపుల పట్ల ఆ నాటికి, ఈ నాటికే చాల మార్పు కనబడుతున్నది. సభలో ప్రధానంగా ప్రజా సమస్యలు చర్చించాలి వాటిపై ప్రభుత్వం తగురీతిలో స్పందించి జవాబు చెప్పవలసిన పరిస్థితి ఉండాలి కానీ తప్పుకునే పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరించడం సబబు కాదు. వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు బయట మనం చేసే పనులలో కూడా కొంతైనా ప్రజలకు ఆదర్శంగా ఉండవలసిన అవసరముంది ఆ విధంగా ఉండగలిగినప్పుడే సభలన్నా ప్రజా ప్రతినిధులన్నా గౌరవం ఉంటుంది ప్రతి సంవత్సరం తమ ఆదాయం ప్రకటించే పద్ధతి ఉంటే ఇంకా ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని మా పార్టీ అభిప్రాయం. దానిని మేము ప్రధానంగా చెప్పదలచుకున్నాము. పోతే, కమిటీకి [illegible] ఒక ప్రవర్తనా నియమావళిని రూపొందించాలి ఈ నియమావళిని

లప్పినవారిమీద చర్య తీసుకోవలసివుంటుంది మనకు ఎన్నోరూల్స్ ఉన్నాయి కాని వాటిని పాటించలేకపోతున్నాము మనం బి ఎ·సి లో నిర్ణయాలు తీసుకుంటున్నాము· కాని మన పని మనము చేస్తున్నాము· కాబట్టి ఈ ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించే పద్ధతి ఉండాలి దానికోసం శాసనసభలో ఉన్న అన్ని పార్టీల సభ్యులతో కూడుకున్న కమిటీ ఉంటే ప్రయోజనకరంగా ఉంటుంది· ప్రతి పార్టీ లీడర్ లేకపోతే వారు కేటాయించిన సభ్యులు ఒకరు ఉండాలి అందరూ ఆ కమిటీ తీర్మానానికి కట్టుబడి ఉండే పద్ధతి మంచిది నియమావళికి అనుగుణంగా నడుచుకొని వారిని మందలించే పద్ధతి ఉండాలి కాబట్టి ఆలిండియా సభాపతుల సమావేశంలో తీసుకున్న నిర్ణయం ఎంతైనా సమంజసం దానివల్ల ప్రజల దృష్టిలో సభల విలువ, సభ్యుల విలువ పెరుగుతుంది సభ్యులను కించపరిచే పరిస్థితి ప్రభుత్వం వల్ల జరిగితే దానిమీద కూడ చర్య తీసుకునే పరిస్థితి ఉండాలి

10·50 ఉ· గతంలో చెప్పినవిధంగా అధికారులు సంబంధిత శాసనసభ్యులను పిలవకుండా నియోజకవర్గంలో ఎవరికి తోచిన పనులను వారే చేసుకుపోతున్నారు శాసన సభ్యులను పిలవకుండా కార్యక్రమాలను చేపట్టడం చాలా దురదృష్టకరమయిన విషయం· మీరు ఎథిక్స్ కమిటీలో నియమావళిని రూపొందించండి మేమంతా అందుకు బద్ధులమై వుంటాం· బాధ్యతాయుతంగా సభ్యులంతా ప్రవర్తిస్తారు ఈ సభలో అవసరమయినపుడు కోపతాపాలను ప్రదర్శించడానికి అవకాశం ఉంది దాన్ని మాటల్లో వ్యక్తపరచవచ్చు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి విన్నవించడాని భయపడవలసిన అవసరం లేదు అదే సందర్భంలో సభా గౌరవాన్ని కించపరిచేవిధంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని అభిప్రాయపడుతూ, ఎథిక్స్ కమిటీ ఏర్పాటుకు సంబంధించి సూచనలు యివ్వడానికి నాకు అవకాశం యిచ్చి నందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – అధ్యక్షా, సంగ్మాగారు లోక్‌సభ స్పీకర్‌గా వున్న సమయంలో ఆల్ ఇండియా లెవెల్‌లో మీరు హాజరైన ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర శాసనసభలకు సంబంధించి కూడా 'ఎథిక్స్ కమిటీ' లను ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం నిజంగా హర్షనీయం శాసనసభ్యులకు సంబంధించి నియమావళి రూపొందించడం ఎంతైనా అవసరం సభా మర్యాదను, గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపైద వున్నదనే విషయాన్ని మరవకూడదు కాబట్టి మనం యిక్కడ ఎంతో క్షమ శిక్షణతో వ్యవహరించాలి ఎవరికి యిష్టం వచ్చినట్లు వారు మాట్లాడడానికి వీలు లేదు· సభా నిబంధనలను ఉల్లంఘించే పద్ధతులను పూర్తిగా తొలగించాలంటే కఠినమయిన నిర్ణయాలు తీసుకోవడం ఎంతైనా అవసరం అందుకు అందరు సభ్యులు కూడా కట్టుబడి వుండవలసిన అవసరం ఉంది రాజకీయ పార్టీలు ఏ విధంగాన్నైతే కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను ఏర్పాటు చేసుకున్నాయో, అదేవిధంగా మన అసెంబ్లీలో కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను ఏర్పాటు చేసుకొని, ఆ నియమావళిని తూ·చ· తప్పకుండా పాటించవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నది మనమీద ఎంతో విశ్వాసాన్ని వుంచి, ప్రతినిధులుగా ఎన్నుకొని, సేవా భావంతో, అంకిత భావంతో పనిచేసి తమ సమస్యలను ప్రభుత్వానికి నివేదించి పరిష్కార మార్గాలను కనుగొంటారని ప్రజలు మనలనుండి ఆశిస్తున్నారు· అయితే మనమీద ప్రజలకు విశ్వాసం రానురాను సన్నగిల్లుతోంది ప్రజా నాయకుల పట్ల గౌరవమర్యాదలు లేకుండా దుమ్మెత్తి పోయడానికి వారు ప్రయత్నిస్తున్నారు మన ప్రవర్తన సక్రమంగా వుండి, నియమావళికి

కట్టుబడి వుండి ఏదయినా ప్రజలకు చేసినపుడు మాత్రమే వారు మనలను విశ్వసించడానికి అవకాశం ఉంది· కాని అసెంబ్లీకి వచ్చిన తర్వాత వృధాగా కాలయాపన చేయడం, ప్రజా సమస్యలపై చర్చించకుండా సభా సమయాన్ని వృధా చేయడం, సభలో తీసుకున్న నిర్ణయాలను, హామీలను ప్రభుత్వ యంత్రాంగం అమలుచేయకపోవడం, ప్రభుత్వం సక్రమంగా పనిచేయడానికి మేము సూచనలు యిచ్చినప్పటికీ వాటిని కన్సిడర్ చేయకుండా 'ఎవరికి వారు యమునా తీరు' అన్న చందంగా వ్యవహరిస్తున్నారు దానివల్ల ప్రజా సమస్యలను చర్చించి వాటికి పరిష్కార మార్గాలను కనుగొనడానికి అవకాశం లేకుండా పోతోంది· మన రాష్ట్రాభివృద్ధి లేక దేశాభివృద్ధి జరగాలంటే మనమంతా క్రమశిక్షణతో వ్యవహరించాలి సర్పంచుల దగ్గర నుంచి ఎం·పి లదాకా అందరూ సక్రమంగా క్రమ శిక్షణతో వ్యవహరించినపుడే అభివృద్ధి సాధ్యమవుతుంది అసెంబ్లీలో నియమావళి ప్రకారం నడుచుకున్న విధంగానే బయట కూడా మన ప్రవర్తన అదేవిధంగా వుండాలి వీల్చెనంత వరకు ప్రజాసమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలి మనమందరమూ ఆ విధంగా క్రమశిక్షణ పాటిస్తేనే ప్రజల నుంచి గౌరవం లభిస్తుంది

శాసనసభా సమావేశాలు జరుగుతున్న సమయంలో సభ్యులు పోడియం వద్దకు వెళ్ళి కేకలు వేయడం లేకపోతే ఒక సభ్యుడు మాట్లాడుతున్నపుడు మరొక సభ్యుడు లేచి అంతరాయం కలిగించడం, కేకలు వేయడం నిజంగా ఎంతో బాధాకరమయిన విషయం సభలో ప్రతిపక్ష సభ్యులకు గౌరవం ఇవ్వాలి· అదేవిధంగా అధికార పక్ష సభ్యులు కాని, లేకపోతే మంత్రులు గాని మాట్లాడుతున్నపుడు అంతరాయం కలిగించకుండా సావధానంగా వారు చెప్పేది వినాలి· ఆ విధంగా చేస్తే సభా గౌరవం యినుమడిస్తుంది· కాని కొన్ని సందర్భాలలో కొంతమంది సభ్యులు వ్యక్తిగత భూషణలకు దిగి సభా సమయాన్ని వృధా చేస్తే కాలయాపన చేయడం మంచి పద్ధతి కాదని నేను అనుకుంటున్నాను· ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి వారికి న్యాయం చేయ వలసిన బాధ్యత మనపైన ఉన్నది అదేవిధంగా యంత్రాంగం కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకు సక్రమంగా పనిచేయాలి· కాని ఈనాడు ప్రభుత్వ యంత్రాంగం మీరు ఆదేశాలు యిచ్చినప్పటికీ వాటిని అమలు చేయకుండా వారి యిష్టానుసారంగా చేస్తున్నారు సభలో హామీలు యిచ్చినప్పటికీ వాటిని షెడ్యూల్ టైములో యింప్లిమెంట్ చేయని పరిస్థితి ఉంది·

అధ్యక్షా, నేను మూడుపర్యాయాలు ఈ సభకు ఎన్నికయ్యాను· ప్రజా సమస్యలను ఎన్నిందినో ఈ సభలో చర్చకు తీసుకొనివచ్చినా ఒక్కటి కూడా కార్యరూపం దాల్చలేదు ఇది చాలా బాధాకరమయిన విషయం· ఒక నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించి గాని, లేకపోతే ఏదయినా సిటీ లేక రాష్ట్రాభివృద్ధికి సంబంధించి మేము సూచనలు యిస్తున్నప్పటికీ ఆ మేరకు ప్రభుత్వం హామీలు యిస్తున్నప్పటికీ, వాటిని ఎవ్వరూ పటిష్టంచుకోకపోవడం వల్ల ప్రజలు భ్రమనుకుంటున్నారంటే, వీళ్ళంతా వెళ్ళి అసెంబ్లీలో కూర్చోవడానికి, ప్రెస్‌ల ద్వారా, టీ·వి·లద్వారా కనిపించడానికి మాత్రమే వున్నారనే అపోహ వారిలో చోటుచేసుకున్నది ఆ అపోహను మనం తొలగించాలి ఏదయినా ఒక విషయం గురించి యిక్కడ చర్చిస్తున్నామంటే దానికి సంబంధించిన పరిష్కారం కోసం ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేయాలి· ఆ విధంగా జరగకపోవడం వల్ల ప్రజలు శాసనసభ్యులను అసహ్యించుకుంటున్నారు· ఇది ఎంతవరకు దిగజారిందంటే, నూటికి 90 శాతం మంది ప్రజలు ఎం·ఎల్·ఏ·లన్నా,

ఎం పీ లన్నా లేకపోతే మంత్రిగారన్నా, చివరికి ప్రధానమంత్రిన్నా అనవచ్చుకునే పరిస్థితి ఈనాడు ఏర్పడింది. అయితే ప్రజాస్వామ్యంలో ఆ విధంగా ఉండడానికి వీలులేదు

ఈ రోజు ఎందుకు ఆ పరిస్థితి భగ్నమయింది. ఏ విధంగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆలోచించి, సద్భావంతో, చిత్తశుద్ధితో మన వేసిన ప్రశ్నలు మనల్ని నమ్ముతారు ఎంతోమంది మేధావులు, పండితులు, విద్యావేత్తలున్నప్పటికీ అంకిత భావంతో పని చేస్తారనే నమ్మకంతో మనల్ని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నారు కాబట్టి వారి నమ్మకాన్ని విశ్వాసాన్ని పెమ్మ చేయకుండా ప్రజాభివృద్ధికోసం ఇక్కడ పనిచేయడానికి మన అసెంబ్లీలో కూడా 'ఎథిక్స్ కమిటీ' ను ఏర్పాటు చేయడానికి మీరు తీసుకున్న నిర్ణయాన్ని నేను అభినందిస్తున్నాను. ఈ కమిటీ మనకు అవసరం కమిటీలో రూపొందించబోయే నీయమావళిని అందరం తప్పకుండా పాటించవలసిన బాధ్యత ఉంది. కాబట్టి వీటి ఏర్పాటు అందుకు సహకరిస్తాడని ఆశిస్తూ నెలవు తీసుకుంటున్నాను

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట):- స్వతంత్ర్యం వచ్చి యాభై సంవత్సరాలు అయివోయింది దేశాభివృద్ధి తగినంతగా లేదనే చెప్పాలి. ఈ రోజు మన అసెంబ్లీలో 'ఎథిక్స్ కమిటీ'ను ఏర్పాటు చేయడానికి మీరు తీసుకున్న నిర్ణయాన్ని మేము వెల్కం చేస్తున్నాము అసెంబ్లీ సమావేశాలప్పుడు ప్రజా ప్రాధాన్యత గల విషయాలను చర్చించడానికి అవకాశం లేకుండా, ప్రశ్నోత్తరాల పలితాలో లేదా యితర పార్టీలవల్ల గాని సభా సమయం వృధా అవుతోంది రాంగ్‌గా క్వశ్చన్స్ ఇయిడ్ చేయడం, అదేవిధంగా అధికార పక్షంనుంచి రాంగ్‌గా రిప్లయి రావడం మొదల్నగు విషయాలతో సభా సమయం వృధా అవుతుంది. సభలో ఏయే అంశాలను చర్చించాలో నిర్ణయించడానికి బీ.ఏ సీ. కమిటీ ఉంది, అదేవిధంగా షాలిటీకు సర్వీస్ కూడా కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఏర్పాటు చేసుకున్నాయి అసెంబ్లీలో సభ్యుల ప్రవర్తనకు సంబంధించి 'ఎథిక్స్ కమిటీ'ను ఏర్పాటు చేయడాన్ని నేను అభినందిస్తున్నాను. కమిటీని ఏర్పాటు చేసి, దానియొక్క ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్టివ్స్‌ను స్పష్టంగా రూపొందించినట్లయితే ఈ అసెంబ్లీ హౌస్ గౌరవాన్ని కాపాడడానికి అవకాశం ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను

Sri Asaduddin Owaisi(Charminar):- Hon'ble Speaker Sir, you have asked us to give our opinion on the constitution of the Committee on Ethics and you have also asked us to suggest the terms of reference to the Committee.

Sir, I am very sorry to say that sometimes the unparliamentary language has been used in this House. And we are told to keep quiet since some Members are accustomed to use such a language. The usage of unparliamentary language should be controlled. Similarly, the behaviour like coming to the podium, smashing the glass on your table and throwing the

files are totally uncalled for. Further, I would like to state that many a time many Members are pointing fingers to the Chair which should not happen.

The most important fact is that before the adjournment of the House if the Hon'ble Chief Minister or some Minister gives ther replies, the Members are not allowed to ask for any clarification.

11·00 ఉ· The Chair is forced to adjourn the House and the reasons is that time is fixed. I am not complaining about the Chair. This thing should be looked into by the Ethics Committee. Whenever an opposition leader stands up and opposes the policies of Government there should be a toleration within the ruling party. But, we see that toleration is not there for them. They think that for anything which is being opposed there is some mala fide intention or vested interest. We are in opposition and we offer constructive opposition. I do not have any malafide intention. I think that no amount of rules or code of conduct helps this House in this situation. The important thing is Members including myself have no change within ourselves. We are here to uphold the democracy and its principles. If we maintain and uphold then we do not need this Ethics Committee. We are forced to form Ethics Committee to look into all the matters. We are here to help yoiu and if you think in your wisdom to form Ethics Committee, I am sure, we welcome it so that the decorum of the House is maintained.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి(పాతపట్నం).– అధ్యక్షా, తమరు ఈ రోజు ఎథిక్స్ కమిటీ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు, దీనిమీద మీకున్న సిన్సియారిటీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను· పార్లమెంటరీ వ్యవస్థ కానీ, శాసనసభ వ్యవస్థ కాని ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేసుకోవటం జరిగింది· లక్షలాదిమందికి ప్రతినిధులుగా శాసనసభలో కాని, పార్లమెంటులో కాని అడుగుపెట్టి, వారి వినువలను, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి దీనిమీద స్పందించడానికి, అనుకూలంగా, హుందాగా, గౌరవంగా ఏర్పాటు చేసుకున్న శాసనసభ మరియు పార్లమెంటు కాని రాను రాను వాటి విలువలను క్రోల్పోయిందని తప్పకుండా ఒప్పుకోవలసిన అవసరం ఉంది కేవలం వ్యక్తిగత విషయాలకు ప్రాధాన్యత ఇచ్చి, శాసనసభ సమావేశాలలో దానిమీద గంటలు గంటలు ప్రజాసమయాన్ని దుర్వినియోగం చేసుకుని, వ్యక్తిగత కక్షలతో, పరస్పర నిందారోపణలు చేసుకోవడం చాలా దురదృష్టకరం· ఇటువంటి వాటిని తీసివేసి, ఇటువంటి ప్రవర్తన ఉన్న వారిమీద కఠినచర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది·

అదేవిధంగా ప్రభుత్వానికి సంబంధించిన మంత్రులకు, శాసనసభ్యులకు కానీ ప్రతిపక్ష సభ్యులే నిజమైన మిత్రులని గుర్తించాలి ఎందుకంటే ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, మీకు సరైన సలహా ఇచ్చి మంచి బాటలో నడవాలని హితవు చెప్పే ప్రతిపక్షసభ్యులు ఒక్కొక్కసారి కఠినంగా మాట్లాడవచ్చు దీనిమీద ఇమ్మేడియట్‌గా యాక్షన్ తీసుకోవాలని, ప్రతిపక్ష సభ్యులు విజ్ఞప్తి చేసే విషయాన్ని పాలకపక్ష సభ్యులు ప్రతిఘటించడం జరుగుతున్నది అదే విధంగా అరుపులు, కేకలతో వ్యక్తిగత విమర్శకు దిగి మహిళా శాసనసభ్యులు అనే గౌరవం కూడా లేకుండా ప్రవర్తించడం జరుగుతోంది దీనిని కూడా మార్చవలసిన అవసరం ఉంది అంతేకాకుండా ఏ సమయానికి కేటాయించిన దానిని ఆ సమయానికి రూల్ ప్రకారంగా జరగడానికి ప్రతిపక్ష సభ్యులు, పాలకపక్ష సభ్యులు తప్పనిసరిగా అనుసరించాలి శాసనసభ్యులు ప్రజాభిమానంతో వారి ఓట్లతో గెలుస్తూ వ్యక్తిగత విషయాలమీద కూడా తప్పనిసరిగా కొంత ప్రభావం ఉంటుంది శాసన సభ్యుల మీద ఆరోపణలు వచ్చినప్పుడు ప్రభుత్వం దానికి సంబంధించి వెంటనే చర్య తీసుకుంటే బాగుంటుంది ప్రజలు కూడా సంతోషిస్తారు అనేకమంది శాసన సభ్యులకు అక్రమ మద్యం వ్యాపారంలో ఇన్‌వాల్వ్‌మెంటు ఉందనే విషయం వచ్చినప్పుడు ప్రభుత్వం ఇంత వరకు స్పందించడం జరగలేదు దీనిమీద ప్రజలలో అనేక అపోహలున్నాయి కాబట్టి దానికి సంబంధించిన రిపోర్టును శాసనసభలో బయటపెట్టాలి అధికార పార్టీ శాసనసభ్యులతో పాటు, ప్రతిపక్ష శాసనసభ్యులకు కూడా ప్రభుత్వం తగిన విధంగా గుర్తింపు ఇవ్వవలసిన అవసరం ఉంది ఉదాహరణకు ఒక ఎమ్ ఎల్·ఎ కు అతని శాసనసభ నియోజకవర్గంలో 500 ఇళ్లు కేటాయించడం జరుగుతుంది అదే ప్రభుత్వంలో ఉన్న మంత్రిగారు ఉంటే వారికి వెయ్యి ఇళ్లు కేటాయించడం మరియు ముఖ్యమంత్రిగారి కోటా నుంచి, అక్కడ మంత్రులు లేకపోయినా, అధికార పార్టీకి చెందిన వారికి మరొక 500 ఇళ్లు కేటాయించడం జరుగుతోంది ఈ విధంగా అధికారపార్టీకి చెందిన వారే చేస్తున్నారని, మిగిలిన శాసన సభ్యులు ఏమి చేయడం లేదనే ప్రజలలో దుష్ప్రచారం చేస్తూ ఉండడంవల్ల శాసనసభ్యులకు అగౌరవం జరుగుతోంది దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, దీనికి సరైన న్యాయం చేయవలసిన అవసరం ఉంది· శాసనసభ మర్యాదను అతిక్రమించకుండా, పోడియం దగ్గరకు వెళ్లడం, మైకులు విరగ్గొట్టడం, అసభ్యమైన అన్ పార్లమెంటరీ లాంగ్వేజీని ఉపయోగించి పరస్పర దూషణలకు దిగడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నాము ఈ రూల్సును పాటించడానికి మేము సిద్ధంగా ఉన్నాము· విషయ తీవ్రతను బట్టి అడ్జస్ట్‌మెంటు మోషన్ వచ్చినప్పుడు తమరు అత్యవసరమైన దానికి ఆ రోజే అవకాశాన్ని ఇవ్వాలి లేకపోతే అనేక మంది ఎస్కేప్ అయ్యే అవకాశాలుంటాయి· విషయ తీవ్రతను బట్టి ప్రతిపక్ష సభ్యులు లేవదీసిన అంశాలమీద, ఆ రోజే చర్చకు అవకాశం ఇస్తే గొడవలు రాకుండా, అందరూ సహకరించుకోడానికి అవకాశం ఉంటుంది

Sri R. Chandrasekhar Reddy:- Mr. Speaker, Sir. I welcome the proposal of the constitution of this Ethics Committee. ఈ రోజు దినపత్రికలలో సుప్రీంకోర్టు కొన్ని అంశాల పట్ల కొన్ని విషయాలు చెప్పారు అవి సభా హక్కులు ఎలా ఉంటాయి సభ్యులకు ఉండే బాధ్యతలు, విధులు, సభలో ప్రవర్తించే తీరు· వారికి వచ్చే షెల్టరు మీద సుప్రీంకోర్టు చాలా డీటెయిల్డ్‌గా చెప్పింది

నా విజ్ఞప్తి ఏమిటంటే, సభా హక్కులు ఒకవైపు, సభాగౌరవం ఒకవైపు· సభా గౌరవానికి సంబంధించి The Speaker is the true reflection of the House. He symbolises the House. సభాపతికి సంబంధించినంతవరకు మన హౌస్‌లో ఇటీవల కొన్ని సంఘటనలు చూశాము· సభ్యులు అయితే ప్రివిలేజెస్ కమిటీకి వెళతాము· సభాపతికి సంబంధించినంతవరకు అందరి బాధ్యత రాజకీయాలకు అతీతంగా, సభ్యుల మనోభావాలకు అతీతంగా, సభ హుందాతనాన్ని గౌరవాన్ని కాపాడడానికి ఉద్దేశించిన కొన్ని చర్యలు ఈ ఎథిక్స్ కమిటీ ద్వారా వెలువేరుతాయనే నమ్మకం నాకు ఉంది· సభాపతి పట్ల సభ్యులు ప్రవర్తించే శైలి పట్ల, బయట కూడా విశ్లేషణ చేయడం ఎంతవరకు సమంజసమనేది ఈ సందర్భంగా అలోచించవలసిన అవసరం ఉంది· హుందాతనం విషయానికి వచ్చినప్పుడు కొందరి ప్రవర్తన కొన్ని సందర్భాలలో, కొన్ని రకాలుగా ఉంటుంది· మాట్లాడేతీరులో కూడా అర్థాలు మారుతూ ఉంటాయి· ఇక్కడ మాట్లాడేటప్పుడు - చాలా సందర్భాలలో ఎమోషనల్‌గా మాట్లాడినా, సభ అయిపోయిన తరువాత మరల హౌస్‌లో కలుసుకుంటాము· కాని బయటకు వార్తా ఛానెళ్ళ ఎట్మాస్ఫియర్స్ పంపిస్తున్నాము దాని విషయంలో కొంత రిస్ట్రెయిన్ కావలసిన అవసరం ఉంది· ఎవరికి వారు సెల్ఫ్ రిస్ట్రెయిన్ పెట్టుకోవలసిన అవసరం ఉంది· మరొక ప్రధానమైన ఇన్సిడెంట్ ఇటీవల శాసనసభలో చూశాము మొట్టమొదటిసారిగా గవర్నరుగారు శాసనసభకు వస్తే జరిగిన సంఘటనలు, వ్యక్తిగత విషయాలు కాకుండా, ఆ సంఘటన పట్ల మనం స్పందించవలసిన అవసరం ఉంది· గవర్నరుగారు మొట్టమొదటిసారిగా శాసనసభకు వచ్చినపుడు జరిగిన సంఘటనకు, ఆ రోజు సీనియర్ మెంబర్ యతిరాజారావుగారు రూల్ 53 క్రింద పెట్టారు· అయితే దానిలో వ్యక్తులను కించపరచాలని కాకుండా, కనీసం ఈ చర్చ ద్వారా అయినా అటువంటి వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాలి, రాబోయే రోజులలో మార్గదర్శకంగా ఉండేందుకు తమరి అధీనంలో, తమరి పర్యవేక్షణలో, ఒక మంచి చట్టం కాని మంచి రూల్సును కాని ఫ్రేమ్ చేసుకోగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నాను· మూడవ ప్రధానమైన వ్యక్తి లీడర్ ఆఫ్ ది హౌస్· లీడర్ ఆఫ్ది హౌస్ అనేది రాజకీయ పార్టీల పరంగా చూడకుండా, హౌస్‌కు సంబంధించినంత వరకు గౌరవం ఇవ్వవలసిన అవసరం ఉంది· లోక్‌సభ కార్యక్రమాలను టీ వి లలో చూస్తున్నాము మేము అటెండ్ చేశాము కూడా· స్పీకర్‌గారు కొన్ని సందర్భాలలో, హౌస్ కంట్రోల్ కాకపోతే, స్పీకర్ సిలబడితే అందరు సభ్యులు కూర్చోవాలి

11·10 ఉ· లీడర్ ఆఫ్ ది హౌస్ లెగ్స్‌షీప వుంటే విధిగా అందరూ కూర్చోవాలి· కాని ఇక్కడ పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది లీడర్ ఆఫ్ ది హౌస్‌ను కూడా కూర్చోమని చెప్పే పరిస్థితి మనం చూస్తున్నాం ఇలాంటి పరిస్థితి వల్ల బయట రాంగ్ మెసేజ్ పోతోంది· మనకు వ్యక్తిగతంగా ఇష్టంవున్నా లేకపోయినా లీడర్ ఆఫ్ ది హౌస్‌కు ఆ గౌరవం ఇవ్వవలసిన అవసరం ఉంది· ఇవన్నీ ఎథిక్స్ కమిటీ పరిధిలోకి తీసుకురావలసిన అవసరం ఉంది ప్రివిలేజ్ కమిటీ వేరు· సభ్యుల హక్కులకు భంగం కలిగించే విషయాలు ప్రివిలేజ్ కమిటీకి పోతున్నాయి కాని కలెక్టివ్‌గా మనకు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వకపోతే, సభ హుందాతనానికి భంగం కలిగితే – అలాంటి సమస్య గురించి మాత్రం ఒక కమిటీ లేదు· అందువల్ల ఈవేళ మీరు మంచి ఆలోచన చేసి ఎథిక్స్ కమిటీని ఏర్పాటుచేస్తున్నారు, We wholeheartedly welcome the proposal. అదే

విధంగా సుప్రీంకోర్టు గాని, హైకోర్టు గానీ కొన్ని సందర్భాలలో మన పనితీరు పట్ల, శాసనసభ్యుల వ్యవహారాలపట్ల అప్పుడప్పుడూ కామెంట్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి హౌజ్ కమిటీని కూడా కోర్టు ఆపివేసిన సందర్భాలు ఉన్నాయి· ఫలానా కమిటీ విచారణ చేయకూడదు అని ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి· అలాంటప్పుడు హౌజ్ యున్నెటెడ్ వుండవలసిన అవసరం ఉంది· అలాకాక డివైడెడ్ హౌజ్‌లో – మనందరం కలిసి ఒక ఏకగ్రీవ అభిప్రాయాన్ని బయటకు చెప్పలేని పరిస్థితులలో ఒకరి వీధులలో ఒకరు, ఒకరి హక్కులలో ఒకరు ఇంటర్‌ఫియర్ అయ్యే అవకాశం కూడా ఉందో అందువల్ల అనుభవజ్ఞులైన సీనియర్స్‌తో తాము ఎథిక్స్ కమిటీని ఏర్పాటుచేయవలసిన అవసరం ఉంది ఈ కమిటీ తీర్పులను బయట ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో పెట్టకుండా చూడవలసిన అవసరం ఉందని కూడా నేను కోరుతున్నాను· ఇక గతంలో స్పీకర్‌గారి చాంబర్ వద్ద రెడ్‌లైన్‌ను ఏర్పాటు చేశారు దానిని డేంజర్ లైన్ అని కాకుండా, ఇంకెవరినో ఇబ్బంది పెట్టాలని కాకుండా మనంతట మనము కట్టుదిట్టం చేయాలని దానిని ఏర్పాటు చేసుకొన్నాం అయితే అది బాగా లేదని కొందరు కోరితే తమరు తీసివేశారు అయితే రెడ్ లైన్ అనేది లేకపోయినా ఎట్‌లీస్ట్ ఇమాజినరీగా ఒక రేఖ వుండి, సభ్యులు నిరసనను తెలియజేయడానికి గానీ, వ్యతిరేకతను తెలియజేయడానికి గానీ అక్కడివరకే వెడితే బాగుంటుంది కాని ఇప్పటి పరిస్థితి ఎట్లా వుందంటే మీ టేబుల్ మీదికి వచ్చేస్తున్నాం వేల్తే అక్కడినుంచే రెండవ స్పీకర్‌గా మాట్లాడుతున్నాం కొంతమంది కింద ఎంత సేపు ఉంటున్నారో పైన కూడా అంతసేపు ఉంటున్నారు కాబట్టి ఇలాంటివాటినన్నింటినీ ఎథిక్స్ కమిటీ పరిధిలోకి తేనుకురావలసిన అవసరం ఉంది· చాలా సందర్భాలలో ఇటు మాట్లాడుతుంటే ఒకవైపు నుంచి కామెంట్ వస్తోంది· ఇది కరెక్ట్ పద్ధతి కాదు· ఈ శాసనసభలో చేసే ప్రతి చేష్టకూ మనకు షెల్టర్ ప్రొటక్షన్ ఉంది అయితే మనమంతా సభా గౌరవాన్ని కాపాడవలసిన అవసరం ఉంది· ఈ శాసనసభలో చాలామంది మహానుభావులు – పుచ్చలపల్లి సుందరయ్యగారి లాంటివారు· తరిమెల నాగిరెడ్డిలాంటి వారు – పెద్ద పెద్దవారు ఉండేవారు అందువల్ల ఈ సభలో ఉండడం ఎంతో గొప్ప అని మేము అనుకొంటున్నాం పూర్వజన్మలో పుణ్యం చెసుకోబట్టే ఇప్పుడు ఈ సభలో వుండే అదృష్టం వచ్చిందని భావిస్తున్నాం· అందువల్ల ఇక్కడ ఉన్నది ఎన్నిరోజులైనా ఇక్కడ గౌరవంగా, హుందాగా ఉండాలి· ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సభ్యుడిగా ఉండడం జీవిత కాలంలో ఒక అదృష్టంగా భావించవలసిన సంఘటన· అందువల్ల మనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా సభా గౌరవానికి భంగం కలిగే రీతిలో ఎవరు ప్రవర్తించినా ఎథిక్స్ కమిటీ సజెస్టివ్‌గానో, రికమండేటరీగానో సూచనలు చేయడం కాకుండా అక్కడికక్కడే రిప్రిమండ్ చేసే అధికారంగాని, పనిష్ చేసే అధికారంగానీ ఎథిక్స్ కమిటీకి కల్పించవలసిన అవసరం ఉంది అదేవిధంగా ఎథిక్స్ కమిటీ తీర్పును బయట ప్రశ్నించే అధికారం, హక్కు లేకుండా మీరు యునానిమస్‌గా ఒక డెసిషన్‌ను తీసుకొని కమిటీని కానిస్టిట్యూట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను థాంక్యూ సర్·

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the debate is slightly getting derailed. I would like to submit this. Lastly, the debate will get derailed.

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – అధ్యక్షా, ఒక పాయింట్ మర్చిపోయాను· ఈ కమిటీని ఒక కోర్టులాగా ఏర్పాటుచేసి ఒక జడ్జిని ఏర్పాటుచేసి రూల్స్‌కు విరుద్ధంగా గౌరవ సభ్యులు పవర్ఫుల్‌గా వినిపించినప్పుడు ఎప్పటికప్పుడు విచారణ జరిపి చర్య తీసుకొనే ఏర్పాటుచేస్తే శాసనసభ సక్రమంగా జరగడానికి అవకాశం ఉంది అదేవిధంగా అనేకమంది ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై ఇక్కడికి వచ్చి శాసనసభకు అనేక రోజులపాటు హాజరుకాని పరిస్థితి కూడా ఉంది ఈ విషయాన్ని గురించి కూడా మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది

Mr. Speaker:- I have to clarify. I am the person who has to clarify.

శ్రీ వంకా సత్యనారాయణ – ఎథిక్స్ అనేదానిని డివైన్ చేస్తే బాగుంటుంది ·

మిస్టర్ స్పీకర్:- మీరే డివైన్ చేయాలి నేను చేస్తే ఎట్లా కుదురుతుంది?

డాక్టర్ వి వి రంగారావు(హనుమకొండ):- అధ్యక్షా, జాతీయ, అంతర్జాతీయ సభాధ్యక్షుల సమావేశం తరువాత, అందులో పాల్గొన్న మీరు మన అసెంబ్లీలో కూడా ఎథిక్స్ కమిటీని ఏర్పాటుచేయాలని నిర్ణయం చేయడం చాలా సముచితంగా వుందని భావిస్తున్నాను మీరు ఏర్పాటుచేయబోయే ఈ ఎథిక్స్ కమిటీ పరిధి వీలైనంత విస్తృతంగా ఉంటే బాగుంటుంది· "యత్రతా చరతి శ్రేష్ఠం తత్రదేవే ఇతరోజన." అన్నారు అంటే ప్రముఖ స్థానాలలో వున్నవారు ఏ విధంగా ప్రవర్తిస్తారో దానిని ఆదర్శంగా తీసుకొని మామూలు ప్రజానీకం ఆచరించడానికి ప్రయత్నం చేస్తారు· అందువల్ల ఈ ఎథిక్స్ కమిటీ అనేది ఊరికే అసెంబ్లీ సమావేశాలలో జరిగే చర్చలకో లేదా ప్రవర్తనా నియమావళికో సంబంధించి మాత్రమే కాకుండా విస్తృత పరిధిలో ఉండాలి· ఎందుకంటే అప్పుడప్పుడు ప్రతిష్ఠంభనలు ఏర్పడుతున్నాయి· అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన రూలింగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిష్ఠంభన ఏర్పడే అవకాశాలు ఉన్నాయి ప్రభుత్వానికి, అసెంబ్లీకి మధ్య ప్రతిష్ఠంభన ఏర్పడే అవకాశాలు ఉన్నాయి అందువల్ల ఈ ప్రతిష్ఠంభన ఏర్పడినప్పుడు దానికి పరిష్కార మార్గాన్ని సూచించేటంతటి విస్తృత పరిధిలో ఈ కమిటీ పనిచేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను· అసెంబ్లీ సమావేశాలలో పాల్గొనే అసెంబ్లీ మెంబర్‌యొక్క నిర్ణయాలు లేక ఆలోచనలు లేక ఓటింగ్ సరళి – దీనిపట్ల చాలా స్పష్టంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 105(ఎ) మరియు (బి) లో పరిధులు నిర్ణయించబడ్డాయి ఈ పరిధిలో మనం పని చేస్తున్నప్పటికీ అసెంబ్లీలో చర్చలు జరుగుతున్నప్పుడు ఫలానా విషయం కోర్టు పరిధిలో వుంది కాబట్టి మనం చర్చించకూడదు అని, మనం కొన్ని సభా సాంప్రదాయాలను తప్పకుండా పాటించాలి అని చాలా ఉన్నత భావాలతో, ఉన్నతమైన ఆశయాలతో, ఉన్నత లక్ష్యాలతో చర్చను అనుమతించకుండా దాటవేస్తున్నాం· కాని కోర్టుల విషయానికి వస్తే అసెంబ్లీలో గాని, పార్లమెంటులోగాని జరిగిన్న విషయాలమీద చర్చించడమే కాకుండా నిర్ణయాలు తీసుకొని తీర్పులు ఇచ్చే స్థాయికి వచ్చి ఫలానా హౌజ్ కమిటీ సరిగా పనిచేయడం లేదు· స్పీకర్‌గారు ఇచ్చిన ఫలానా రూలింగ్ తప్పు అనో చెప్పి అప్పుడప్పుడూ పరిధులను అతిక్రమిస్తున్నాయనే నేను భావిస్తున్నాను· అందువల్ల It is the responsibility of these three pillers of democracy-judiciary, executive and

Legislature to protect each other's independence and respect each other's limitations. ఆ పరిధులను అతిక్రమించకుండా వాటిని కాపాడి గౌరవించవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను· అసెంబ్లీలో కొన్నిసార్లు – అది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీనా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీనా, మధ్యప్రదేశ్ అసెంబ్లీనా లేక బీహార్ అసెంబ్లీనా అన్నది తెలియదు కాని ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల ఒక మామూలు మనిషికి జుగుప్సాకరమైన ఘటనలు అసెంబ్లీలో జరుగుతున్నాయి పార్లమెంటులో జరుగుతున్నాయి అని చెప్పడానికి నేను సంకోచించడం లేదు· అది దర్పణమే· కనుక వీటిని నియంత్రించవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను స్పీకర్‌గారూ, మీరు చాలా చక్కటి, సముచితమైన నిర్ణయం తీసుకొన్నారు· ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటరీ వ్యవస్థయొక్క అధిపత్యాన్ని అనుక్షణం పరిరక్షించుకోవలసిన బాధ్యత మనమీద ఉంది We have to protect our Legislative supremacy because that supremacy is being eroded. ఎవరికి వీల్లేతే వారు, ప్రభుత్వానికి వీల్లేతే ప్రభుత్వం, కోర్టులకు వీల్లేతే కోర్టులు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థయొక్క సుప్రిమెసీ, అధిపత్యాన్ని నష్టం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయి·

11·20 ఉ

ఇవాళ రష్యాలో ఉన్న పరిస్థితి తెలుసు· డ్యూమో రెండుసార్లు ఎల్సిన్ ప్రధాన మంత్రిని రిజెక్టు చేయడం జరిగింది· డ్యూమో అధికార పరిధి ఎంతో విస్తృతంగా వున్నది· ఇది మనం ఆలోచించవలసిన అవసరం ఉంది జాతీయ, అంతర్జాతీయ సభా సమావేశాల్లో చేసిన నిర్ణయానికి అనుగుణంగా మీరు ఒక కమిటీని ఏర్పాటు చేయడం అనేది హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ మా పరిపూర్ణమైన సహకారాన్ని అందిస్తాము అని తెలియజేస్తున్నాను· ఇందులో రాజకీయాలకు తావులేదు· ఒకసారి ప్రతిపక్షంలో మేము వుండవచ్చు· ఒకసారి మీరు ఉండవచ్చు· నీట్లు మారతాయిగాని మనుష్యులు మారడానికి అవకాశం లేదు· ఎవరు ఏ స్థానంలో కూర్చున్నా ఆ పరిధిని అతిక్రమించకుండా సముచిత గౌరవాన్ని ఇచ్చుకుంటూ యీ పార్లమెంటరీ సంప్రదాయాన్ని పరిరక్షించవలసిన అవసరం వున్నదని నేను భావిస్తూ విస్తృత స్థాయిలో దీనికి అధికారాలు సంక్రమింపచేస్తూ యీ కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా మీకు విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ పి. పురుషోత్తమరావు(నిర్మూరు)·– అధ్యక్ష, మీకు గత మూడు సంవత్సరాల నుంచి వున్న అనుభవం దృష్ట్యా మరియు వివిధ దేశాలు, వివిధ పార్లమెంటరీ చట్టసభల యొక్క కార్యక్రమాలను చూసిన తరువాత అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ శాసనసభ వ్యవహారాలు దేశంయొక్క శాసనసభ వ్యవహారాలు చూసిన తరువాత, ఇటువంటి కమిటీని ఏర్పాటు చేయాలనే ఆలోచన రావడం సంతోషం· దీనిని అందరమూ బలపరుస్తున్నాము కాని, ఒకటి గుర్తించుకోవలసిన అవసరం ఉంది· ఇంతకు ముందు వున్న రూల్సు అండ్ రెగ్యులేషన్స్, సభా నిర్వహణగాని, బయటగాని, లోపలగాని అన్ని కూడా సక్రమంగా పనిచేస్తే ఇలాంటి కమిటీల అవసరం లేదు రూల్సు స్పష్టంగా ఉన్నాయి టైమ్ విషయం గాని, అటెండెన్సు విషయం గాని, ప్రవర్తన విషయంగాని, బయట ప్రవర్తనగాని, కాలం మారిన కొద్ది జనరేషన్ మారిన కొద్ది ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తరువాత ఒకసారి ఏమి అనిపిస్తున్నది అంటే, మనల్ని ఎన్నుకునే ప్రజలదే తప్పా? లేక ఎన్నికైన మనది తప్పా

అనే భావన వస్తుంది హృదయాంతరం లోపల మనస్ఫూర్తిగా మనందరిలో మార్పు రాకపోతే లాభంలేదు మనకు తెలుసు ఎన్ని చట్టాలుచేసినా యివన్నీ కూడా నిరుపయోగంగా తయారు అవుతున్నాయి దానికి ఎన్నో కారణాలున్నాయి· చట్టాలుచేసినా కూడా లోసుగులను బట్టి ఎట్లా బయటపడాలి? ఎట్లా దుర్వినియోగం చేయాలనే ఆలోచన వున్న పరిస్థితుల్లో ఈనాడు సినిమాలు చూసి కూడా పెడిపోయే పరిస్థితుల్లో ఉన్నాం మంచి కొరకు కార్యక్రమాలు చేస్తే దాంట్లో వున్న తప్పును ఉపయోగించుకొని తప్పు చేసే కార్యక్రమం వుంది ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని, ఇప్పటికైనా ఇప్పుడు డా· పి·వి రంగారావుగారు చెప్పినట్లు ప్రజాస్వామ్యంలో మూడు విభాగాలు మూడు స్తంభాల్లాంటివి ఈ మూడు విభాగాలు తమ పరిధిలో పనిచేస్తే ఇబ్బంది లేదు ఇందుకు మా సహాయ సహకారాలుంటాయి అందరు కూడా ఒకసారి మార్పును గ్రహించి, హృదయపూర్వకంగా సహకరించి, మన గౌరవాన్ని, ప్రజలయొక్క గౌరవాన్ని కాపాడడానికి ప్రయత్నం చేస్తే యీ కమిటీ యొక్క సార్థకత ఏర్పడుతుంది·

శ్రీమతి కె ప్రతిభా భారతి – అధ్యక్షా, తమరు ప్రత్యేకంగా ఎథిక్స్ కమిటీ వేయాలని నిర్ణయం తీసుకున్నందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను· సార్, మీరుగాని, మేము గాని 1983లో మొట్టమొదటిసారిగా శాసనసభకు ఎన్నిక కావడం జరిగింది అనాటి నుంచి ఈనాటివరకు చూస్తే ఎంతో మార్పు వచ్చింది· బాధ్యత కలిగిన సీనియర్ శాసనసభ్యులు ఎవరు అయితే కొత్తగా ఎన్నిక అయిన వారు [illegible] సభ సంప్రదాయబద్ధంగా, ఏ విధంగా వ్యవహరించాలో తెలియదు· ఆ విధంగా జరుగుతున్నందుకు బాధగా ఉన్నది· ముఖ్యంగా నేను తెలియచేసేది ఏమిటంటే, మంత్రులు జవాబు చెప్పేటప్పుడు కూడా మెధ్యలో ఇంటర్వీయర్ కావడంవల్ల కాన్సంట్రేషన్ పోతున్నది అంతేకాకుండా, రూలింగుపార్టీలో వున్న శాసనసభ్యులు కానీ, అధికారపార్టీలో వున్న శాసనసభ్యులు గాని, సింగతా మంత్రులు గానీ··

శ్రీమతి ఎస్ లక్ష్మీపార్వతి:– రూలింగ్ పార్టీ అంటే, రూలింగు పార్టీ అంటే ఒకటే···

(ఇంటరప్షన్స్)

శ్రీమతి కె ప్రతిభా భారతి:– ఐ నో· · ఐ నో···

Mr. Speaker:- Do not refer to any Member.

Smt. K. Prathibha Bharathi:- It is not advisable. It is unfortunate. It is very unfortunate.

Mr. Speaker:- Do not refer to any Member or any past incident. You think about the future.

Smt. K. Prathibha Bharathi:- I am coming to it, Sir.

ఇవాళ మూసినట్టయితే రూలింగు పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు గాని, అదేవిధంగా మిగిలిన వారందరు కూడా స్వేచ్ఛగా స్వేచ్ఛగా ఉండాలని కొందరు అనుకుంటారు మేము ఏమి చెప్పినా కూడా వారు వింటూ వుండాలి, ఏ ఆరోపణలు చేసినా కూడా వింటూ వుండాలనే పద్ధతి మంచి పద్ధతి కాదు మాకు కూడా అవకాశం యివ్వాలి మేము కూడా మాట్లాడాలి ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడ్డాం. మనమందరం కూడా ప్రజలయొక్క సమస్యలను యీ హౌసులో వెల్లాల్సిన అవశ్యకత ఉన్నది కాబట్టి, ప్రతి ఒక్క సభ్యునికి అవకాశం తీసుకోవాలనే వుంటుంది ఇవాళ మూసినట్టయితే సభ్యులకు అటువంటి అవకాశం వుండడం లేదు. అంతేకాకుండా, బల్లలు గుద్దడం గాని, మైకులు విరగ్గొట్టడం గాని, పోడియం దగ్గరికి వెళ్లడం గాని, ఒకవేళ స్పీకరుగారు అవకాశం యిచ్చినట్టయితే, ఇవ్వకపోయినట్టయితే స్పీకర్‌గారిపై కూడా మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేయడం యివన్నీ కూడా ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నది. అందుకని, ఎథిక్స్ కమిటీ అవసరం తప్పకుండా వున్నది. ఎంతోమంది సీనియర్ సభ్యులు, పెద్దవారిని చూడడం జరిగింది నేను కొత్తగా 1983లో ఎన్నికైన సందర్భంలో శ్రీ వి నాగేశ్వరరావు, మోటూరి హనుమంతరావు, శ్రీ సుంకర సత్యనారాయణ, శ్రీ బాగారెడ్డి, శ్రీ డి శివరామరాజు, శ్రీ జాషువా గుజ్జ నారాయణ, శ్రీ సూర్యప్రకాష్‌రెడ్డిగారి, వారంతా కూడా మాట్లాడుతుండేటప్పుడు మెచ్చి అందరం చక్కగా వినడంగాని, వారు యిచ్చే సూచనలు, సలహాలు స్వీకరించడం గాని జరిగేది. ఇవాళ మూసినట్టయితే మంత్రులు అన్సర్ చెపుతూ వుంటే వినే పరిస్థితి లేదు సార్, మనకు రూల్సు ఉన్నాయి నిబంధనలప్రకారంగా రూల్సు ప్రకారం సభను కొనసాగించే విధంగా సభ్యులు తోడ్పడినట్టయితే యీ పరిస్థితి రాదు మనం మూస్తూ ఉన్నాం. జీరో అవర్‌లో ఒక సభ్యుడు మెన్షన్ చేయాలని అనుకుని, మంత్రుల నుంచి సభ్యులు అన్సర్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. అది మంచి పద్ధతి కాదు క్వశ్చన్స్ అప్పటికప్పుడు చెప్పడం చాలా కష్టంగా ఉంటుంది, రాష్ట్రంలో, ఎక్కడో మారుమూల ప్రాంతంలో జరిగిన సంఘటనలకు సంబంధించిన విషయాలను అన్సర్‌చేయాలంటే చాలా కష్టం. ఒక మినిష్టరు స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత రిప్లయిస్ గాని, క్లారిఫికేషన్స్ గాని, రూల్సు, నిబంధనల ప్రకారం లేదు; ఒకసారి క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇస్తూ వుంటే అది రెండున్నర గంటలదాకా వెళ్లి హౌసును ఎడ్జర్న్ చేసుకోవలసిన అవసరం వస్తున్నది. కాబట్టి మనం నిబంధనలను పాటించవలసిన అవసరం ఉంది ఆ విధంగా జరిగినట్టయితే యీ హౌసు సక్రమంగా జరగడానికి అవకాశం ఉంటుందని నేను యీ సందర్భంగా తెలియచేస్తున్నాను. సభలో మాట్లాడేటప్పుడు 'సిగ్గు', 'లజ్జ' లేదా, ఇటువంటి భాషను కూడా చాలా సందర్భాలలో వింటున్నాము. ఇది బాధాకరంగా ఉంటుంది అటువంటిది ఏమీలేకుండా చూసుకోవలసిన బాధ్యత యీ ఎథిక్స్ కమిటీకి ఉంటుంది కాబట్టి, ఎథిక్స్ కమిటీయొక్క అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది మీరు కమిటీ వేస్తున్నందుకు మీకు హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

(అధ్యక్ష స్థానంలో శ్రీ పి. చంద్రశేఖర్‌గారున్నారు)

శ్రీ చవ్వాడి వెంగయ్య(కంభం):- అధ్యక్ష, ఎథిక్స్ కమిటీ ఏర్పాటు చేయడం అవసరమని చెప్పి చేసిన సూచనను నేను శాసనసభ్యుడిగా బలపరుస్తూ ఆమోదిస్తున్నాను. ఇదే సూచనను నేను జీరో అవర్‌లో చెప్పాలనుకున్నాను. ఇక్కడ జరిగే పరిస్థితుల గురించి

చర్చించాలనే అభిప్రాయం ఉన్నది· మీకు తెలుసు· ఇటీవల కొంతకాలం క్రితం దూరదర్శన్‌ను ఏర్పాటు చేశారు· చాలా సంతోషించారు అందరూ· రాష్ట్ర ప్రజానీకం అంతాకూడా

11:30 ఉ·

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వ్యవహారాలను చూడాలని మొదట్లో అత్యుత్సాహంగా చూశారు· ఈ రోజు ఆ బిజినెస్ వస్తుంటే టి·వి· ఆఫ్ చేస్తున్నారు· చూడడానికి, భరించడానికి వీలులేని పరిస్థితి ఉంది· లక్షలాది మంది ప్రేక్షకులు అంతా కూడా శాసన సభ్యుడు అంటే ఇంతేనా, శాసనసభ ఇట్లాగేనా జరిగేది అని హేళనగా మాట్లాడే పరిస్థితి ఏర్పడింది మొన్న నేను అసెంబ్లీ స్పీకర్ గారివద్ద ప్రస్తావించాను· "దూరదర్శన్‌లో ప్రత్యక్ష ప్రసారాలు తీసివేస్తే కొంతవరకూ గౌరవం ఉంటుంది, మనలో మనం కేకలు వేసుకుంటే సరిపోతుంది ప్రజలు ఎందుకు చూడాలి, నవ్వాలి", అనే అభిప్రాయం సూచిస్తే, వీలు లేదు అని అన్నారు· ఎథిక్స్ కమిటీని స్పీకర్‌గారు వేసినందుకు సంతోషం· ఇది చిన్న విషయం కాదు· నేను 1967 నుంచి 1971 వరకూ ఎం·ఎల్·ఎ·గా ఉన్నాను· అప్పుడు జరిగిన వ్యవహారాలు, తరువాత ఇప్పుడు జరుగుతున్న వ్యవహారాలు చూస్తుంటే మా బోటివారం తట్టుకోలేకుండా ఉన్నాము బయట లాబీలలో కాసేపు కూర్చోవడం, తిరిగి లోపలికి రావడం, చూడలేక, వినలేక బాధపడుతున్నాము· ఇందుకా అసెంబ్లీకి వచ్చింది? అందరికీ అవకాశం ఎటూ ఇవ్వరు; 294 మందిలో 25 మందికే అసెంబ్లీ పరిమితం అయి, చర్చిస్తుందని అనుకుంటున్నాము· దానికి కూడా ఒప్పుకుంటాము· అధికార పక్షంలో ఎక్కువ మంది ఉన్నాం కనుక అవకాశాలు త్వరగా రావు· మా చీఫ్‌విప్‌గారు, ప్రతిభా భారతిగారు చెప్పారు· ఒకవిధమైన రన్నింగ్ కామెంటరీ – అక్కడ మాట్లాడేటప్పుడు ఇక్కడ, ఇక్కడ మాట్లాడేటప్పుడు అక్కడ ప్రతిసారీ రన్నింగ్ కామెంటరీ ఏమిటి? గౌరవం లేకుండా పోయింది· ఎథిక్స్ కమిటీలో అనుభవం గల సీనియర్స్ ఇక్కడ ఉన్నారు కనుక వారిని వెయ్యాలి· ప్రతిపక్ష సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను· చాలామంది వారిలో మంత్రి పదవులు చేసిన వారు ఉన్నారు· రేపో, మాపో మంత్రులు కావాలని కలలు కంటున్నారు· వారే ఈ విధంగా ప్రవర్తించడంవల్ల క్రొత్తవారు ఏం నేర్చుకుంటారు? ఉదయం గం 9·00 మొదలుకుని సాయంత్రం వరకూ గొడవే· వచ్చీ రావడంతోనే లేచి కేకలు వేయడం, ఇది మా బోటి వారికి భరించరాని విషయంగా అయిపోయింది· అనుభవం గల వారిని కమిటీలో వేసి, కమిటీకి మంచి స్వరూపం ఇవ్వాలని అంటున్నాను మొన్న నేను కమిటీ తరఫున కర్నాటక అసెంబ్లీకి పోయి, అక్కడి డెప్యూటీ స్పీకర్‌తో చర్చించిన సందర్భంలో వారు అన్నారు· గవర్నర్ స్పీచ్, బడ్జెట్ ప్రసంగం కోసమే తాము దూరదర్శన్‌లో ప్రసారం చెయ్యడం జరుగుతుందనీ, ఉదయం నుంచి సాయంత్రం వరకూ మీరు పెడుతున్నారు అని అన్నారు· దూరదర్శన్‌లో చూపడం అంటే మొదట్లో సంతోషించాము· స్పీకరుగారి నిర్ణయాన్ని హర్షించాము· కానీ ఇప్పుడు బాధ పడుతున్నాము· ఎథిక్స్ కమిటీ వేస్తున్నారు కనుక దూరదర్శన్‌లో ప్రసారం నిలిపివేసే విషయం కూడా ఆలోచించాలని మనస్ఫూర్తిగా సలహా ఇస్తూ, సెలవు తీసుకుంటున్నాను·

డా· డి·ఎన్· రవీంద్రారెడ్డి (మైదుకూరు):– అధ్యక్షా, నేను 6వ శాసనసభ నుండి ఈ 10వ శాసనసభ వరకూ మెంబర్‌గా ఉన్నాను· 1978వ సంవత్సరంలోని పరిస్థితులు మాసి ఇప్పటి పరిస్థితులు చూస్తుంటే బాధాకరంగానే ఉన్నాయి· అయితే దీనికి మనం ఏ ఒక్కరినో నిందించే అవసరం లేదు· మనలో మనం ఆత్మవిమర్శ చేసుకోవచ్చును

స్పీకర్‌గారు ప్రపోజ్‌చేసిన కమిటీ అవసరం ఎంతైనా ఉంది· కానీ ఈ ఎథిక్స్ కమిటీ మీద అభిప్రాయాలు, సూచనలు ఇచ్చేటప్పుడు, సభ్యులు వివిధ రకాల ఆరోపణలు చేస్తున్నారు· ఇది మంచిది కాదు· మనం ఒక కమిటీ నియామకం చేసుకోవాలి అనుకున్నప్పుడు ఒక్క విషయాన్ని గురించే మాట్లాడుకోవడం కాదు· గతంలో, ఫ్లోర్ లీడర్స్‌తో కాన్ఫరెన్స్‌లలో, స్టాట్యుటరీ కమిటీల కాన్‌స్టిట్యూషన్‌కు స్పీకర్‌గారు విధించినప్పుడు చెప్పాను· 1989 నుంచి 1994 వరకూ హౌస్ హ్యాసిడింగ్స్‌ను, డెలిబరేషన్స్‌ను చూడండి అని చెప్పాను· నా ఉద్దేశం ఏమంటే గతంలోవి కూడా పరిశీలించండి· రాజకీయాలలో నైతిక విలువలు రోజు రోజుకూ దిగజారిపోతున్నాయి· ప్రజలు మనలను గురించి రకరకాలుగా అనుకుంటున్నారు ప్రత్యేకంగా ప్రతిపక్ష నాయకులనో, ప్రతిపక్షాల వారనో, ఏ ఒక్క వ్యక్తి అనో చెప్పవలసిన అవసరం లేదు· ప్రతీ ఒక్క శాసన సభ్యుడు ఆత్మవిమర్శ చేసుకోవాలి· మనం ఎంతవరకూ నియోజకవర్గ ప్రజలకు ఈ సభద్వారా సేవలు చెయ్యగలుగుతున్నాము అనేది చూడాలి స్పీకర్ స్థానంలో ఉన్న మీరు కానీ, పాలపక్షం వారు కానీ ప్రముఖమైన సమస్య ప్రస్తావనకు వచ్చినప్పుడు, భేషజాలకు పోకుండా, అవసరాన్ని గుర్తించి అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను ఎలవ్ చెయ్యడంలో తప్పులేదు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఎలవ్ చెయ్యడం అంటే ప్రభుత్వాన్ని సెన్సార్ చెయ్యడం అనుకుని, పాలకపక్షం నిరాకరించరాదు మొన్న ఈ మధ్యన కూడా అదే జరిగింది· భేషజాలకు పోకుండా, లార్జర్ సెక్షన్ ఆఫ్ పీపుల్ ఇంట్రస్ట్ ఈ సభద్వారా ఎట్లా కాపాడగలము అనేది ఆలోచించాలి· ఎదుటివారికి చెప్పడానికే నీతులు అని కాకుండా, మనం చెప్పేది, మనం పాటించకుండా, ఎదుటివారు పాటించాలి అని అనుకోవడం సరైనది కాదు· ఎథిక్స్ కమిటీ నియామకం అవసరం దాని ఉద్దేశాల ప్రకారం నడుచుకోవడం చాలా మంచిది అని నా అభిప్రాయం·

శ్రీ ఎం ఆంజనేయులు(పెందుర్తి):– అధ్యక్షా, ఈ ప్రపోజల్ చాలా మంచిది· అయితే ఎథిక్స్ కమిటీ వెయ్యాలని 50 సంవత్సరాల తరువాత ఎందుకు ఆలోచన వచ్చిందో ఆ బ్యాక్‌గ్రౌండ్ దృష్టిలో పెట్టుకుంటే, ఈ కమిటీ ఎట్లా ఉండాలి, దానికి రిఫర్ చేసే ఇష్యూస్ ఎట్లా ఉండాలి అనేది దృష్టిలో పెట్టుకుని చెయ్యాలి· స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఎప్పటినుంచో ఎథిక్స్ కమిటీ అంటున్నాము· ఇది శాసనసభలో సభ్యుల ప్రవర్తనా నియమావళికి సంబంధించినంత వరకు అని రెస్ట్రిక్ట్ చెయ్యడం సరైనది కాదు· ఎథిక్స్– నైతిక విలువలు పడిపోతున్నాయి అని వింటున్నాము· అసెంబ్లీ సమావేశాలు 60, 65 రోజులు జరుగుతాయి· ఆ తరువాత బయట కూడా వారి నియోజకవర్గాలలో ఉన్నప్పుడు కూడా నియమావళి ఎట్లా ఉండాలనేది ఆలోచించవచ్చును· శాసనసభ్యుడి ప్రొటెక్షన్, జీవితం గురించి నియమావళి ఉండవలసిందే విస్తృతపరిధి ఉండాలి· నియోజకవర్గాలలో ఉండేటప్పుడు కూడా విస్తృత పరిధిలో, విస్తృతంగా ప్రొటెక్టివ్ ఉండాలి ఈ అసెంబ్లీ ఫ్లోర్ కనేది ఒక భాగం మాత్రమే ఒకరిద్దరు చెడగొడుతున్నారు అనేది ఉంటే, చాలా రెస్ట్రిక్టివ్‌గా ఆలోచిస్తున్నట్లుగా కనిపిస్తోంది బయట జరిగే వాటిలో కూడా ప్రవర్తనా నియమావళి ఒక భాగంగా ఉండాలి· సుందరయ్యగారు, నాగిరెడ్డిగారి వంటి వారు ఉన్నారు· నాగిరెడ్డిగారు చాలా సంవత్సరాలుగా ఇక్కడ ఉండి, ఇక ఉండడం అనవసరం అనుకుని బయటకు వెళ్లిపోయారు· అప్పుడే వీసుగు వచ్చింది· వారి వారి అనుభవాలను తీసుకోవాలి· సభ సక్రమంగా నిర్వహించాలంటే, అన్ని పొలిటికల్ పార్టీస్‌వారం కూడా రిప్రజెంట్ చేస్తూ వచ్చాము·

11·40 ఉ· | ఇక్కడే పార్టీస్‌కి రెస్పాన్సిబిలిటీ ఉన్నప్పుడు దీనిలో అధికార పక్షం, ప్రతిపక్షాలు

ఇక్కడ ఆ పార్టీస్‌కి రెస్పాన్సిబిలిటీ ఉంటుంది· ఈ పార్టీలకు రెస్పాన్సిబిలిటీ ఉన్నప్పుడు దీనిలో అధికార పక్షం, ప్రతిపక్షాలు సహజంగానే ఉంటాయి ఈ రెండూ చేసే సాధారణమైన పొగపాట్లు సభను తప్పుదోవ పట్టిస్తున్నాయి అనుకుంటే దానిని ఎట్లా ఎవాయిడ్ చేయాలో మనం చూడాలి అధికారపక్షం చేసే తప్పులు కూడా ఎలా ఉంటాయంటే ట్రాన్స్‌పరెంట్ అని చెప్పినా ట్రాన్స్‌పరెంట్‌గా ఉండదు కన్సిస్టెంట్‌గా కన్సీల్ చేయాలని చూస్తుంటారు అది వారు మార్చుకోవాలి దానిని ఎథిక్స్ కమిటీకి ఏ పద్ధతిలో రిఫర్‌చేస్తున్నాము· అస్యూరెన్సెస్ కమిటీ ఉంది ఇక్కడ చెప్పినవి అయినా, బయట చెప్పినవి అయినా ఏ మేరకు అమలుపరుస్తున్నారన్నది కూడా ఎ పార్టిక్యులర్ ఎథిక్స్, మనం చెప్పిన వాటిని ఆచరించాలి ముఖ్యంగా అధికార పక్షం కనుక వాస్తవాలను ఆ విధంగా దాచి పెట్టాలనే వ్యామోహంతో లేకుండా చేస్తుంటే అది సహజంగా ప్రతిపక్షాలు కూడా అర్థం చేసుకుని సంయమనం పాటిస్తాయి అందుకని ఈ జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకోవలసిందే ప్రతిపక్షాలు ఎప్పుడైనా స్టాల్ చేస్తుంటారు· ఎందుకు చేశారనేది ఆలోచించుకోవాలి ఎప్పుడూ కూడా ప్రొసీడింగ్స్ స్టాల్ చేస్తే, తప్పయితే వాటిని వారు కూడా సరిదిద్దుకోవాలి· నిన్న కూడా హౌస్‌లో హౌస్ కమిటీ ప్రివిలేజ్‌మీద చర్చ వచ్చింది నాకు తెలిసినంతవరకు పార్లమెంటరీ డెమోక్రసీలో ఈ ఎక్జిక్యూటివ్ మంత్రివర్గం ఉంది I do not think that there is any special role to be played by the executive. It is part and parcel of the Legislature. లెజిస్లేచర్‌కి లోబడి ఉండవలసిందే లెజిస్లేచర్‌కి మినీ లెజిస్లేచర్ అయిన హౌస్ కమిటీ వేసినప్పుడు ఈ హౌస్ కమిటీ రికమండేషన్స్ మేము రిజెక్ట్ చేసే రైట్ ఉందా అనుకుంటే చాలామంది సీనియర్ సభ్యులు రైట్స్ ఉన్నాయి అన్నారు నాకయితే తెలియదు I do not think it is an accepted procedure in the Parliamentary Democracy. Executive has not got any special role to play. ఈ హౌస్ కమిటీ అన్నది అన్ని పక్షాలకు సంబంధించిన వారు ఏకగ్రీవంగా రికమండేషన్స్ చేస్తే – షోనే ఎక్కడైనా రిజెక్ట్ చేసిన ఇమీడియట్‌గా ది మస్ట్ కమ్ టు ది హౌస్

అలాగే స్టాట్యుటరీ కమిటీస్ ఉన్నాయి· పి ఎ·సి కమిటీ కాని మరొకటి కాని ఈ కమిటీ రికమండేషన్స్ నేను చూస్తున్నాను· గవర్నమెంట్ 7, 8 సంవత్సరాలైనా రికమండేషన్స్‌కు ఎస్ ఆర్ నో అని చెప్పరు వీటిని అన్నిటినీ నామినల్‌గా తీసుకుంటున్నారు· సమాధానం చెప్పడం లేదు అది కూడా అసెంబ్లీలో సభ్యులకు అసహనం పెరగడానికి కారణం అవుతోంది అందుకని మంత్రివర్గం కొంచెం ఎకౌంటబిలిటీగా ఉండి పనిచేస్తే ప్రతిపక్షాలు కూడా ఎకౌంటబిలిటీగా ఉంటాయి అసహనం పెరగవలసిన అవసరం లేదు ప్రతిపక్షం కూడా మేము అల్లరిచేయడం కోసమే వచ్చి ఆ విధంగా ప్రజల సానుభూతి పొందాలనుకుంటే అది

కూడా తప్పే· ప్రతిపక్షం సభ్యులు, అధికార పక్షం సభ్యులు are all equally responsible, perhaps more responsibility lies with the ruling party and especially with the Cabinet. ఇందాక చెబుతున్నారు· ఛైర్‌ని కూడా ఫిఫ్టీ అంటున్నారని, ఛైర్‌ని అనే పరిస్థితి కూడా కలిగించుకోవద్దు· ఎప్పుడూ ఛైర్‌ని గౌరవించవలసిందే· ఛైర్‌లో కూర్చున్నవారు కూడా నిష్పక్షపాతంగా ఉండాలి దాని అర్థం ఈ ఎథిక్స్ కమిటీకి స్వీకర్‌యొక్క యాక్టివిటీని తీసుకువెళ్లాలని నేను అనను కానీ అక్కడ కూర్చున్న వారు సాధ్యమయినంతవరకు ఇంపార్షియల్‌గా ఉండాలనేది ఎవరికి వారు ఆలోచించుకోవాలి· మోటివ్స్ అట్రిబ్యూట్ చేసే పరిస్థితులు కలగని వాతావరణంలో వారు కూడా వ్యవహరించవలసి ఉంది· ఏది ఏమయినా మొట్టమొదటిసారి వస్తున్నది· ఇది చాలా మంచిదే· ఆ తరువాత అనుభవాల నుంచి మరిన్ని ఇష్యూస్ రిఫర్ చేయవచ్చు ఆలోచించండి· ఇదేదో ఆషామాషీగా కాకుండా టెక్నికల్‌గా వేశాము· మిగతా కమిటీలలాగా అని అనుక్కోకుండా చేయాలి· బ్యాక్‌గ్రౌండ్‌లో న్యాయిక పిలువలు అసెంబ్లీ లోపల బయట పడి పోతున్నాయి అనుకుంటున్నాము· వాటిని దృష్టిలో పెట్టుకుని వేసిన కమిటీ కాబట్టి జాగ్రత్తగా అమలుచేయాలి· వేసిన తరువాత దానిని ఎఫెక్టివ్‌గా ఫంక్షన్ చేయడానికి మన అందరియొక్క చిత్తశుద్ధి ఉంటుందని మనవిచేస్తున్నాను· ఈ ప్రతిపాదన చేసినందుకు హర్షిస్తున్నాను

శ్రీమతి వి· భారతి(సత్తెనపల్లి):– అధ్యక్షా, ఈ ప్రతిపాదన తీసుకువచ్చినందుకు మొదటిగా అభినందిస్తున్నాను· నేను మొదటిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యాను· అంతకు ముందు చాలా గౌరవం, చాలా విశ్వాసం ఉండేది అసెంబ్లీ దృష్టికి తీసుకువెళితే ప్రజా ప్రతినిధులుగా అక్కడ సమస్యలు పరిష్కారం చేయవచ్చు అనుకున్నదానిని· ప్రజలు బయట ఎదుర్కొంటున్న సమస్యలను సభా దృష్టికి తీసుకువెళితే వెంటనే పరిష్కారం అవుతాయి అనుకునే దానిని, చాలా చిన్న సమస్యను కూడా పరిష్కారం చేయడానికి తోడ్పడే బదులు దానిని డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము· ఒక సభ్యుడు ఒక ఇష్యూని సభా దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నంచేస్తే దానిని మరొకరు దానిని డైవర్ట్ చేస్తూ ఇంకో వైపుకు మళ్లిస్తున్నారు· అలాగే ఇవ్వాళ అధికార పక్షంలో ఉన్న వారిగురించి ఆరోపణలు వస్తాయి సహజంగా· అవినీతి ఆరోపణ కావచ్చు వ్యక్తిగతమైన ఆరోపణ కావచ్చు· వ్యక్తిగత దూషణలకు పాల్పడడం జరుగుతోంది· అది అన్‌పార్లమెంటరీ భాష చాలా భయంకరమైన భాష ఉపయోగించడం జరుగుతోంది అది నిజంగా వాస్తవం అయితే చివరివరకు సాధించాలి· వేక కక్ష సాధింపు కోసమో, ప్రతీకారం కోసం అని కాకుండా నిజంగా తప్పు ఉంటే పర్ఫెక్ట్‌గా ఫలానా విషయంలో ఈ విధమైన ఛార్జిషీటు ఉన్నదనుకుంటే ఆ సభ్యుని గురించి తెలుసుకోనిదే, దానిని చివరివరకూ సాధించేవరకు అలాగే నిలబడి ఉండాలి· మాటోటి వారికి ఏమనిపిస్తుందంటే కావాలని ఆరోపణ చేయడం ప్రభుత్వాన్ని కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ప్రతిపక్షంవారు డైవర్ట్ చేస్తున్నారా అనీ కూడా అర్థం కాకుండా అయోమయ పరిస్థితిగా ఉంటుంది ఆ రకమైన ఆరోపణ ఏ వ్యక్తిమీదయినా ఉన్నప్పుడు వ్యక్తిగతమైన ఆరోపణలతో, దూషణలతో పరిపుష్టికుండా దానిలో నిజానిజాలు తెలుసుకోవడానికి చివరివరకు నిలబడాలి· ఇంకో విషయం వీడియోద్వారా బయట ప్రపంచం మొత్తానికి మన ప్రవర్తన కనిపిస్తున్నది· దానిని చూసి అసెంబ్లీ అంటే ఇదేనా ఈ రకంగా

క్కొంటుకోవడానికైనా అని మాదగ్గర ఆ రకంగా మాట్లాడుకుంటున్నారు. అధికారులు కూడా మనం ఈ రకంగా టీఫ్‌గా మాట్లాడుకోవడం, ఒకరిమీద ఒకరు ఆరోపణ చేసుకోవడం ఉన్న లొసుగులను ఇక్కడ బయట పెట్టుకోవడం చూసినప్పుడు, వారిలోనే లొసుగులున్నప్పుడు మనం తప్పులు చేయడంలో తప్పులేదనే ఆలోచనతో ఉన్నారు అందువల్ల అవినీతిని అరికట్ట లేకపోతున్నాము. ఇది ఒక ప్రధాన కారణం ప్రజలచేత ఎన్నుకోబడి ప్రజా ప్రతినిధులుగా సభలో ప్రవేశించిన తరువాత చాటుమాటు వ్యవహారాలు, ఆర్థికపరమైన నేరాలు, ఆర్థిక లాభాలకోసం చేసే ప్రయత్నాలు ఇటువంటి వాటినుంచి విరమించుకోకపోతే ప్రజలు క్షమించరు మీరు వేసే ఈ కమిటీద్వారా అన్‌వార్నమెంటరీ భాషను కంట్రోలు చేయడమే కాకుండా, ప్రవర్తనా నియమావళిని కూడా సరిచేయవలసిన బాధ్యత ఈ కమిటీ తీసుకునేట్లుగా ఉండాలి బాగా పవర్‌ఫుల్‌గా ఉండాలని తమరిద్వారా కోరుతున్నాను

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి) – అధ్యక్షా, ఎథిక్స్ కమిటీ నియామకం చేసి శాసనసభ వ్యవహారాలు, సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి శాసనసభ యొక్క శాసనసభ్యుల యొక్క గౌరవ ప్రతిష్టలు పెంచడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని చెప్పి అనుభవం ఉన్నవారు, రెండు, మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎన్నికైన గౌరవపెద్దలు చెప్పడం జరిగింది నావరకు నేను మొదటిసారిగా శాసనసభకు ఎన్నికయ్యాను. నేను పెద్దలు చెప్పిన అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. ఆంజనేయులుగారు చెప్పినట్లు మంత్రివర్గం యొక్క ప్రభావం వల్ల, వారి యొక్క విధానాలవల్ల, వారి కార్యక్రమాల వల్ల, పనితీరువల్ల శాసనసభలో మనం ఆశించిన రీతిలో ప్రతిపక్ష శాసనసభ్యులు సహకరిస్తూ డానికి, వ్యవహరించడానికి వీలవుతుందని చెప్పి, మనవిచేస్తున్నాను అనుభవపూర్వకంగా ఒక ప్రతిపక్ష శాసనసభ్యునిగా చెబుతున్నాను. గతంలో 30 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో అప్పుడున్న మంత్రులకు, అప్పుడున్న పరిస్థితులకు, అప్పుడున్న విధానాలను ఇప్పుడు చూస్తున్న విధానాలను చూస్తుంటే పాలకపక్షానికి సంబంధించినవారు సరయిన పద్ధతిలో న్యాయబద్ధంగా, నీతివంతంగా, సమర్థవంతంగా వ్యవహరిస్తే దాని ప్రభావం శాసనసభలో ప్రతిపక్షాలకు సంబంధించి మేము కూడా సక్రమంగా వ్యవహరించడానికి సమర్థవంతంగా నిర్వహించడానికి, సహకరించడానికి వీలవుతుందని మనవిచేస్తున్నాను. ఈనాడు మేము ప్రతిపక్షంలో ఉన్నాము ఈనాడు శాసనసభలోనే కాకుండా బయట కూడా మనం సమావేశమవుతున్నాము. జీల్లాస్థాయిలో డి.డి.ఆర్ సి.లో జడ్.పి.పి. సర్వసభ్య సమావేశంలో, ఇతర సమావేశాల్లో మీరిచ్చిన ఆదేశాలు, లేదా ఇక్కడ సభలో మనం తీసుకున్న నిర్ణయాలు మంత్రులే పాటించడం లేదు. దానివల్ల అక్కడ కొన్ని అల్లర్లు జరుగుతున్నాయి. అక్కడ జరిగే సంఘటనల ప్రభావాన్ని గురించి శాసనసభలో వివరించేటప్పుడు కొంచెం కోపంగా, ఆవేశంగా మాట్లాడడం, అవసరం వచ్చినప్పుడు అల్లరి చేయడానికి ఉపయోగపడుతుందని తమద్వారా తెలియజేస్తున్నాను. తమరు మూడు సార్లు మహబూబ్‌నగర్ జీల్లానుండి ఎన్నికైనారు. తమకు కూడా అన్నీ తెలుస. ఈనాడు ప్రతిపక్షాల శాసనసభ్యులను ఒకరకంగా చూడడం, నిధుల కేటాయింపు, సహాయ కార్యక్రమాల విషయంలో వివక్షత చూపడం వల్ల, వారికి అగౌరవం జరగడంవల్ల శాసన సభను వేదికగా చేసుకొని, ప్రజా సమస్యల పట్ల ఆగ్రహాన్ని ప్రకటించడం, అల్లరి చేయడం జరుగుతోంది. ప్రతి మనిషి హృదయంలో ఒక న్యాయస్థానం ఉంది. శాసనసభను

11.50 ఉ.

సక్రమంగా నడిపించడానికి శాసనాలు ఉన్నాయి. వాటిని పాటించాలనే కోరిక మాకు ఉన్నా, పరిస్థితుల ప్రభావంవల్ల, మేరు అనుసరించే విధానాలవల్ల ఈ రకంగా మేము ప్రవర్తించడం జరుగుతోంది. గతంలో చాలా హుందాగా సభ వుండేదని కొందరు గౌరవ సభ్యులు చెప్పారు అప్పటికి యిప్పటికి పరిస్థితుల్లో చాలా మార్పు వచ్చింది. ఇప్పుడు సమస్యలు ఎక్కువైనాయి. ఈనాటి పరిస్థితుల దృష్ట్యా, అనేక సమస్యల కారణంగా శాసనసభలో ఈ రకంగా వ్యవహరించడం జరుగుతోంది ఎథిక్స్ కమిటీయొక్క నియమావళిని చక్కగా రూపొందించి, అమలుపరచడానికి పాలకపక్షంవారు సహకరించవలసి వున్నది. ప్రతిపక్షాల వారిని కూడా గౌరవంగా, పాలకపక్షంతో సమానంగా చూస్తే శాసనసభ హుందాగా జరిగే అవకాశం ఉంది. శాసనసభ సమర్థవంతంగా జరగడంకోసం మేము కూడా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము వివిధ పార్టీల శాసనసభ్యులు మాట్లాడడానికి ఐదు నిముషాల్లో, పది నిముషాలో టైము కేటాయిస్తారు కానీ ఆ విధంగా మా ఇండిపెండెంట్ సభ్యులకు టైము యివ్వడం లేదు. మేము అల్లరి చేస్తేనే మావైపు చూస్తారు.

(బెల్)

తమరు ఇలా బెల్ కొడుతూ ఉంటే చెప్పవలసిన అంశాలు చెప్పలేకపోతున్నాము. ఇండిపెండెంట్ సభ్యులను కూడా దృష్టిలో ఉంచుకొని మాకు కూడా అవకాశాలు యిస్తే మేము కూడా సహకరిస్తాము ఎథిక్స్ కమిటీ కావలసిందే. కానీ సక్రమంగా అమలుపరచడానికి అనుభవం వున్నవారు అవసరం కమిటీ వేయడంలో పక్షపాతం లేకుండా వ్యవహరించాలని, మన గౌరవం పొందేవిధంగా వవ్యవహరించే వారిని నియమించాలని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తూ, ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి శ్రీనివాసరెడ్డి (భాన్సువాడ) – అధ్యక్షా, సభ సాంప్రదాయాల్ని, గౌరవాన్ని కాపాడడానికి కావలసిన అంశాలపైన చర్చించేందుకు కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా అభినందనీయం. నేను శాసనసభ్యునిగా మొదటిసారి ఎన్నికయినాను. ప్రతి శాసనసభ్యుడు తమ కాన్‌స్టిట్యుయెన్సీలోని ప్రజలయొక్క కష్టసుఖాలను, అక్కడ జరిగే విషయాలను, శాసనసభ దృష్టికి తీసుకువచ్చి సభద్వారా నివారణ పొందాలని అనుకుంటాడు కానీ మేము మొట్టమొదట శాసనసభకు ఎన్నుకోబడి, యిక్కడకు వచ్చిన తరువాత మేము కొన్ని విషయాలను గమనించడం జరిగింది. కొన్ని అనవసరమైన విషయాలను సభ దృష్టికి తీసుకురావడంవల్ల సభయొక్క విలువైన సమయం వృధా కావడమే కాకుండా ఎన్నో ముఖ్యమైన విషయాలను చర్చించడానికి అవకాశం లేకుండా పోతోంది. ఈ శాసనసభ చాలా ఆదర్శవంతంగా వుండాలి

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

వ్యక్తిగత దూషణలకు, వ్యక్తిగత విమర్శలకు ఎక్కువ సమయం పట్టడంవల్ల, చర్చించవలసిన ముఖ్య విషయాలు చర్చించడానికి అవకాశం దొరవడం లేదు. ముఖ్యంగా ఈ సభ వ్యక్తిగత దూషణలకు వేదిక కాకూడదని నా ఉద్దేశం. నేను కొన్ని విషయాలు గమనించాను ఇంత పెద్ద రాష్ట్రంలో ఏదో ఒక మూల కొన్ని సంఘటనలు జరుగుతూ ఉంటాయి. పోలీసు డిపార్ట్‌మెంటుకు చెందిన కొందరు అధికారులు అన్యాయం చేశారు.

దానిపై ప్రభుత్వం స్పందించింది. డిపార్ట్‌మెంట్ స్పందించింది వారి ఉద్యోగాలను తీసి వేయడానికి నిర్ణయించడం జరిగింది

Mr. Speaker:- Do not refer to past incidents, but make suggestions.

శ్రీ వి శ్రీనివాసరెడ్డి:- చర్చలో అనవసర విషయాలను తావివ్వకుండా, చర్చకు సమాధానం వచ్చిన తరువాత యితర విషయాలను చర్చించడానికి అవకాశం ఉండాలి అనవసర వచ్చిన తరువాత యితర విషయాలను చర్చించడానికి అవకాశం ఉండాలి అనవసర విషయాలను ఎక్కువసేపు చర్చించి, దూషించుకొని, విమర్శించుకొని సభా సమయాన్ని వృధా చేయడం కాకుండా సభా గౌరవం కాపాడవలసిందిగా కోరుతున్నాను. ప్రజా సమస్యలపైన చర్చించుకునే వేదికగా శాసనసభ వుండాలని తమద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎస్. సాంబయ్య (వీలకలూరిపేట) - అధ్యక్షా, ఎథిక్స్ కమిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచన స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో వచ్చిందనేది తెలిసిన విషయమే పొలిటికల్ పార్టీస్ వారు కూడా సంఘంనుండే వస్తారు. సంఘంలో కొన్ని మోరల్స్ పాటించాలి కొన్ని రిపర్‌కషన్స్ మనం చూస్తూ ఉన్నాము స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో ఈ నిర్ణయం చేయడం జరిగింది శాసనసభల్లో జరిగే అంశాలకు సంబంధించి కొంతవరకు స్పీకర్స్ కూడా బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉన్నది నేను ఎందుకు మనవి చేస్తున్నానంటే ప్రజాస్వామ్య పద్ధతి అనేది మనదేశానికి మదర్ ఆఫ్ డెమోక్రసీ అయిన ఇంగ్లండ్ నుండి, లాక్ స్టాక్స్ అండ్ బ్యారెల్ యింపోర్ట్ చేసుకున్న విషయం మనందరికీ తెలుసు. స్పీకర్‌గా ఎన్నుకోబడిన వ్యక్తి కూడా ఒక పార్టీనుండి, ఆ పార్టీ సింబల్‌తో ఎన్నికకాబడి శాసనసభకు వస్తాడు కొంతమంది స్పీకర్స్‌గా ఫంక్షన్ చేసేటప్పుడు పార్టీకి రాజీనామా యిస్తున్నారు కొంతమంది రాజీనామా చేయకుండా, దానిపట్ల ఎవాల్యుయేషన్‌తో, స్పీకర్‌గా విధులు నిర్వర్తించడం జరుగుతోంది. కాస్తే మనుషులు అన్నాక వారిలో రాగద్వేషాలు వుంటాయి స్పీకర్ అందుకు మినహాయింపు కాదు కాబట్టి, స్పీకర్ ఎప్పుడయితే ఒక పొలిటికల్ పార్టీ నుండి ఎన్నికవుతాడో అప్పుడు ఎంత అబ్జెక్టివ్‌తో వుందామన్నా వీలుకాదు తాను ఎన్నికయిన పొలిటికల్ పార్టీవైపు కొంచెం మొగ్గు చూపించడానికి అవకాశాలు వున్నాయి ఆయనా మనలాంటి మనిషే. స్పీకర్ తాను ఎన్నికయిన పార్టీకి రాజీనామా చేసి ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా వుంటేనే అబ్జెక్టివిటీ మెయిన్‌టెయిన్ చేయడానికి అవకాశాలు వుంటాయి ఆ విధంగా మానినప్పుడు తరువాత ఆయన పొలిటికల్ ఫ్యూచర్ ఏమిటనే ప్రశ్న వస్తుంది స్పీకర్‌గా వున్న వ్యక్తి ఎన్నికలలో పోటీ చేసినప్పుడు ఏ రాజకీయ పార్టీకూడా అక్కడ పోటీ పెట్టకుండా వుండే సాంప్రదాయం గనుక వుంటే బాగుంటుంది. ఆయన తన యిష్టం వున్నప్పుడు ఏదో ఒక పొలిటికల్ పార్టీలో చేరతాడే తప్ప స్పీకర్‌గా వున్నంతవరకు నూటికి నూరు శాతం అబ్జెక్టివిటీ పాటించడానికి షేలుంటుంది. ఆ విధంగా అబ్జెక్టివిటీ పాటించ నట్లయితే ఇటువంటి దుష్పలితాలే వస్తాయి. అవతలి పక్షంవారు మాట్లాడుతూ, ఇవతలి పక్షంవారు మైకులు విరగ్గొట్టారనడం భావ్యమైన విషయం కాదు. 1989-94 మధ్యవున్న రికార్డులను చూస్తే పరిస్థితులు ఎలా వున్నాయనేది తెలుస్తుంది. నేను అప్పటి స్పీకర్, యిప్పటి స్పీకర్ అని, అప్పటి పార్టీ, యిప్పటి పార్టీ అని రాజకీయ పార్టీల జోలికి పోవడం లేదు. మేము ప్రతిపక్షంలో వుండడంవల్ల మాకువుండే కంపల్షన్స్‌తో మాట్లాడడం మొదలుపెట్టినప్పుడు అవతలి పార్టీ వారిని కాపాడడానికి, స్పీకర్‌తాను ఏ పొలిటికల్ పార్టీనుండి వచ్చాడో వారిని ఆ ఎంబ్యారసింగ్ సిట్యుయేషన్ నుండి కాపాడడానికి

స్పీకర్ తాను ఏ పొలిటికల్ పార్టీనుండి వచ్చాడో వారిని ఆ ఎంబ్రేసింగ్ సిట్యుయేషన్ నుండి కాపాడడానికి ఏదైనా సహాయం చేయడం సహజం. ఆ విధంగా మూసినప్పుడు మాకు ఛాన్స్ రానప్పుడు మాకు కోపం రావడం సహజం వారు ప్రతిపక్షంలో-వున్నా అంతే జరుగుతుంది అసెంబ్లీ సక్రమంగా నడవకుండా గందరగోళం ఏర్పడే పరిస్థితి ఉంది స్పీకర్ ఏ పొలిటికల్ పార్టీకి చెందిన వ్యక్తిగా వుండకుండా రాజీనామా చేయాలని నేను కోరుతున్నాను

Mr. Speaker:- Now, I will request the Minister for Legislative Affairs to give his suggestions.

12 00 మ. | Sri P. Ashok Gajapathi Raju:- Sir, I really got very excited when you invited this discussion. Sir, after carefully listening to the speeches. I also got an impression that the debate got little derailed....

Mr. Speaker:- The Members hae expressed their opinions. I do not think that at any place the debate has been derailed. the Members got liberty to do so.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, no doubt, everybody is entitled to give his opinion. I am not questioning that and nobody can every question that. But still I have a feeling that the debate has been slightly derailed at certain places.

Sir, coming back to subject matter, we all know that ethics are part of human life. Human life itself is not compartmental and there cannot be ethical practices within House and outside the House. likewise, unethical practices within and outside the House. It is all human behaviour. Over the years, since independence, irrespective of the fact whether one is in the opposition or in the ruling party, the fact remaines that people have elected us. But, I am sorry to say that in the recent years the ethical standards have come down. There are lot of reasons which contributed to such a situaion. To correct this type of situation, a Committee on Ethics is extremely important. The Committee should oversee the ethical conduct of every Member. To my mind Sir, its major function will be to develop a model code, which should cover adherence to laws. For example, we have a statute for

decades opposing dowry. Now, if a Legislator gets married taking dowry, it is definitely unethical. A Legislator is supposed to possess an exemplary code of conduct. He is supposed to follow all laws. So, such type of issues should also come under the purview of Committee on Ethics. Statements made inside or outside the House, would be definitely affect the people whom we represent. So, that also should be a subject matter which should come under the consideration of the Committee.

Damage to property, whether it is public property or private one or even a street light or mike for that matter, should also come under the purview of the Committee, because all these are purchased with tax payers money. All these types of behaviours, like even damaging RTC buses, clashes etc., should also form part of the ethics Committee. Even consumption of liquor shold also be brought under its purview. The Committee should takeup such cases. suo-moto, through reports received by it or through information obtained through newspapers or for that matter any other source which will be available to it. The Committee should have the power to warn a Member, censure, barring him from raising questions for a specific period. For a specific period such a Member should be kept away from making statements or participating in debates and can even be temporarily suspended from the services of the House.

Sir, there is a danger that frivolous complaints can come before this Ethics Committee. So, I would like to submit that the Committee will also have the power of this August House to bring such cases to its notice, which can be dealt with by the House in an effective way. That angle can be handled in the required fashion.

Sir, now the question comes as to who will serve on the Committee. Upright people, people with moral calibre and people who are not known to violate laws should be made Members of the Committee. I am sure, we find lot of such Members available in the House, provided, if we interact with

leaders, who I am confident, would come forward to serve, cutting across party lines. Those Members, I am sure, by their moral force itself will make this Committee a successful one. If we go otherwise, certainly, the whole purpose would get defeated.

Sir, I had the pleasure of being a witness in the Rajya Sabha on one occasion. They have summoned all political parties, requesting them to give their opinions on ~~xxxxx~~s and constitution of Committee on Ethics. They even prepared a questionnaire also and Telugu Desam Party had answered that questionnaire. I was there on behalf of my party and had occasion to interact with the people there. Sir, I submit to you a copy of the questionnaire along with our Party's answers.

(The questionnaire was sent to the Hon'ble Speaker)

Sir, one thing that is worrying all of us is the tremendous growth of wealth within individual legislators. Particularly, people with no known sources of incomes have landed up with fairly lavish lifestyles which has also affected the respect of the Members of the House. Sir, there is general degradation in the thinking of the House. ఎంతవరకు పోయిందంటే క్లీనింగ్ పేపర్‌లో ఒక కార్టూన్ వచ్చింది. ఆ కార్టూనులో మూడు అంశాలు వున్నాయి. 1. వంద మీటర్ల వాకౌట్ షోకే 2. గంట సేపు ధర్నా. 3. దూషణ భూషణాల షోక్. మనమంతా అంత మలకన అయినాము. ప్రతిపక్షం అనీ కాదు అధికార పక్షం అనీ కాదు

Sir, this is how these who have elected us perceive us. This has to be corrected. Sir, it is in the fitness of things that declaration of assets every year should be made public, so that if the declaration is wrong, it can be pointedout and corrective measures can be taken.

Sir, we have to inject people's confidence back into these institutions. If we do not do that, democracy will continue to slip and we will continue to get strictures from other constitutional bodies like courts and will not be effectively discharging our duties.

Sir, I congratulate you for the idea of constituting a Committee on Ethics, which should encompass everything. Thank you Sir.

Mr. Speaker:- Do you suggest to include even the activities outside the House?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, my suggestion is, everything should be included. Even if it is necessary, classes on Parliamentary Practices should also be conducted for Legislators like us.

12.10 మ. | శ్రీ ఎస్ రాఘవరెడ్డి – సార్, కమిటీ కమిటీగానే ఉండిపోతుంది ఆచరణలో మాత్రం శూన్యం మన అనుభవంలో చూస్తున్నాం రూల్స్ రూల్స్‌గానే ఉండిపోతున్నాయి. అటువంటి పద్ధతిలో ఈ కమిటీ కూడ ఉంటే లాభం లేదు

Mr. Speaker:- We will try to be more effective.

శ్రీ ఎం ఎ. గఫూర్:– ఇక్కడ ఇప్పుడు గౌరవ సభ్యులు కూర్చొన్నప్పుడు అందరూ ఆదర్శం గురించే చెపుతారు బయట వారి ప్రవర్తనకు సంబంధించి ప్రతిరోజూ బాక్సులు కట్టి వ్రాస్తున్నారు ఏ పార్టీకి చెందిన శాసనసభ్యులు అయినా ప్రజాధనాన్ని ఏ విధంగా కొల్లగొడుతున్నారో వ్రాస్తూ ఉంటారు అటువంటి వారి గురించి కూడ రెట్రాస్పెక్టివ్‌గా ఆలోచిస్తే బయట మనకు విలువ ఉంటుంది. లేకపోతే కేవలం ఉపన్యాసాలకే పరిమితం అయితే లాభం లేదు

శ్రీ ఎస్ చంద్రబాబునాయుడు – చాలా సంతోషం సార్. ఈ రోజు ఒక మంచి కార్యక్రమం తీసుకున్నారు కొన్ని పత్రికల్లో వచ్చే వార్తల గురించి గఫూర్‌గారు చెప్పారు దానిని కూడ కన్సిడరేషన్‌లోకి తీసుకోవలసి ఉంది. మేరు ఎథిక్స్ కమిటీని ప్రపోజ్ చేశారు చాల మంచిది ఎందుకంటే గౌరవ శాసనసభ్యులకు ఒక కోడ్ ఆఫ్ కండక్టు ఉంటే తప్ప ప్రజలు మనల్ని గుర్తించదు మనకు కూడ గౌరవం ఉంటుంది. మనం అందరికీ ఆదర్శంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఎం ఎల్ ఎ లుగా ఎలక్టు అయ్యాం మనం ఎగ్జెమ్‌ప్లరీ లైఫ్ లీడ్ చేస్తే ప్రజలు కూడ మనల్ని విశ్వసించే పరిస్థితి ఉంటుంది. అధికారంతో ఏదీ కంట్రోల్ చేయలేము మనం ఎథికల్‌గా, మోరల్‌గా వాల్యూస్‌ను పాటించి నట్లయితే ఏదైనా కంట్రోల్ చేయగల్గుతాం. ఇప్పుడే మా లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు చాలా క్లియర్‌గా చెప్పారు చాలమంది గౌరవ సభ్యులు కూడ చాలా డిటేల్డ్‌గా చెప్పారు నేను మిమ్మల్ని కోరేది – ఒక మంచి ప్రపోజల్ మీరు పెట్టారు అయితే పార్టీకి ఒకరంటూ పార్టీలవ్వెపు పోకుండా, మీరు అన్ని గ్రౌండ్‌లెన్స్ ఆలోచించండి మమ్మల్ని అందరినీ కాకుండా బయట వాళ్లను కూడ కన్సల్ట్ చేసి, పార్లమెంట్‌లోనూ, ఇతర దేశాల్లోనూ ఎట్లా ఈ కమిటీ పనిచేస్తున్నదో తెలుసుకొని మీరు ఇక్కడ కమిటీ కాన్సిస్టెన్సీ చేస్తే ఫలితం ఉంటుంది పార్టీలకు అతీతంగా ఎవరయితే క్యారక్టర్ మెయిన్‌టెయిన్ చేస్తున్నారో, ఎవరికయితే సమాజంలో రెస్పెక్ట్ ఉందో అలాంటి వ్యక్తుల్ని ఈ కమిటీలో పెట్టి, ఆ వ్యక్తుల

ద్వారా ఎవరు తప్పు చేసినా, వారిపైన యాక్షన్ తీసుకునే విధంగా మీరు యాక్ట్ చేయాలి· దానివల్ల ఎవర్ని వార్న్ చేస్తున్నారో,, ఎందుకు చేస్తున్నారో ప్రజలకు తెలుస్తుంది· దానివల్ల మనకు కూడ గౌరవం ఉంటుంది అని మీకు తెలియచేసుకొంటున్నాను· ఈనాటి ఈ ప్రపోజల్ను లీడర్ ఆఫ్ ది హౌజ్గా బలపరుస్తున్నాను ఇందాకే వితర్రెడ్డిగారూ, రాఘవరెడ్డిగారూ చెప్పారు· ఎన్నో కమిటీలను వేస్తున్నాం· రూల్స్ ఫ్రేమ్ చేస్తున్నాం, మళ్ళీ ఫంక్షనింగ్ దగ్గరకు వచ్చేసరికి రూల్స్ రూల్స్గానే ఉంటున్నాం ఫంక్షనింగ్లో రిజల్ట్ రావడం లేదు· క్రొన్ని ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు· ఈ కమిటీని ఆ విధంగా కాకుండా మీ ఆధ్వర్యంలో నడిపిస్తూ, ఆదర్శవంతంగా దీనిని తీర్చిదిద్దాలని, భారత దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకన్నా, ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ మంచి పద్ధతి నడిపించవలసిందిగా క్రోరుకొంటూ, ఆ విధంగా మీరెంతంత తొందరగా ఈ కమిటీని కానిస్టిట్యూట్ చేసి, యాక్షన్ స్టార్ట్ చేస్తే పనితనం కూడ బాగా ఉంటుందని భావిస్తూ, పార్టీపరంగా, గవర్నమెంట్ పరంగా నేను మన:స్ఫూర్తిగా ఈ కమిటీని ఆహ్వానిస్తున్నాను

Mr. Speaker:- Thank you very much to all of you for gıvng valuable suggestıons. All these suggestions will be examined ın accordance wıth the exıstıng rules and laws. After consultıng the experts on the matter, I wıll announce constıtutıon of Committee on Ethıcs. The Committee wıll be constıtuted before the end of the sessıon. The Committee wıll draft....

శ్రీ ఎన్· రాఘవరెడ్డి – మీరైనా తెలుగులో చెప్పండి·

మిస్టర్ స్పీకర్·– మీరు ఇచ్చిన సలహాల్ని, సూచనల్ని దృష్టిలో ఉంచుకోవడం జరుగుతుంది· ఇప్పుడు ఉన్న చట్టాల్ని, మరికొంత మంది ఎక్స్పర్ట్ యొక్క సలహాల్ని తీసున్న తరువాత ఈ సెషన్ లోపలే కమిటీని అనౌన్స్ చేస్తాను· కమిటీ యొక్క కోడ్ ఆఫ్ కండక్ట్, టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్, మీగతా ఇష్యూలను డ్రాఫ్ట్ చేస్తారు· ఆ డ్రాఫ్ట్ను మళ్ళీ హౌజ్ ముందు అప్రూవల్కొరకు పెట్టడం జరుగుతుంది·

All Papers deemed to have been laid on the Table of the House.

సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy ın each of the Annual Admınıstratıon Reports of Hyderabad Urban Development Authorıty for the years 1994-95 and 1995-96, as requıred under Secctıon 25 of the A.P. Urban Areas (Development) Act, 1975.

ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు ఆరోగ్య విధానము గురించి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు – అధ్యక్ష, నేను ఈరోజు మీ ముందు ఆరోగ్య విధానానికి సంబంధించి ఒక స్టేట్‌మెంటు ఇస్తున్నాను. అధ్యక్ష, మీ అందరికీ తెలుసు ఈ ప్రభుత్వం మానవ వనరుల కోసం విద్య, ఆరోగ్య రంగాలకు చాల ప్రాముఖ్యత ఇస్తున్నది..

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – సార్, హెల్త్ మినిస్టర్ ఉన్నారు కదా .

Mr. Speaker:- That is not the point here. The point is whether the Government is responding to the feelings of the House.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.– ఇక్కడ ప్రతిపక్ష సభ్యులందరూ ఉన్నారు. మేజర్ పాలసీ ఏ సెక్టార్‌లో వచ్చినా, దానిని ముఖ్యమంత్రిగారు చెప్పడం ఆనవాయితీగా వస్తున్నది. అంతేకాకుండా బాధ్యత కూడా ఉంది ఆ మాత్రం కూడ ప్రధాన ప్రతిపక్షం అర్థం చేసుకోకపోతేనేను ఏమి చెప్పలేను ..

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి.– సార్, మీరు మాకు మెన్షన్ ఇవ్వరు. అయనేమో రికార్డు లోనికి వెళ్తారు ఎధిక్స్ ఎక్కడ ఉన్నాయి సార్?

Mr. Speaker:- The Chief Minister is interested in personally answering the question. There is nothing wrong in it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– చేయనీయండి సార్ కాని మాకు అనుమానం ఎందుకు వచ్చిందంటే హెల్త్ మినిస్టర్ ఉండగా సి.ఎం. ఎందుకు చెప్పాలి అని అడిగాం. అందులో తప్పు ఏమి ఉంది?. ...

మినిస్టర్ స్పీకర్:– తప్పు ఏమి లేదు

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అయన మెన్షన్ ఎంత షార్ప్ మాకు తెలుసు. అయన మెన్షన్ షార్ప్‌గా ఉండబట్టే పెన్నులోటు వొడివి ముఖ్యమంత్రి అయ్యాడు

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.– నా మెన్షన్ ఎంత షార్ప్‌గా ఉందో నాకు తెలియదు కాని జనార్ధన్‌రెడ్డిగ్గారు మాట్లాడుతూ నాది షార్ప్ మెన్షన్ అని చెప్పినందుకు థాంక్స్. కాని అయనకు షార్ప్ మెన్షన్ లేకపోతే మాత్రం నేనేమి చేయలేను.

Mr. Speaker:- Please confine to the subject.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:– సార్, ఈ రోజు నేను ఇంతకుమునుపు చెప్పినట్లుగా, ఈ ప్రభుత్వం, విద్య, వైద్య రంగాలకు చాల ప్రాముఖ్యత ఇస్తున్నది. విద్యారంగంలో చాల మార్పులు తీసుకొని వచ్చిన విధంగానే, వైద్యరంగంలో కూడ రాష్ట్రంలో చాల మార్పులు తీసుకొని రావాలనే ఉద్దేశ్యంతో ఒక పాలసీ స్టేట్‌మెంటును మీ ముందు పెడుతున్నాను

ఈనాడు వైద్యరంగంలో చాల ప్రయివేట్ హాస్పిటల్స్ వస్తున్నాయి. అదేవిధంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వస్తున్నాయి. పేద వాళ్లకు ప్రాపర్ ట్రీట్‌మెంట్ ఉండాలని, పేద వాళ్లకు న్యాయం జరగాలని, ఆ పేదవాళ్ల సర్వీసు కోసం ఈ రోజు ఎన్నో డెసిషన్స్ తీసుకొన్నామని మీకు తెలియచేసుకొంటున్నాను.

గడిచిన 15 సంవత్సరాలల్లో వైద్య రంగంలో మన రాష్ట్రంలో కొన్ని గణనీయమైన మార్పుల్ని తీసుకొని రాగలిగాం ఈ రోజు మీరందరూ చూస్తే జీవిత కాలం 58 4 సంవత్సరాల నుండి 64·5 సంవత్సరాలకు పెరిగింది అదేవిధంగా అర్భక్వా డెత్‌రేటును కనుక మీరు చూస్తే 15 సంవత్సరాల మునుపు ప్రతి 1000 మంది ప్రజలకు మరణాల రేటు 10 4 ఉంటే ఈ రోజు 8·3కు తగ్గిందని మీకు తెలియచేసుకొంటున్నాను. అదే మాదిరిగా బర్త్ రేటు చూసినట్లయితే ప్రతి 1000 మంది ప్రజలకు జననాల రేటు 30·8 నుండి 22 7కు తగ్గిపోయిందని మీకు తెలియచేసుకొంటున్నాను ఆ విధంగా మనం భారతదేశంలో మూడవ స్థానంలో ఉన్నాం. ఆ విధంగా మనం చాలవరకు ప్రగతి సాధించుకొంటున్నామని మీకు తెలియచేసుకొంటున్నాను నేను ఇంతకు ముందే డిటేల్స్ మీకు ఇవ్వడం జరిగింది ప్రాథమిక ఆరోగ్య రంగంలో చూస్తే 1338 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 10,568 ఉపకేంద్రాలు ఉన్నాయి 140 సివిల్ ఆసుపత్రులు ఉన్నాయి. సెకండరీ రంగంల్లో చూస్తే, 17 జిల్లా ఆసుపత్రులు, 11 ఏరియా ఆసుపత్రులు, 113

12·20 సామాజిక ఆరోగ్య కెంద్రాలున్నాయని తెలియచేసుకొంటున్నాను.
మ.

మొత్తం రాష్ట్రంలో 7వేల మంది డాక్టర్లు ఉన్నారు వారు ఒక లక్షా 50వేల మందికి వికిత్స చేస్తున్నారు అయితే ఈ రాష్ట్రానికి యింకా పకడ్బందీగా మంచి క్వాలిటీ యివ్వాలనే ఉద్దేశంతో కొన్ని నిర్ణయాలు తీసుకుంటున్నాము అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్సులోనూ క్వాలిటీ పెంచి, రిలయబుల్ ప్రైమరీ హెల్త్ కేర్ ఉండాలని, మంచి బిల్డింగ్సు, ఎక్విప్‌మెంట్‌తో అప్‌గ్రేడ్ చేయాలని అనుకుంటున్నాం క్వాలిఫైడ్ డాక్టర్సును పెట్టి ఆ కార్యక్రమాన్ని చాలా ముందుకు తీసుకుపోతున్నామని తెలియచేసుకుంటున్నాను. 1995-97ల మధ్య 32 ప్రైమరీ హెల్త్ సెంటర్సును యివ్వడం జరిగింది. 1998-99లో యిప్పటికే బడ్జెట్‌లో 20 పెట్టాము ఇంకా 10 పెట్టి ప్రైమరీ హెల్త్ సెంటర్సును ముందుకు తీసుకుపోవాలనుకుంటున్నాము. ఎన్నో సంవత్సరాలుగా ప్రైమరీ హెల్త్ సెంటర్సులో క్లీనింగు లేకుండా ఆసుపత్రులు సరిగా ఉండకుండా, వెట్సోవాష్, సరైన బెడ్స్, మంచాలు, ఎక్విప్‌మెంట్, లేక చాల దయనీయమైన పరిస్థితులు ఉండేవి. జిల్లాకు ఒక కోటి రూపాయలు ఇచ్చి కొన్ని రిపేరు చేయగలిగాము అదే మాదిరిగా ఈరోజు 100 ప్రైమరీ హెల్త్ సెంటర్సులో రౌండ్ ది క్లాక్ సర్వీసు పెట్టి, మహిళలకు, డెలివరీ కేసులలోను, ఎమర్జన్సీ కేసుల్లోనూ ట్రీట్‌మెంటు యివ్వడంకోసం రూ 3 కోట్లు ఖర్చు పెడుతున్నామని తెలియచేసుకొంటున్నాను ఇవి యిమీడియట్‌గా ఆపరేషనులోకి వస్తాయి ఇవన్నీ కూడా రిమోట్ ఏరియాస్‌లోకి వస్తాయి. ఎక్కడైతే ఆసుపత్రులు అందుబాటులో లేవో అక్కడ కాన్‌సంట్రేట్ చేస్తున్నాము 1995-97లో మొట్టమొదటిసారిగా 7వేల మంది డాక్టర్లు వుండగా 818మంది డాక్టర్లును కొత్తగా రిక్రూట్ చేసుకున్నాం 640 మంది ఎ ఎస్ ఎం లను రిక్రూట్ చేయడం జరిగింది

ఈ సంవత్సరం నెలాఖరుకల్లా 1007 డాక్టర్లను రిక్రూట్ చేస్తున్నాము జూన్ లోపల 2,952 మంది పేరా మెడికల్ సిబ్బందిని రిక్రూట్ చేస్తున్నాం. రెండూ ఒకేసారి చేస్తే సుమారు 4వేల మంది డాక్టర్లు మరియు పేరా మెడికల్ సిబ్బందిని రిక్రూట్ చేసినట్లవుతుంది.

ఒక టి బి గురించి మేన తెలుసు విపరీతంగా స్ప్రెడ్ అవుతోంది చాలామంది బాధపడుతున్నారు. టి బి. వ్యాక్సిన్ కోసం యు.కె.ఎయిడ్ ఇవ్వడం జరిగింది అది ఈ సంవత్సరమే లాంచ్ చేస్తున్నాం ఈ కార్యక్రమాలకు రూ 100 కోట్లు ఖర్చు చేస్తున్నాం.

మలేరియా క్రింద 10 జిల్లాలకు ఐడెంటిఫై చేశాము ఈ 10 జిల్లాలల్లో రూ 60 కోట్లు ఖర్చుచేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం నుంచే అది స్టార్టు చేస్తున్నాం శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కర్నూలు, ఆదిలాబాదు, ఖమ్మం, వరంగల్, మహబూబునగరు, ఏ ఏ జిల్లాలలో అడవులు వున్నాయో ఆ ప్రాంతాలలో ఈ మలేరియా ఎక్కువ వస్తోంది అందువల్ల ఆ ప్రాంతాలను ఎక్కువగా తీసుకున్నాం. ఈ మలేరియాకు రూ 60 కోట్లు ఖర్చుచేసి మొత్తం ట్రీట్ చేస్తున్నాం

అదే మాదిరిగా ఎన్ని డెవలప్‌మెంట్లు కార్యక్రమాలు చేసినప్పటికీ పాపులేషను కంట్రోల్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు చూస్తే అన్ని రాష్ట్రాలలో, ముఖ్యంగా 1951లో తమిళనాడు, ఆంధ్రుల జనాభా 3.1 కోట్లు ఉండేది అది ఈనాడు తమిళనాడులో 6 కోట్లు అయితే మనం 7 6 కోట్లకు పెరిగే అవకాశం ఉంది ఈ విధంగా మన జనాభా పెరిగింది దానిని కంట్రోల్ చేయడానికి ఈ సంవత్సరం రూ 17 కోట్లు ఖర్చు చేస్తున్నాం కేంద్రంనుంచి వచ్చే డబ్బుతోబాటు యింకా ఎక్కువ ఖర్చుచేసి పాపులేషను కంట్రోల్ షీద ముందుకు పోవాలని చూస్తున్నాము. 1997-98లో 6.3 లక్షల స్టెరిలైజేషను ఆపరేషన్లు జరిగాయి ఈ సంవత్సరం' యింకా పకడ్బందీగా దానిని నిర్వహించడం కోసం రూ.120 చొప్పున ఒక్కొక్క బెనిఫిషరీకి యిస్తున్నారు ఎందుకంటే వారు పనికిపోకుండా 10 నుంచి 15 రోజులు ఈ కార్యక్రమంకోసం ఉంటున్నందున రూ 120లను రూ 500 లకు పెంచామని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు ఒక కొత్త ఆపరేషన్, 'లాపరోస్కోపీ' వచ్చింది 5, 10 నిముషాల్లో ఆపరేషను కంప్లీట్ చేసే అవకాశాలున్నాయి దీనిని కూడా నోటీసు చేయడం జరిగింది 1998-99లో 7.5 లక్షల స్టెరిలైజేషను కార్యక్రమం పెట్టుకున్నాం. రాష్ట్రంలో ఉద్ధృతంగా చేయాలనుకుంటున్నాము. స్టేట్ లెవెల్ కమిటీలు, జిల్లాలలో కమిటీలు వేశాము. మండల లెవెల్‌లో, గ్రామస్థాయిలో కమిటీలు వేసి ఈ కార్యక్రమం యింకా ముందుకు తీసుకుపోవడానికి అనేక చర్యలు తీసుకుంటున్నాము. ఈ రోజు బర్త్ రేటు మాత్రం 22 7 ఉంది. ఈ సంవత్సరంలో దానిని 21.7కి తగ్గించాలని అనుకుంటున్నాం మామూలుగా అయితే యిదే రేషియోలో పెరిగితే 2010వ సంవత్సరానికి 10 కోట్లకు పెరుగుతుంది. కాని ఈ విధంగా కంట్రోల్ చేసుకోగలిగితే 8.3 వద్దనే వుంటాం. ఆ విధంగా రాబోయే 12 సంవత్సరాలల్లో ఒక కోటి కంటే జనాభాను తగ్గించే అవకాశాలున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించి,

ప్రతీ ఎమ్మెల్యే, ప్రతి ఎం.పీ, ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా వుంటూ ఫ్యామిలీ ప్లానింగు యింప్లిమెంటు చేస్తూ సమాజంలో అందరికీ ఎగ్జాంపుల్‌గా వుండాలని, ఆ విధంగా ఎమ్మెల్యేలకు యాక్టుల్లో పెట్టిబోతున్నాం. మండల్ ప్రజా పరిషత్తులో పెట్టాం. ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉండకూడదని ఉంటే డిస్‌క్వాలిఫై అవుతారు. ఇదీ రెట్రాస్పెక్టివ్ కాదు. ప్రాస్పెక్టివ్‌గా వస్తుంది. ఇంకా డిసిప్లిన్ పెట్టుకుంటే బాగుంటుంది.

అదే మాదిరిగా ఫ్యామిటీ ప్లానింగు విషయంలో తల్లీ, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. రీ ప్రొడక్టివ్ చైల్డ్ హెల్త్ కింద రూ 219 కోట్లు ఖర్చుపెట్టి ఈ సంవత్సరం నుంచే స్టార్టు చేస్తున్నాం ప్రైమరీ హెల్తు సెంటర్లు ఉంటే అక్కడ మోడర్నయిజేషన్ కాని, అడిషనల్ యిన్‌ఫ్రాస్ట్రక్చరు యివ్వడం గాని, అదే మాదిరిగా ఎ.ఎన్.ఎం. సెంటర్లు, సబ్‌సెంటర్లులో రూమ్ములకావాలంటే కట్టించడం, డెలివరీల కోసం రూమ్ము కట్టించడం వీటికోసం ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని సెంటర్లు రిమోట్ ఏరియాస్‌లో ఈ కార్యక్రమాలను చేపట్టబోతున్నామని తెలియజేసుకుంటున్నాము. ఇవికాక, 1350 ప్రైమరీ హెల్తు సెంటర్లులో బిల్డింగ్లు కట్టడానికి, ఎక్విప్‌మెంటు అప్‌గ్రేడ్ చేయడానికి, యింకా యిన్‌ఫ్రాస్ట్రక్చరు కావాలంటే యివ్వడానికి రూ.250 కోట్లు వరల్డ్ బ్యాంకు ప్రాజెక్టులో ఏట్టాము అది యిప్పటినుంచే స్టార్టు చేస్తున్నాము. ఇంకా ఎక్కువ డబ్బులు కావాలంటే అవకాశాలున్నాయి, ఆ విధంగా షొవెడ్ చేయగలుగుతాము.

ఇక జన్మభూమి కార్యక్రమంలో సబ్‌సెంటర్లు అన్నీ రూ.34కోట్లు ఖర్చుచేసి బిల్డింగ్లుతో డెవలప్ చేస్తున్నాము. ఆ విధంగా ఈ సంవత్సరం ప్రైమరీ హెల్తుకేరులో రూ 850 కోట్లు దగ్గరదగ్గరగా ఖర్చు చేస్తున్నాము.

అదే మాదిరిగా కొన్ని ప్రాంతాలలో మాస్తున్నాము. డాక్టర్లు హెడ్ క్వార్టర్లులో ఉండటం లేదు. ఆసుపత్రులకు సరిగ్గా రావడం లేదు. వారిపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. సెపరేట్ రూల్స్ ఫ్రేం చేసి అవసరమైతే ఒక యాక్టు తీసుకువచ్చి డాక్టర్లు అక్కడే వుండే విధంగా వర్తులు తీసుకుంటాము. అదే మాదిరిగా ట్రైబల్ హెల్త్ సెంటర్లులో 250 మంది డాక్టర్లుకోసం, వారు యాక్టివ్‌గా ఉండటంకోసం అక్కడే వుండే నిమిత్తం నెలకు రూ.1500 అదనంగా యిచ్చే సౌకర్యం కల్పిస్తున్నాము.

ఇవన్నీ ప్రైమరీ హెల్తులో మాకాము ఇక సెకండరీ హెల్తు ఉంది. ఈ రోజు ప్రైమరీ హెల్తు విషయానికి వస్తే, హైదరాబాదు నిమ్స్, ఉస్మానియాలకు వస్తున్నారు. సెకండరీ హెల్తులో 162 ఆసుపత్రులలో రూ.608 కోట్లు ఖర్చు చేస్తున్నాము. ప్రాజెక్టు చాలా ముందుకు పోతోంది; దానిలో 40 యూడీ చేసి దగ్గర దగ్గరగా 210 ఆసుపత్రుల కోసం 2000వ సంవత్సరం నాటికి కంప్లీట్ చేస్తున్నాము. ఇందులో మేరు మాస్టర్, చాలా నియోజకవర్గాలలో రూ.2 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకూ డబ్బు ఖర్చు చేస్తున్నాము. ఆసుపత్రులలో ఇన్‌ఫ్రాస్ట్రక్చరు, బిల్డింగ్లు షొవెడ్ చేస్తున్నాము. సుమారు 1200 మెడికల్, పారా మెడికల్ సర్వెంట్లునూ ఎక్కువగా తీసుకుంటున్నాం. అడిషనల్ బెడ్లు 5వేలు యిందులోకి వస్తాయి.

12.30 మ.

ఏదయితే 200 బెడ్స్‌కుమించి ఉందో అక్కడ ఎడిక్షనీస్టేబర్‌ను పెట్టాలని అనుకొంటున్నాము. ఇంతవరకు డాక్టర్లు, మెడికల్ సూపరింటెండెంట్లు చూస్తున్నారు. వారు ఎడిక్షనీస్టేషన్ చేయలేకపోతున్నారు. అందువల్లన ఈ నిర్ణయం తీసుకొన్నాము. పెద్ద పెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పెడుతున్నాము కాబట్టి పేదవారికి ఉచితంగా ట్రీట్ చేయాలని అనుకొన్నాము. వెల్ఫేర్ కార్డు హోల్డర్లకు ఉచిత వైద్యం ఉంటుంది డబ్బువున్న వారిదగ్గర నామినల్‌గా ఛార్జీలు వసూలు చేయాలని అనుకొన్నాము. ఆ డబ్బు కూడా హాస్పిటల్స్‌కే ఇస్తాము. దానితో వారు పరికరాలకు గానీ, మందులు గానీ ఉపయోగించుకోవచ్చు. ప్రతి హాస్పిటల్లో వచ్చే డబ్బు ఉపయోగించే బాధ్యత వారిదే. ఒక్క పైసా వసూలు చేయకుండా పేదవారికి ట్రీట్‌మెంట్ ఇస్తామని తెలియజేస్తున్నాము. ఇదంతా కంప్యూటరైజ్ చేస్తాము. మానిటరింగ్ ఇంప్రూవ్‌మెంట్ సిస్టం పెట్టి ఎప్పటికప్పుడు నిర్వహణ మానిటరింగ్ చేస్తామని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఇలాంటి సెంటర్లు లాలూకా హెడ్‌క్వార్టర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను స్ట్రెంగ్థెన్ చేసి కొంత స్పెషాలిటీస్‌కు కావాలసిన ఎక్విప్‌మెంటు కూడా ఇస్తాము. కొన్ని ముఖ్యమయిన కేంద్రాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ప్రైవేటురంగంలో వున్నాయి. వారికి సహాయం చేయాలను ఉద్దేశ్యంతో స్పెషాలిటీస్ కేర్ క్రింద 34 టీచింగ్ హాస్పిటల్స్‌ను ఇంప్రూవ్ చేస్తున్నాము దీనికోసం 8 కోట్ల 50 లక్షలు ఇప్పటికే ఇవ్వడం జరిగింది. అవి ఇంప్రూవ్ చేస్తాము క్యాన్సర్ కోసం ఎం.ఎన్.జె ఇనిస్టిట్యూషన్‌ను హైదరాబాదులో అటానమస్ బాడీగా చేశాము దానికోసం బెలికోబాల్డ్ మిషన్‌కు ఒక కోటి రూపాయలు ఇచ్చాము. అది వచ్చింది మంగలగిరిలో యార్లగడ్డ వెంకన్నచౌదరి క్యాన్సర్ హాస్పిటల్‌ను ఒకప్పుడు ప్రైవేటుగా పెట్టాలని ఆలోచించారు. వారు చేయలేమని గవర్నమెంట్‌కు చెప్పారు. అక్కడ ఒక బెలికోబాల్డ్ మిషన్ ఎలాట్ చేశాము ఈ నెల నుండి వారు పని ప్రారంభిస్తారు ఎ పి ఇన్‌సెన్ బోర్డుకు కేంద్రం 10 కోట్లరూపాయలు, రాష్ట్రం పది కోట్ల రూపాయలు పెట్టాలని అనుకొన్నాము. ఇప్పుడు రాష్ట్రం ఇవ్వాల్సిన 10 కోట్లు ఇచ్చాము కేంద్రం నుండి త్వరలో వస్తున్నాము. హార్డ్, పెద్ద పెద్ద బిల్డింగులకు ఈ డబ్బు ఉపయోగిస్తామని తెలియజేస్తున్నాను. పెద్ద పెద్ద టీచింగ్ హాస్పిటల్స్‌లో 10 వేల 500 బెడ్స్ ఇచ్చేవారం. అది ఏ మూలకు చాలదు. ఆర్డినరీ బెడ్లు 10వేల 500 నుండి 1500 చేశాము సూపర్ స్పెషాలిటీ బెడ్స్ 25 వేలు. ఎక్యూట్ మెడికల్ కేర్, ఇన్సెంటివ్ కేర్ గురించి 30 వేలు పెంచామని తెలియజేస్తున్నాను. 10వేల నుండి 15,25, 30 వేల బెడ్స్‌గా పెంచామని తెలియజేస్తున్నాను. డయట్ ఛార్జీలు 10 రూపాయలు ఉండేవి. అధ్యక్షా, కొన్ని మంచి పనులు చేస్తే కొందరికి వినపడదు. కొంతమందికి అర్థం కాదు. డయట్ ఛార్జీలు రు 10 నుండి 15కు పెంచాము. ఉస్మానియా హాస్పిటల్, కార్డియాటిక్ సర్జరీ కిట్స్‌కు రు 35 లక్షలు ఇచ్చాము. స్కానింగ్‌కు ఉస్మానియా హాస్పిటల్స్‌కు, కర్నూలు హాస్పిటల్ రెండు యూనిట్లకు 2 కోట్లు ఇచ్చాము. నిమ్స్‌కు 5 కోట్లు ఇచ్చి 50 ఎడిషనల్ పేయింగ్ రూమ్స్ ఇస్తే వయబుల్ అవుతుందని 5 కోట్లు ఇచ్చాము. పాల్ రంగంలో ఈ మార్పులు తీసుకొని వచ్చాము. ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఆలోచిస్తే 15 సంవత్సరాలుగా రాష్ట్రంలో 1 మెడికల్ సీటు కూడా యాడ్ చేయలేదు. 120 మెడికల్ సీట్లు ఇప్పటివరకు యాడ్ చేశాము

తిరుపతిలో ఈ సంవత్సరం అదనంగా 50 సీట్లు వస్తాయి. ప్యారా మెడికల్ సర్వీసులు చూస్తే రూల్స్ లేవు. రెగ్యులేషన్స్ లేవు. గ్రేడ్‌లెన్స్ లేవు. దీనికి జస్టిస్ రామచంద్రరాజు కమిటీనివేసి రూల్స్, రెగ్యులేషన్స్ ఫైనలైజ్ చేసి ఈ సంవత్సరం ఎంత డిమాండ్ వుందో పరిశీలించి ప్రైవేటు సెక్టారులో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. అది కూడా ఈ సంవత్సరమే ఇస్తామని తెలియజేస్తున్నాను. షోసం గ్రాడ్యుయేట్లకు కూడా ఎడిషనల్ సీట్ల అవసరం ఉంది. అవి పెంచడంకోసం ఆలోచిస్తున్నామని తెలియజేస్తున్నాను. ట్రాన్స్‌పరెంట్‌గా అందరికీ ఆమోదయోగ్యమయిన పరిధిలో మెడికల్ కాలేజీలు, డెంటిస్ట్ కాలేజీలు ఇవ్వాలని జస్టిస్ మారుతిని ఛైర్మన్‌గా ఒక కమిటీని ఏర్పాటు చేశాము. సిమ్స్ డైరెక్టర్, ఎస్ టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో ఈ త్రీ మెంబర్ కమిటీని వేసి నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నెల్లూరు, ఏలూరులలో ఇస్తున్నాము డెంటల్ కాలేజీలు నల్గొండ, వరంగల్, తిరుపతి, విజయనగరం, ఒంగోలులో ఇస్తున్నాము. అనంతపూర్ మెడికల్‌కాలేజీని వేరే సొసైటీ క్రింద పెట్టాము. దానికి అన్ని సదుపాయాలు ఇస్తున్నాము. కాబట్టి ఈ సంవత్సరం 5 మెడికల్ కాలేజీలు, 5 డెంటల్ కాలేజీలు వస్తాయి. రాబోయే రోజులలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, డెంటల్ కాలేజీ ఫేజు మ్యానర్‌లో వస్తాయి. రాష్ట్రంలో డ్రగ్‌పాలసీ కూడా మారుస్తున్నాము. హాస్పిటల్స్ పెట్టాము గాని 5, 6 వందల కోట్ల రూపాయలు జీతాలకే ఖర్చు చేస్తున్నాము. 30 కోట్ల కంటే తక్కువ మందులకు ఇచ్చాము. మొట్టమొదటిసారిగా 30 కోట్ల నుండి 60 కోట్లకు దీనిని పెంచుతున్నాము అవసరం అయితే ఇంకొక 20 కోట్లు పెంచుతామని తెలియ జేస్తున్నాను. ఇదేకాకుండా మెడిసిన్స్‌లో కూడా కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి. మిస్‌యూజ్ ఉంది. దానిని సెంట్రలైజు చేశాము. మెడిసిన్స్‌లో ఏవయితే అవకతవకలున్నాయో అవి స్క్రీమ్‌లైన్ చేయాలని అనుకొన్నాము క్యాటిట్ మెడిసిన్స్, ట్రైంలీ రిక్వయిర్‌మెంట్ డ్రగ్స్ కావాలని అనుకొన్నాము. ఇంతకుపూర్వం హాస్పిటల్స్‌కు ఎన్ని మందులు కావాలో అవన్నీ వైద్యారోగ్యశాఖ నుండే పంపుతున్నాము. అది కూడా పద్ధతి ప్రకారం వారికి కావలసిన మందులు కాకుండా మన దగ్గర ఉన్న మందులు పంపుతున్నాము. ఈ సంవత్సరం ఆ పద్ధతి మార్చి వారికి ఒక పాస్‌బుక్ ఇచ్చి ఏ హాస్పిటల్‌కు ఎంత ఎలిజిబిలిటీ వుంటుందో ఇచ్చి పాస్‌బుక్‌లో ఎంట్రీ చేస్తాము. షెడ్యూలింగ్ గ్రూపును రాష్ట్రమంతటా పెడుతున్నాము. ఇవన్నీ కంప్యూటర్‌కు మానిటర్ చేసి బార్‌కోడ్ ఇచ్చి గవర్నమెంట్ ఎంబ్లిష్ పెట్టి బయట అమ్ముకొనే విధానం లేకుండా ఉంటుందని తెలియ జేస్తున్నాను. ప్యాకింగ్స్‌పైన కూడా కోడ్ ఉంటుంది. ఈ పద్ధతివలన జిల్లాల్లో ఎన్ని మందులు వున్నాయో తెలుస్తుంది. ట్రైం టు ట్రైం ఆ మందులు పంపడానికి అందుబాటులో వుంటాము. హాస్పిటల్స్‌లో మందులు లేకుంటే బయటనుండి కొనుక్కోవాలని పేషెంట్లకు చెబుతున్నారు. దీనివలన కొన్ని అపార్థాలు వస్తున్నాయి. ప్రభుత్వ సంస్థలలో మేము ఇచ్చిన మందుకాకుండా కొత్తమందు వాడాలంటే 10 శాతం డిస్కౌంటు సూపరింటెండ్‌కు ఇస్తున్నాము. కావాలంటే ఇమీడియట్‌గా కొనే అధికారం ఇచ్చామని తెలియజేస్తున్నాను చాలరోజులు ఆలోచించి చాలావరకు స్క్రీమ్‌లైన్ చేశాము. ఇది త్వరలోనే అమలవుతుంది. ఇవన్నీ ఉన్నా హాస్పిటల్స్ క్లీన్‌గా లేకపోతే శానిటేషన్ ప్రాపర్‌గా లేకపోతే ఇంకా రోగాలు పెరిగే అవకాశం ఉంది. హాస్పిటల్స్‌లో క్యాన్‌టీన్, స్టేకీల్‌స్టాండ్, మెడికల్ షాపులు

పెట్టుకోవాలంటే నామినేషన్ పైన ఫేవరిజం ఇచ్చారు. ఇది క్యాన్సిల్ చేసి ఆక్సెస్‌పెట్టి వచ్చిన డబ్బుహాస్పిటల్స్‌కు ఇస్తున్నాము. దీనివలన కొంత డబ్బు వచ్చే అవకాశం ఉంది. ఇది కాక యూజువల్ చార్జీలు వసూలు చేస్తున్నారు. ఆ డబ్బు ఖర్చు చేసి చాలా క్లీన్‌గా పెట్టాలని ఆలోచిస్తున్నాము. ఇప్పటికి చాలావరకు ఇంప్రూవ్ చేశాము. అవసరం అయితే, అక్కడ స్పాష్ చాలకపోతే కాంట్రాక్ట్ బేసిస్ మీద పెట్టుకొని ప్రభుత్వ హాస్పిటల్స్ పరిశుభ్రంగా పెట్టాలని ఇనస్ట్రక్షన్స్ ఇచ్చాము ఇవన్నీ ఎడ్వయిజరీ కమిటీ ఆలోచిస్తుందని తెలియ జేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రం మొత్తంమీద సభ్ సెంటర్స్, సెట్స్ పెట్టి గ్రూప్‌గా మంచి ఆదర్శంగా పనిచేసే ఒకరిని ఛైర్మన్‌గా పెట్టి కొంతమందిని మెంబర్స్‌గా చేయాలని భావిస్తున్నాము. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ అన్నింటికీ ఎం.పి.లను కమిటీ ఛైర్మన్‌గా, సెకండరీ హాస్పిటల్స్‌కు ఎం.ఎల్.ఏలను ఛైర్మన్లుగా, డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌కు జిల్లా కలెక్టరు, టీచింగ్ హాస్పిటల్‌కు సూపరింటెండెంట్‌ను పెట్టి ఈ కార్యక్రమం చేయాలని ఆలోచిస్తున్నాము.

12.40 మ. మెంబర్స్ కాంపోజిషన్ అంతా ఫైనల్ చేస్తామని తెలియజేస్తున్నాను. నా ఉద్దేశ్యం ఒకటే. మనం ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా – ఈ రోజు మీరు చూశారు. రు 850.00 కోట్లు ప్రైమరీ హెల్త్ కేర్‌కు ఖర్చు పెడుతున్నాము. సుమారు రు.600.00 కోట్లు సెకండరీ హెల్త్ కేర్‌కు, సూపర్ స్పెషాలిటీస్ మీద సుమారు రు.40–50 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఇన్ని డబ్బులు ఖర్చు పెడుతున్నా. ఈ పెట్టిన ఖర్చు సద్వినియోగం కావాలంటే, కమ్యూనిటీ పార్టిసిపేషన్ వుండాలి. ప్రజలు, ప్రజా ప్రతినిధులూ సహకరించాలి. అందుకని ఎక్కడికక్కడ అడ్వైజరీ కమిటీలను వేస్తున్నాము. 'మే' లో జన్మభూమి కార్యక్రమాన్ని పెట్టాము ఇందులో హెల్త్‌ను ఉధృతంగా ముందుకు తీసుకుపోవాలని, ప్రజలలో చైతన్యం రావాలని, బి.బి. మరియు బ్లైండ్‌నెస్‌ను పూర్తిగా ఎరాడికేట్ చేయడానికి ఒక ప్రోగ్రామ్ పెడుతున్నాం

జనరల్ హెల్త్ చూడడమే కాకుండా బి.బి. బ్లైండ్‌నెస్ ఉన్నచోట ఐడెంటిఫై చేయమన్నాము. ఒకవేళ రు.20.00, 30.00 కోట్లు ఎక్కువ అయినా, పర్మనెంట్ ట్రీట్‌మెంట్ ఇస్తాము. అవసరమైతే ఆపరేషన్స్ చేయిస్తాము. రేపు జరగబోయే జన్మభూమి కార్యక్రమంలో 3000 మంది డాక్టర్లు టీమ్‌గా వెళుతున్నారు. ఆ విధంగా డాక్టర్లను లీడ్‌చేస్తూ ఒక స్పెషల్ హెల్త్ క్యాంప్ పెడతారు.

బి.బి. బ్లైండ్‌నెస్‌ను స్క్రీనింగ్ చేయడంకోసం రాష్ట్రం మొత్తం మీద 13,000 పారా మెడికల్ టీమ్స్ వెళుతున్నాయి. వీరంతా ఐడెంటిఫై చేసిన తరువాత పి.హెచ్ సి.లలో మెడిసిన్స్ పెడుతున్నాము. ఆపరేషన్స్ కావాలంటే సెకండరీ హాస్పిటల్స్‌కు కాని, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌కు కాని, సూపర్ స్పెషాలిటీస్‌కు కాని పంపించి ఈ కార్యక్రమాలను పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

కాబట్టి హెల్త్ సెక్టార్‌లో చాలావరకు మార్పులు తీసుకువస్తాము. ఈ మార్పులు చేస్తే కొంతవరకూ ఉపయోగపడుతుంది. నేను ఈ శాసనసభ ద్వారా రాష్ట్రప్రజలకు

విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వం ఖర్చుపెట్టే డబ్బును సద్వినియోగం చేసుకుని, స్పెషలైజేషన్ చేసే విషయాన్ని గురించి అర్థంచేసి పూర్తిగా సహకరించాలని కోరుకుంటూ, విజ్ఞత కలిగిన శాసనసభ్యులు కూడా మీ మీ పరిధిలో ఏ విధంగా స్పెషలైజేషన్ చేయాలో సూచించి, సహకరించాలని కోరుకుంటూ ఆ విధంగా చేస్తారని ఆశిస్తూ మీ అందరి దగ్గరా సెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్యూ.

Mr. Speaker:- Only a simple clarification. No discussion please.

డా. డి.ఎస్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అందులో ప్రైమరీ సెక్టార్‌కు రు.800.00 కోట్లని, సెకండరీ సెక్టార్‌కు రు.608 కోట్లని సూపర్ స్పెషాలిటీస్‌కు రు 50.00 కోట్లని చెప్పారు ఇవన్నీ బడ్జెట్‌లో రిఫ్లక్ట్ కాలేదు ఏ విధంగా ఈ ఫిగర్స్‌ను చెప్పారో నాకు అర్థం కాలేదు. ఇక రెండో విషయం - 1007 డాక్టర్ పోస్టులను ఫిలప్ చేస్తామని చెబుతున్నారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఏప్రిల్ 30న రిటైర్ అవుతారు ఫస్ట్‌న నోటిఫికేషన్ ఇచ్చారు. 15వ తేదీ లాస్ట్ డేట్ అని చెప్పారు 23 నుండి 28 వరకు ఇంటర్వ్యూలు వున్నాయి. ముఖ్యమంత్రిగారేమో అంతా ట్రాన్స్‌పరెంట్ అని అంటారు. ఒక్కొక్క క్యాండిడేట్ దగ్గర నుండి రు 50,000/- చొప్పున తీసుకున్నారు. ఇది వాస్తవం. శాసనసభ్యులు చాలామందికి తెలుసు. ఇంత బ్లాంటెంట్‌గా రాష్ట్రాన్ని దోమ కుంటున్నారు. 4,000 మందిని ఇంటర్వ్యూకు పిలిచారు. 23 నుండి 28 వరకు ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. 5 రోజులు ఇంటర్వ్యూలు జరుగుతాయి ఒక్కొక్క రోజుకు 800 మందిని ఇంటర్వ్యూలు చేస్తారు మనిషికి రు 50,000/- చొప్పున వసూలు చేశారు ఈ డైరెక్టర్ 30వ తారీఖునాడు రిటైర్ అవుతారు బయట ముఖ్యమంత్రిగారు ఎక్స్‌టెన్షన్ ఇస్తారని చెబుతున్నారు.

Mr. Speaker:- That is not correct. That is not pertaining to the issue. You give notice under different Head. I will permit you.

డా. డి.ఎస్. రవీంద్రారెడ్డి:- ఇది ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ సర్. నేను వాస్తవాలే చెబుతున్నాను. ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ కాబట్టి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి. 30.4 98 నాడు డైరెక్టర్ రిటైర్ అవుతారు. 23 నుండి 28 వరకు ఇంటర్వ్యూలున్నాయి. రోజుకు 800 మందిని ఇంటర్వ్యూ చేస్తారు. ఆ విధంగా అపాయింట్ చేయదలిచారు. ఇది చాలా అన్యాయం. ఈ డైరెక్టర్‌గారికి ఎక్స్‌టెన్షన్ ఇస్తున్నారా, వసూలుచేసింది వాస్తవమా కాదా అనేది క్లారిఫై చేయాలి.

'నిమ్స్'లో డబ్బులు లేక పేషెంట్స్‌ను డిస్చార్జ్ చేస్తున్నారు. డైరెక్టర్‌గారు ఆవేదన వెలిబుచ్చారు. నిమ్స్ డైరెక్టర్‌గారి దగ్గర కూడా ట్రెజరీలో డబ్బులు తీసుకుంటున్నారని తెలిసింది. ఇంత దయనీయమైన పరిస్థితులలో ప్రభుత్వం ఉంది. ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి. ముఖ్యమంత్రిగారు మందులు మీరు బయట కొనుక్కోవలసిన అవసరం

లేదు హాస్పిటల్స్‌లో ఇస్తున్నారని చెబుతున్నారు నేను కర్నూలు, కడప, ఉస్మానియా ఆసుపత్రులలో మాసాను ఎక్కడా కూడా మందులు ఇవ్వడం లేదు ప్రతివోటా మందులు ప్రిస్క్రైబ్ చేస్తున్నారు.

M.. Speaker:- You come to the pont. Only clarification you have to seek.

(శ్రీమతి వై. సీతాదేవిచే అంతరాయం)

డా డి ఎల్ రవీంద్రారెడ్డి – వాస్తవ పరిస్థితిని గురించి నేను చెబుతున్నాను· Including Bandage cloth, everything they are prescribing to the patients. దయనీయమైన పరిస్థితులలో వున్నారు స్టేట్‌మెంట్ మాత్రం చాల చక్కగా వుంది దయచేసి ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేయాలి సఫ్‌సెంటర్లు బిల్డింగ్స్ కట్టామని అంటున్నారు ఎన్ని సబ్ సెంటర్లలో ఎ ఎన్·ఎం·లు వున్నారు? కడప జిల్లాలో అయితే ఎ ఎన్ ఎం లు లేరు మేము డి డి ఆర్ సి మీటింగులో అరచి అరచి మా గొంతు ఎండిపోయింది పొల్ట్ మినిస్టర్‌గారే మాకు ఇన్‌ఛార్జ్ మహానుభావులు, వారేమి చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదు వారు క్లారిఫై చేయాలి

'స్విమ్స్'లో అడిషనల్ సీట్లు వచ్చేటట్లు ఎస్·వి· రుయా ఆసుపత్రితో అగ్రిమెంటు కుదుర్చుకుని 50 అడిషనల్ సీట్లు వస్తాయని చెప్పి చాలామంది స్టూడెంట్స్‌కు ఆశ కల్పించారు ఇవి వస్తాయని అంటున్నారు· వస్తాయా లేదా అనేది ముఖ్యమంత్రిగారు చెప్పాలి. ముఖ్యమంత్రిగారి సొంత జిల్లాలోని తిరుపతిలో ఇవ్వడంలేదు అక్కడ 5 మంది డాక్టర్లు, పారా మెడికల్ స్టాఫ్ ఖాళీగా కూర్చున్నారు. దయచేసి దీనిని కూడా రెక్టిఫై చేయాలని కోరుతున్నాను

డా ఆర్ రషీంద్రనాథ్‌రెడ్డి(తెనాలి)– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను నేను బలపరుస్తున్నాను ముఖ్యంగా one or more suggestions only I wanted to give. మనం సూపర్ స్పెషాలిటీలకు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం· మంచిదే అయితే మీద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేసేది ఏమిటంటే, గ్రామస్థాయిలో ఈనాడు పి హెచ్ సి·లలో కామన్ మినిమమ్ డ్రగ్స్ లేవు ఉదాహరణకు గ్రామస్థాయిలో వుండే పిల్లలకు విటమిన్–ఎ డెఫిషియన్సీ వుంటుంది మహిళలలో 'ఎనీమియా', కామన్ డిసీజ్ మామ్మూలుగా పిప్పి కుక్క కరిస్తే ఇచ్చే మందు – షీటన్నిటికి పి·హెచ్ సి·లలో ఎక్కువ ఖర్చుపెడితే గ్రామస్థాయికి వైద్యసౌకర్యం తీసుకు వెళ్ళవచ్చు, మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని గ్రామస్థాయిలో పి·హెచ్·సి లలో మందులు ఇవ్వడానికి, తగిన మోతాదులో డబ్బులు ఖర్చు పెట్టడానికి హృదయ పూర్వకంగా కోరుకుంటున్నాను·

శ్రీ వంకా సత్యనారాయణ – అధ్యక్షా, సి ఎం గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చాలా బాగుంది. ఈ స్టేట్‌మెంట్ అమలు జరపాలని మేము కోరుతున్నాము. షి పొష్ సి లను స్ట్రెంగ్థెన్ చేయాలి. వాస్తవంగా పేద ప్రజలకు అందుబాటులో వుండేవి అవే. ప్రతి మండల హెడ్‌క్వార్టర్స్‌లో హాస్పిటల్స్ నిర్మాణం చేయాలి హాస్పిటల్స్ వున్నచోట మందులు లేవు మందులు ఉన్నచోట డాక్టర్లు లేరు అందుచేత ప్రతి మండలంలో ఒక హాస్పిటల్, డాక్టరు, దానికి తగిన మందులు ఉన్నప్పుడు ఈ మంచి ఉద్దేశ్యం అమలు జరుగుతుంది. ఇంతవరకూ ఎన్ని మండలాలల్లో హాస్పిటల్స్ వున్నాయి. ఎన్నిచోట్ల కట్టబోతున్నారు అనేది ఇందులో లేవు. వారు వివరణ చెప్పాలని కోరుతున్నాను నేను ఎక్స్‌పీరియన్స్ వున్న పేషెంట్‌ను, డాక్టర్‌కంటే ఎక్స్‌పీరియన్స్ వున్న పేషెంట్ బాగా చెప్పగలడు. రు 30,000/– ఒక బెడ్‌కు ఖర్చు పెడుతున్నాం అని చెబుతున్నారు కాని, నిమ్స్‌లో మాత్రం ఆ పని చేయడం లేదు, ప్రతీది సి ఎం ఫండ్ నుండి తీసుకురమ్మని చెబుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు – అంతా జరుగుతూ వుంటే నేను స్టేట్‌మెంట్ ఇవ్వనక్కరలేదు. It is a new policy. రెండు, మూడు నెలల్లో వస్తుందని చెబుతున్నాను. రు 10,000/– బెడ్‌కు ఇస్తుంటే రు 15,000/–, రు 25,000, రు 30,000 ఇప్పుడు చేసాము 15 రోజులలో ఇంప్లిమెంట్ చేస్తాము. అంతే కాని, అంతా బాగా జరుగుతోందని చెప్పవలసిన అవసరం లేదు. మేము అన్నీ కొత్త ప్రపోజల్స్ పెట్టాము. 1, 2 నెలలలో ఇంప్లిమెంటేషన్‌కు వస్తాయి

శ్రీ వంకా సత్యనారాయణ – అమలు జరగాలనే కోరుకుంటున్నాం అది అమలు జరిగితే అంతా అద్భుతంగా ఉంటుంది ముందుకు వెళతాము ఈనాడు వున్న కండిషన్స్ ఏమిటంటే, వాస్తవంగా మందులు లేవు. బ్యాండేజ్ కూడా కొన్నిచోట్ల తెమ్మనోమంటున్నారు అందుకని . . .

Mr. Speaker:- Why do you go to the past? That is the old issue.

(అంతరాయం)

12.50 మ. | శ్రీ జక్కా వెంకయ్య:– గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరోగ్యానికి సంబంధించి అంటే స్టేట్‌మెంట్ మొదలయినవాటి గురించి కొన్ని రాయితీలు ఇస్తూ చేసిన ప్రకటన సంతోషంగా ఉంది. ఆ ప్రకటనల్లో కూడా కొన్ని లోపాలు లేకపోలేదు. వాటిని దిద్దుకుంటేనే తప్ప అసలు ఏ ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి పాలసీ ప్రకటించారో అది నెరవెరదు ముఖ్యంగా అన్నిటికన్నా ఎక్కువ ఈ హెల్త్ గ్రెడ్‌స్కీమ్ 1997 నుండి దేశంలో ఈ స్కీమ్‌ని అమలుజరిపారు మన రాష్ట్రంలో 1991 నుండి రద్దు చేశారు. ఆ స్కీమ్‌ని పునరుద్ధరిస్తారా? కేంద్రప్రభుత్వం ఇస్తున్నదానిని మన రాష్ట్రం వదిలివేసింది. హెల్త్ గ్రెడ్ స్కీమ్ కమ్యూనిటీ హెల్త్ అవేర్‌నెస్‌ని క్రియేట్ చేయడానికి, అభివృద్ధి చేయడానికి ఎంతగానో తోడ్పడుతుంది. ఆ స్కీమ్‌ని పునరుద్ధరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

ఇక రెండవ విషయం ఓరియంటేషన్ అంతా కూడా ట్రీట్‌మెంట్ మీద క్యూర్ మీద ఉంది ఓరియంటేషన్‌ని జన్మభూమి కార్యక్రమంలో ప్రివెన్షన్‌కి ఇవ్వాలని కోరుతున్నాను. వ్యాధికెడ్ వాటర్, డ్రైనేజీ పనులు మస్కిటో ఎరాడికేషన్, శానిటేషన్ వీటిమీద ప్రైమరీ హెల్త్ వికేష్ చేయడానికి అవసరమయిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను మూడవ విషయం పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనింగ్ చేసేవారు సమ్మె చేస్తున్నారు. వారు సదరు ఉత్తర్వును అమలుచేయమని అంటున్నారు. వారికి సెలకు ఇంత ఇవ్వడానికి అని ప్రతిపాదన పంపారు అది తమద్వారా వారికి పంపిస్తున్నాను

మిస్టర్ స్పీకర్ – సమ్మె చేయడానికి దీనికి సంబంధం ఏమిటి? మీరు నాకు పంపించండి నేను ప్రభుత్వానికి పంపిస్తాను.

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి:– సమాజ జీవనంలో విద్యతోబాటు వైద్యం కూడా చాలా ప్రధానమయినది. ప్రభుత్వం దీనిని గుర్తించడం హర్షణీయమైన విషయం. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రిగారు ఈనాడు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది దానికి నిధులు కేటాయిస్తామని చెప్పారు స్టేట్‌మెంట్ ఇవ్వడం, అది వారు కమాండింగ్ వాయిస్‌తో అందరిని కన్విన్స్ చేసే విధంగా ఉంది అదంతా ఎంతవరకూ అమలు జరుగుతుందనేది చూడాలి. చర్యలు తీలకించాలి. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్‌లో వైద్యసదుపాయాలు అందరికి అందించాలనే ఉద్దేశ్యంతో ఇన్ని కాలేజీలు శాంక్షన్ చేస్తున్నామని చెప్పారు ఈ కళాశాలల్లో చదివే విద్యార్థుల అర్హతలు గుర్తించాలి దానికి అతీతంగా సీట్లుకేటాయింపు జరగాలి ఈ కళాశాలల్లో చదివిన డాక్టర్లకు ప్రభుత్వం గ్రామస్థాయిల్లో ఉద్యోగాలు ఇచ్చి వారిని సదరు ఆరోగ్య కేంద్రాలలో కూడా నియమించడం జరుగుతుందా? కళాశాలలు ఎక్కువ చేసినంతమాత్రాన రోగుల వ్యాధులను తగ్గించడం జరుగుతుందా? గిరిజన స్థాంతాలలో ప్రభుత్వం చెప్పినట్లు తగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? ఉదాహరణకు నా నియోజకవర్గంలో మండలాలలో ఉన్న, అన్ని గిరిజన ప్రాంతాలలోని గ్రామాలలో దాదాపు 12 కి మీ 20 కి మీ. వరకూ వైద్య సదుపాయానికి వెళ్లవలసి ఉన్నది. ప్రతి మండల కేంద్రంలోబాటు నాలుగైదు గిరిజన ప్రాంతాలలో ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటుచేస్తారా? చెన్నారెడ్డిగారి హయాంలో పాత 'షోర మండలం' లో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పటినుండి ఇప్పటివరకూ వచ్చిన ముఖ్యమంత్రులందరూ పునాది రాళ్లు వేశారు కాని, ఆ పడకల ఆసుపత్రిని పూర్తిచేయలేదు ప్రభుత్వం వెంటనే అందుకుగాను తగు చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఉంది.

ఇక దోమల విషయాలనికి వస్తే అవి చాలా ఎక్కువగా ఉన్నాయి వాటివల్ల మలేరియా వస్తుంది దీనికోసం ప్రభుత్వం ఎంత కేటాయిస్తున్నది ప్రథమంగా ఈ దోమలను నివారించడంకోసం ప్రభుత్వం ఏమీ జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ విషయంలో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. నేను ఇంకొక విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ఎన్.టి. రామారావుగారు ఎంతో ఆశతో వారి భార్య పేరుతో క్యాన్సర్ ఆసుపత్రిని నియమించాలని ప్లాన్‌చేశారు. ఆవిడ స్మృతికి వీవ్నాంగా పేదవారికి ఈ క్యాన్సర్ ఆసుపత్రిని అంకితం చేసి, వైద్యాన్ని అందించాలనే అనుకున్నారు ఈ ఆసుపత్రి నిర్మాణం నగంవరకూ వచ్చి

ఆగిపోయింది వారి ఆశలకు అనుగుణంగా వారి భార్యపేరుతో పాడుబడ్డ ఇ నిర్మాణాన్ని ప్రభుత్వం తీసుకొని పూర్తిచేయించి పేదలకు అంకితం చేయించాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మనిషికి అసలు ఆరోగ్యమే మహాభాగ్యము. గౌరవ ముఖ్యమంత్రిగారు వైద్య విషయంలో తీసుకొన్న ప్రకటనను నేను సమర్థిస్తున్నాను. గతంలో కూడా చెప్పడం జరిగింది. హైదరాబాదు నగరం విషయానికి వస్తేనట్లయితే, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ గాంధీ జనరల్ హాస్పిటల్ చూసినట్లయితే, ఈ సి టి స్కానింగ్ మిషన్ ఉస్మానియా ఆసుపత్రికి మాత్రమే ఇచ్చారు. గాంధీ హాస్పిటల్‌కి ఇవ్వలేదు. చియచేసి గాంధీ హాస్పిటల్‌కి ఇవ్వమనండి దానిపోబాబు ఆంధ్రరాష్ట్రంలో అన్ని కార్పొరేషన్ జనరల్ హాస్పిటల్స్‌లో ఈ సి టి స్కానింగ్ అవసరాన్ని గుర్తిస్తారా? 'నిమ్స్' విషయానికి వచ్చినట్లయితే, అక్కడ డాక్టర్లు, అంధోళన చేస్తున్నారు. డబ్బులు తక్కువ. గ్రాంట్లు తక్కువ వస్తున్నాయి రోగులు ఎక్కువగా ఉన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద చాలామంది వస్తున్నారు అక్కడివారు ఇది తట్టుకోలేకపోతున్నారు. రు. 5 కోట్లు బడులు రు 10 కోట్లు ఇస్తే బాగా ఉంటుంది. ఇది మా సూచన. రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో 125 అదనపు సీట్లు అని అన్నారు తిరుపతిలోని వెంకటేశ్వర వైద్య కళాశాలలో 50 సీట్లు అన్నారు, ఈ 175 మెడికల్ సీట్లు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమా? ఇండియన్ మెడికల్ కౌన్సిల్ క్రింద వీటికి అనుమతి వచ్చిందా ఇందుకు కావలసిన అదనపు సిబ్బంది నియామకం జరిగిందా? ఈ సీట్లకుగాను అడ్మిషన్లు ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? ఎంతోమంది మంచి విద్యార్థులకు మనం కోల్పోతున్నాము. ఎందుకంటే వారంతా ప్రక్క రాష్ట్రాలకు సీట్లకొరకు వెళ్లడం జరుగుతోంది. ఈ 175 సీట్లు పెంచినా ఇంకా ఇవ్వడం లేదేమిటి?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ స్టేట్‌మెంట్ అంటే ఈ పాలసీ చాలా బాగా ఉంది కాని బడ్జట్‌లో దీనికి డబ్బులు కేటాయించలేదు. ఎక్కడి నుండి డబ్బులు కేటాయిస్తారో క్లియర్‌గా చెప్పమనండి. రెండవది ఈనాడు డాక్టర్ల నియామకం జరుగుతోంది. మధ్యతరగతి డాక్టర్లకు సంబంధించి అపాయింట్‌మెంట్ విషయంలో రు 50,000/–వరకూ అడుగుతున్నారు. అది నిజం. నాకు తెలుసు, ఈ స్టేట్‌మెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగారు చదివి వినిపించారు. కాని ఈ డాక్టర్ల పరిస్థితి చూసినట్లయితే దినసరి భత్యంలో పనిచేసే కూలీలుగా రోజుకు రు.90/– చొప్పున ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్నవారు అన్నారు. ఇప్పటివరకూ వారికి రెగ్యులర్ అపాయింట్‌మెంట్ లేదు. వారు ఐదారు సంవత్సరాల నుండి అలాగే ఉన్నారు.

(శ్రీ షి, వంద్యశేఖర్ అధ్యక్ష స్థానములో ఉన్నారు).

1.00 మ, | హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తమరు ఒక సిటీ స్కాన్‌మెషీన్ ఇస్తామని అన్నారు 'నిమ్స్'కి 5కోట్ల రూపాయలు ఇస్తున్నారు. ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి హైదరాబాద్ ప్రజలే కాక, మహారాష్ట్ర, కర్నాటక, బొంబాయి తదితర ప్రాంతాలనుండి కూడా వస్తున్నారు. నూటికి నూరు శాతం భేదవారే వస్తున్న దృష్ట్యా 10 కోట్ల రూపాయలు ఈ ఉస్మానియా ఆసుపత్రికి ఇవ్వండి. ఈ ఆసుపత్రిలో బిల్డింగ్ పడిపోయేదశకు వచ్చింది. డ్రైనేజీ పొంగుతోంది వినాడో ఉస్మానియా

ఏర్పాటు చేసిన ఎక్స్‌పర్ట్ యూనిట్ ఇంకా ఉంది ఇంతవరకు క్రొత్తవాళ్లంటు తీసుకురాలేదు దీని విషయమ్మీద కూడా ఆలోచించండి; క్రొత్త బిల్డింగ్స్ నిర్మించండి· కార్డియాలజీ మరియు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ విషయమ్మీద అన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పించండి ఈ ఆసుపత్రికి 10 కోట్ల రూపాయలు ఇవ్వండి· ప్రభుత్వం అపోలో సి·డి ఆర్ తదితర ఆసుపత్రులనే ప్రోత్సహిస్తోంది, ప్రభుత్వ ఆసుపత్రులను ఎందుకు అంతగా ప్రోత్సహిస్తోందో అర్థం కావడం లేదు;

(అంతరాయం)

ఛైర్మన్:– ఇవన్నీ డిమాండ్స్ వచ్చినప్పుడు మాట్లాడండి

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.– యునాని ఆసుపత్రులు కూడా మెడికల్ అండ్ హెల్త్ క్రిందే వస్తాయి· రాష్ట్రం మొత్తంమీద ఒకటే యునానీ ఆసుపత్రి ఉంది యునానీ పాలసీ క్రింద మీరు ఏమి చెప్పలేదు· దీని విషయమ్మీద చెప్పండి ఘీరు షఫీ కుజ్జమాన్, ఐ;ఎ;ఎస్;ని మైనారిటీ శాఖనుండి ట్రాన్స్‌ఫర్ చేశారు హెల్త్ శాఖకు వేశారు; అయనను ఒక మూలకు పెట్టారు; రాష్ట్రంలో కేవలం ఇద్దరే మైనారిటీకి చెందిన ఐ;ఎ ఎస్· అధికారులు ఉన్నారు·

(అంతరాయం)

షఫీకుజ్జమాన్ గార్ని ప్రక్కకు పెట్టారు·

ఛైర్మన్:– ఆష్ కిదర్ కారెహే క్లారిఫికేషన్ అడగండి· మైనారిటీల విషయం ·

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.– ఈ ప్రభుత్వం బి·జె పి·కి సపోర్ట్ చేసిన తరువాత ·;;;

అంతరాయం)

డా·అబ్దుల్ రహమాన్, ఎస్(విశాఖపట్టణం–1):– స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటిగా ఒక ముఖ్యమంత్రిగారు మెడికల్ అండ్ హెల్త్‌పైన ఎంతో శ్రద్ధ తీసుకొని ఈ పాలసీ స్టేట్‌మెంట్ ఇచ్చినందుకు ఒక డాక్టరుగా నేను అభినందిస్తున్నాను· రెండు, మూడు జిల్లాలకొక అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ని పెట్టడం సమంజసమే· కానీ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ని వాళ్ళ మెడికల్ వారిని వేస్తే there will be a confrontation between medical and non-medical personnel.క్వాలిఫైడ్ డాక్టర్స్ ఉంటారు· వారిని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్‌గా వేస్తే బాగుంటుంది, ఫి హెచ్·సి· ఆసుపత్రులలో అడ్వయిజరీ కమిటీలలో ఎం·ఎల్·ఎ·లను నియమిస్తున్నందుకు అభినందిస్తున్నాను· కె·జి;హెచ్; టీచింగ్ ఆసుపత్రి నా నియోజకవర్గంలో ఉంది; డాక్టర్‌గా నాకు తెలిసినంత కూడా మా సూపరింటెండెంట్‌కి తెలియదు; ఎక్కడైతే టీచింగ్ ఆసుపత్రులు ఉన్నాయో అక్కడ ఎం;ఎల్·ఎ·లను పెట్టాలని కోరుతున్నాను; సూపరింటెండెంట్‌గా వేస్తే నేను

వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను · సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా కె·ఐ·హెచ్ ని మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేయడం జరిగింది· దీని గురించి ముఖ్యమంత్రిగారు 10 కోట్ల రూపాయలు గ్రాంట్‌చేసి మంజూరు చేయాలని కోరుతున్నాను· ఉత్తర – ఆంధ్రా తీరములో వేలాది మంది క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాద్, బొంబాయి తదితర ప్రాంతాలకు వెళ్లి చూపించుకోవాల్సి వస్తోంది· నా నియోజకవర్గంలోని కె·ఐ·హెచ్· ఆసుపత్రికి కోబాల్ట్ థెరపీ యూనిట్‌ను ఏర్పాటుచేయాలని కోరుతున్నాను టి డి· కంట్రోల్ బోర్డుగ్రాం క్రింద 7 జిల్లాలను మీరు తీసుకున్నారు· చాలా సంతోషం ఒ డి·ఎ· క్రింద తీసుకొన్నారు దీంట్లో విశాఖపట్నం లేదు· దీనిని ఇంక్లూడ్ చేస్తే ఉత్తరాంధ్ర ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

Smt. Y. Sita Devi:- The recent World Health Organisation report has stated that India is the second largest carrier of AIDS disease. About that aspect nobody has mentioned. You have created A.P. State Illness Assistance Fund in the Teritiary Sector. What I suggest to the C.M. is that this particular Fund may be made tax free and should also cover the AIDS programme in the rural areas for testing blood samples. Now, AIDS is a Tabu and stigma for everybody. I have come to know that in Gudivada we are having carriers. Upto 300 people have been identified. But, there is no medical care and testing of blood. This is one of the most important things. I hope they will take up this alongwith this Policy decisions, which is excellent.

శ్రీ ఎస్ రాఘవరెడ్డి:– అధ్యక్షా, గ్రామస్థాయిలో కొంత మెడికల్ సిబ్బంది ఉన్నారు· వారు పనిచేయడం లేదు, అసలు వారు గ్రామాలలో ఉండడం లేదు· గ్రామ స్థాయిలో కమిటీ వేసి ఆ కమిటీ షీల్డిని అజమాయిషీ చేసేవిధంగా చేయండి· దయచేసి ఈ విషయమ్మై ఆలోచించాలని కోరుతున్నాను

శ్రీ కె· సుబ్బరాజు (విజయవాడ–వెస్ట్):– గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సూచనలో అన్ని భాగాలు ఉన్నాయి· ఈ రోజు ప్రధానంగా ఆసుపత్రుల్లో అసిసేతి షీలయ తాండవం ఆడుతోంది, వేదవారు మాత్రమే ఈ ఆసుపత్రులకు వెళుతున్నారు· అక్కడ లంచాలు ఇవ్వనిదే పనులు జరగడం లేదు, దీనిని నివారించడానికి ప్రయత్నం చేస్తారా?

1·10 మ్· | ఇలాగే దేశీయ వైద్యం గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రివర్యులు మాట్లాడలేదు· ఈ ఆయుర్వేద వైద్యానికి సంబంధించి విద్యార్థులు ఉత్పత్తి అవుతున్నారు, కానీ పోస్టులు భర్తీ చేయబడడం లేదు· ఇలాగే విజయవాడలో ఎన్·టి·రామారావుగారు విశ్వాన్ని ప్రారంభించారు· ఇప్పుడు దాని పరిస్థితి ఎప్పటిలాగానే ఉంది· దానిని పూర్తిచేసేందుకు ఏదైనా ప్రణాళిక ఏర్పాటు చేస్తారా అని తమద్వారా అడుగుతున్నాను·

శ్రీ కె·సి· దివాకరరెడ్డి:– ముఖ్యమంత్రిగారి రిలీఫ్ ఫండునుంచి వైద్యంకోసం ఆర్డర్స్ యిచ్చినప్పటికీ కూడా హైదరాబాదులో హాస్పిటల్స్‌వారు అనర్ చేయడంలేదు దయచేసి ముఖ్యమంత్రిగారు షినాలండి· వారు ఏదో పనిలో ఉన్నారు· ముఖ్యమంత్రిగారి రిలీఫ్ పండుమంచి ఆర్డర్స్ యిచ్చి ప్రయివేట్ హాస్పిటల్స్‌కు పంపినప్పటికీ ఆ యాజమాన్యం వారు దానిని అనర్ చేయడం లేదు· ఈ విషయం తమరి దృష్టికి వచ్చిందా లేకపోతే నేను చెప్తున్నాను· ఉదాహరణకు సత్యా కిడ్నీ హాస్పిటల్ వారు సి·ఎం రిలీఫ్ ఫండ్ ఆర్డర్స్‌ను అనర్ చేయలేదు· ఇలాంటివి చాలా వున్నాయి· మరి వాటిపై దయచేసి చర్యలు తీసుకోవల సిందిగా మనవిచేస్తున్నాను· అలాగే హాస్పిటల్స్‌లో నోర్మ్స్‌లన్నింటికీ ఆక్షన్ వేస్తున్నారా లేదా అన్న విషం కూడా తమరు తెలుపాలని కోరుతున్నాను

చైర్మన్:– మెడికల్ డిమాండు ఉంది· అందులో మీరు మాట్లాడండి ఇది స్టేట్‌మెంట్ మాత్రమే·

(అంతరాయం)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఇప్పుడు రవీంద్రరెడ్డిగారు మాట్లాడుతూ ఫిగర్స్ అన్నీ బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ కాలేదు అన్నారు· ఎలా వస్తాయని అడిగారు సెకండరీ హెల్త్ కేర్ క్రింద 608 కోట్ల రూపాయలు యివ్వడం జరిగింది· అది 4,6,7 సంవత్సరాల కోసం యిచ్చిండి· దీనికి ప్రపంచబ్యాంకు ఎయిడ్ కూడా వస్తున్నది· ఇప్పుడు 1997లో మొదలు పెట్టాము· దానికే కార్నెట్ పెట్టుకుని వచ్చే సంవత్సరానికల్లా పూర్తి చేయాలని కూడా అనుకోవడం జరిగింది టెండర్స్ పిలిచాము· ఎస్టిమేషన్ పూర్తిచేశాము కొన్ని హాస్పిటల్స్ ఆపరేషన్‌లోకి వచ్చాయి· వీటన్నిటిని కంప్లీట్ చేస్తాము·

అదేమాదిరి ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్స్‌కు ఎక్కడ నుంచి డబ్బులు వస్తాయని అడిగారు· ఇందులో క్లియరేగా ఉంది· 250 కోట్ల రూపాయలను యిచ్చాము· అది ఎకనమిక్ స్ట్రక్చర్ క్రిందకు వస్తుంది· వాళ్లు నాకు ఒక ఫ్లెక్సిబిలిటీ యిచ్చారు 2,300 కోట్ల రూపాయలలో ఏ సెక్టారుకైనా 15 శాతం ఫ్లెక్సిబిలిటీ యిచ్చారు అయితే ఇంకో 50 కోట్ల రూపాయలు యిస్తే, 300 కోట్ల రూపాయలతో దానిని చేస్తాము· ఇప్పుడు సత్యనారాయణగారు చెప్పారు· చాలా హాస్పిటల్స్‌కు బిల్డింగ్స్ లేవని, నిజమే: సుమారు 622 హాస్పిటల్స్‌కు బిల్డింగ్స్ లేవు మొత్తం 1350 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ వుంటే వాటిలో 622 సెంటర్స్‌కు బిల్డింగ్స్ లేవు అయితే రాబోయే సంవత్సరానికి మొత్తం అన్ని సెంటర్స్‌కు బిల్డింగ్స్ యిస్తున్నాము· ఇంకా ఎక్కువ ఉంటే వాటికి కూడా యిస్తామని తెలియజేసుకుంటున్నాను We will complete that.

హెల్త్ డైరెక్టర్ రిక్వెర్ కావేతున్నారు· అతను చాలా కరఫ్ట్ అనీ అన్నారు· ఎవర్నైనా రిక్వెర్ కాదోయే ఫీల్డ్‌లో ఉంటే, ఒక సంవత్సరం క్యూషియల్ డెసిషన్స్ తీసుకోకుండా తరువాతి వ్యక్తికి వదలి వేయవలసిన అవసరం ఉందని తెలిపాము 5,6 కమిటీలు ఉన్నాయి· అందులో ఆయన సభ్యుడు అయినప్పటికీ వారికి రిక్రూట్‌మెంట్‌తో ఎటువంటి సంబంధం ఉండదు· వారిని రిలీఫ్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను·

డా. డి ఎఫ్ రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, వారికి ఎక్స్‌టెంక్షన్ యిస్తున్నారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు – ఎక్స్‌టెంక్షన్ యివ్వడమూ లేదా అన్నది నా డిస్క్రిషన్ అది నేను యిక్కడ చెప్పవలసిన అవసరం లేదు రిక్రూట్‌మెంట్ పాలసీలో వారికి సంబంధం ఉండదు. ఎంతవరకు చెప్పాలో అంతవరకు చెప్పాను

సిమ్స్ ఫైనాన్స్ ప్రాబ్లం కలిగి ఉందన్నారు ఇటీవల దాని గూర్చి పేపర్స్‌లో కొన్ని బెటిమ్స్ వచ్చాయి నిన్న, మొన్న నేను మీటింగు పెట్టడం జరిగింది అందులో వారికి ఎంత డబ్బు యివ్వాలో తెలుసుకుని వారికి ఆ డబ్బు యివ్వడం జరిగింది ఈ రోజు మీరు అలోచిస్తే, పోయిన సంవత్సరం 7 కోట్ల రూపాయలు యిచ్చాము ఆ సంవత్సరమే ఇంకో 3 3 కోట్ల రూపాయలు యిచ్చాము సి ఎం రిలీఫ్ ఫండునుంచి గానీ, మిగతా ఏజన్సీల నుంచి గానీ వారికి రావలసిన డబ్బులు కొరకు 3 5 కోట్ల రూపాయలను రిలీజ్ చేయడం జరిగింది అధికాకుండా పేయింగ్ రూమ్స్‌కు 5 కోట్ల రూపాయలు కావాలని వారడిగారు దానిని కూడా శాంక్షన్ చేశాము

ఎ ఎన్ ఎం సబ్ సెంటర్స్‌లో డాక్టర్లు లేరన్నారు అది వాస్తవం 750 సబ్-సెంటర్స్‌లో డాక్టర్స్ లేరు డాక్టర్స్ వుంటే మందులు లేవు మందులూ, డాక్టర్స్ వుంటే హాస్పిటల్ బిల్డింగ్స్ లేవు అంటున్నారు రెండూ ఉంటే ఎక్విప్‌మెంట్ లేదంటున్నారు 15 సంవత్సరాలుగా రిక్రూట్‌మెంట్ జరగలేదంటున్నారు ఈ సమస్యల పరిష్కారం కోసం వాటన్నిటిపై స్క్రీన్‌షేన్ చేయడం జరిగిందని తమద్వారా తెలియ చేసుకుంటున్నాను

అదేమాదిరి తిరుపతి క్యాన్సర్ ఇన్‌స్టిట్యూషన్ కోసం కోబాల్ట్ యూనిట్‌కోసం 30లక్షల రూపాయలు ఇచ్చాము అది రిలీజ్ అయింది రవీంద్రారెడ్డిగారు మాట్లాడుతూ గ్రామాలలో విటమిన్-ఎ డెఫిషియన్సీ లేకుండా పిల్లలకు విటమిన్-ఎ యివ్వాలని వారన్నారు అలాగే స్కూలకు ఐరన్ టాబ్లెట్స్ యివ్వాలన్నారు అవి చాలా ఉపయోగకరం అన్నారు

శ్రీ ఎం ఎ. గఫూర్ – కర్నూల్‌లో కోబాల్ట్ యూనిట్ వుంది దానికి సోర్స్ యివ్వండి

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు.- తిరుపతిలో కోబాల్ట్ యూనిట్ అడగలేదు దానికి డబ్బులు మాత్రమే అడిగారు నేను కర్నూలు గురించి ముందే ఎనౌన్స్ చేశాను. ఆ యూనిట్‌కు రెండు లక్షల రూపాయలిస్తున్నాము. సోర్స్ మాసి మీరు రీ పేమెన్స్ చేయండి అందులో తప్పకుండా యిస్తాము

పోలియో ట్రిపుల్ యాంటిజెన్ అంటే రాబిస్ వాక్సిన్ కొరకు అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లోనూ ఫ్రిజ్‌లను ఏర్పాటుచేసి, మందులను యివ్వడం జరుగుతోంది ఇంతేకాకుండా ఇదివరకు అవసరం వున్నా లేకపోయినా, ఇష్టం వచ్చిన మందులను అక్కడ యిచ్చేవారు ఇప్పుడు డిమాండు ప్రకారం అవసరం అయిన మందులను పాస్‌బుక్ పెట్టి డ్రా చేసే విధంగా చేస్తున్నామని తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

కూర్చోండి విజయవాడలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, శ్రీ ఎన్ టి రామారావుగారు ఉన్నప్పుడు ప్రారంభించడం జరిగింది కొంతవరకు కట్టాము కట్టిన తరువాత అక్కడనుంచి వదిలిపెట్టడం జరిగింది దీనికోసం అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చి టెండర్లు పిలిచాము కాని రాలేదు ఇద్దరు, ముగ్గురు అమెరికా నుంచి నాతో మాట్లాడినారు వస్తామని అంటున్నారు మళ్ళీ వాళ్ళను పిలిపించి మాట్లాడి షేల్నెనంత తొందరో ఒక అడ్వర్టైజుమెంటు ఇప్పించి పూర్తిచేస్తాము వుయి విల్ స్టార్ట్ ఇట్ దివాకరరెడ్డిగారు మాట్లాడుతూ సి ఎం రిలీఫ్ ఫండు గురించి వెంటనే యాక్షన్ తీసుకోవాలని చెప్పడం జరిగింది

శ్రీ జె సి దివాకరరెడ్డి.- అధ్యక్షా, ప్రయివేటు కార్పొరేటు ఆసుపత్రులు ఏవయితే ఉన్నాయో అవి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండు చెక్స్ ఆనర్ చేయడం లేదు క్యాష్ కావాలని డిమాండు చేస్తున్నాను దానిపైన యాక్షన్ తీసుకోండి

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – అధ్యక్షా, కార్పొరేటు ఆసుపత్రులు చెక్సు ఆనర్ చేయలేదని చెబుతున్నారు తప్పకుండా యాక్షన్ తీసుకొంటాము ఇంకా దీనిని సింప్లిఫై చేయడానికి ఆలోచిస్తాము నేను ఇంతకుమునుపే, అన్నాను చేశాను ఆసుపత్రిలో క్యాంటీన్, స్నెకిల్ స్టాండ్, షాపు వుంటే ఆక్షన్ వేసి మొత్తం వచ్చే డబ్బు అంతా ఆ ఆసుపత్రికే ఖర్చు పెడతామని నేను మీకు తెలియచేసుకొంటున్నాను ఈ రోజు 770 ఎ.ఎస్ ఎం. పోస్టులకు రిక్రూట్‌మెంట్ చేస్తామని నేను ముందుగానె చెప్పడం జరిగింది డాక్టరు పోస్టులు అన్నీ కూడా ఈ నెల చివరికి భర్తీ చేయడం జరుగుతోంది ఇంతేకాకుండా చాలా సలహాలు ఫిమ్మనావుంటే ఎప్పటికప్పుడు ఇవ్వవమ్మ ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఇంప్లిమెంటు చేయడంకోసం ఆఫీసులను స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాము ఈ రోజు అమానుల్లాఖాన్‌గారు మాట్లాడుతూ పిన్సిపాల్ సెక్రటరీ మెనారిటీ వెల్ఫేర్‌కు పోస్టు చేయమని చెప్పారు ఆయన అక్కడ పనిచేయకుండా వేరే దగ్గర పోతా అంటున్నారు ఏ పోస్టు కావాలన్నా ఇస్తాము కాని పనిచేయకపోతే మాత్రం వారికి నేను సహకరించను ఎవరికి సహోర్టు చేసే పరిస్థితి ఉండదు అని మీకు తెలియచేసుకొంటున్నాను సమర్థవంతులైన వారిని ఉపయోగించుకొని వారు ఎంత బాగా పనిచేస్తామని అంటే అంత పని ఇస్తామని మీకు తెలియచెసుకొంటున్నాను అమానుల్లాఖాన్‌గారు చెప్పిన ఆఫిసరు గురించి వారికి బాగా తెలుసు నేను ఎక్కువగా చెప్పె పనిలేదని నేను మీకు తెలియజెసు కుంటున్నాను ఈ రోజు ఈ కార్యక్రమాలన్ని జయప్రదం చేయడంకోసం మీరు అందరు కూడా మనస్ఫూర్తిగా సహకరించవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను

---

* జెషీంద్

ప్రభుత్వ బిల్లు

1998, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు-

Sri P. Ashok Gajapathi Raju(Deputing the Chief Minister) Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates Clerks' Welfare Fund (Amendment) Bill, 1998."

Chairman:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates Clerks' Welfare Fund (Amendment) Bill, 1998."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

1 30 మ·

304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము: కోళ్ళు, పశువుల దాణాలక్రింద రొయ్యల దాణాలను వర్గీకరించుట గురించి·

శ్రీ డి రామమోహన్(గన్నవరం) – సర్ ఇది అక్వా ఫీడ్‌కు సేల్స్‌టాక్స్ విషయంలో వచ్చిన వివాదం గురించి ప్రస్తావించిన 304 పౌల్ట్రీ మరియు కేటిల్‌కు ఫీడ్ తయారుచేసే విధానంలో అక్వా కల్చర్‌కు అంటే చేపలకు, రొయ్యలకు కూడా ఫీడ్ తయారుచేసి పెట్టడం జరుగుతోంది రొయ్యలకు, చేపలకు మేత తయారుచేసే విధానంలో మరియు కోళ్ళు, పశువులకు మేత తయారుచేసే విధానంలో ఎలాంటి బేధాలు లేవు తయారుచేసే విధానంలోనే కాక వాటి ముడిసరుకుల విషయంలో కూడా ఎట్టి తేడాలు లేకుండా ఒకేవిధంగా ఉంటాయి 1989వ సంవత్సరంలో ప్రత్యేకంగా రొయ్యలకు, చేపలకు మేత తయారుచేసేందుకు కొన్ని సంస్థలు ప్రారంభించబడ్డాయి 1990వ సంవత్సరంలో ఎసెస్‌మెంట్ చేసేప్పుడు అప్పటి అధికారులు దీనిగురించి చర్చించుకొని ప్రాన్ అండ్ ఫిష్ అనే మాటలు షెడ్యూల్‌లో లేవు కాబట్టి వీటి టాక్సేషన్ విధానం ఏవిధంగా పెట్టాలని ఆలోచన చేసి పౌల్ట్రీ కేటిల్ ఫీడ్ కొరకు మేత తయారుచేసే విధానంలోగాని, వాడే ముడిసరుకుల విషయంలోగాని ఫీడ లేకుండా ఒకే విధంగా ఉండటాన్ని దృష్టిలో ఉంచుకొని పౌల్ట్రీ కేటిల్ షెడ్యూల్‌లోని వీటిని కూడా పెట్టి 1 శాతం టాక్స్ ఎసెస్‌మెంట్ చేయడం జరిగింది ఆ తరువాత నాలుగు సంవత్సరాలు అనగా 1990-91, 1991-92, 1992-93, 1993-94 సంవత్సరాలలో అదేవిధంగా ఎసెస్‌మెంట్ చేయడం జరిగింది 1994వ సంవత్సరం చివరలో మరొక అధికారి వచ్చి ఈ రొయ్య అనేమాట షెడ్యూల్‌లో లేదు కాబట్టి దీనిని ప్రత్యేకంగా ట్రీట్‌చేస్తూ ధీనిపై 6 శాతం టాక్స్ వేయాలని చెప్పబట్టి కాకుండా 1989 నుండి రీఎసెస్‌మెంట్ చేసి అప్పటినుండి బకాయిలు కట్టమని అనడం జరిగింది సేల్స్‌టాక్స్ అనేది కష్టమర్‌వద్ద వసూలుచేసి కట్టేదిగాని లాభాలు మొత్తం కట్టేది కాదు అప్పుడు అధికారులే 1 శాతం టాక్స్ కలెక్ట్ చేయండని అనడం జరిగింది 1994వ సంవత్సరంలో వచ్చిన స్కామ్‌లోనివల్ల అక్వా కల్చర్ రైతుల పరిశ్రమలలో ఉన్న అక్వా కల్చర్ అంతా అంతుబట్టని జబ్బులతో నాశనమైపోయింది 1994 నుండి కూడా ఈ అక్వా కల్చర్ ఫీడ్‌ను తయారుచేసే సంస్థలన్నీ మూసివేయడం జరిగింది అటువంటి వారిని పెంచిన టాక్స్ ప్రకారం పాత టాక్స్ బకాయిలు కూడా కట్టమని అడుగుతున్నారు వారు ఈనాడు ఆ టాక్స్ కట్టే పరిస్థితిలో లేరు ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేసేది ఒక్కటే పౌల్ట్రీ మరియు కేటిల్ కొరకు తయారుచేసే మేత విధానం, వాడే

ముడిసరుకులు ఒక్కటే కాబట్టి వీటికి కూడా వాటితో సమానమైన గుర్తింపు ఇవ్వాలి ఈ ఈ విషయాన్ని నేను 1995 బడ్జెట్ సెషన్‌లో కూడా రెయిజ్ చేయడం జరిగింది అప్పటి ముఖ్యమంత్రిగారు ఎన్ టి రామారావుగారు ఇది కామన్ సెన్స్ పాయింట్ కాబట్టి పౌల్ట్రీ, కేటిల్ అండ్ ఆల్ అదర్ లైవ్‌స్టాక్ అని చెప్పటం జరిగింది 1995లో ప్రభుత్వం ఈ రొయ్యలకు చేపలకు కూడా షెడ్యూల్‌ను పెట్టడం జరిగింది టాక్సేషన్ కూడా 4 శాతంగా పెట్టడం జరిగింది. మొదట ప్రభుత్వ అధికారులు చెప్పిన విదంగానే వీరు టాక్స్ కట్టారు మరలా అదే అధికారులు మొట్టమొదటి నుండి అంటే నాలుగు సంవత్సరాల నుండి ఎక్కువ మొత్తం కట్టమంటే వీరు కట్టలేరు ఈ రోజ పౌల్ట్రీ, ఫిష్ అండ్ అదర్ లైవ్ స్టాక్ ఫీడ్ అని రెండు షెడ్యూల్స్ పెట్టవలసిన అవసరం లేదు ఒక్క షెడ్యూల్‌లోనే ఆల్ లైవ్‌స్టాక్ ఫీడ్ అంటే సరిపోతుంది ఈ పరిశ్రమలన్నీ మూసివేసి ఉన్నాయి రైతులు ఈ టాక్స్ కట్టలేరు కావున ప్రభుత్వం దీనిని మానవతా దృక్పథంతో పరిశీలించి మొట్టమొదటినుండి 4 శాతం టాక్సేషన్ అనేది కాకుండా పౌల్ట్రీ కేటిల్‌కు ఏవిధంగా టాక్సేషన్ వేశారో అదే టాక్సేషన్ విధానం దీనికి కూడా వర్తింపచేయాలి అని కోరుతున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్ష మహాశయా, ఈ రొయ్యల పరిశ్రమల్లో మిడిల్ క్లాస్, పేద మిడిల్ క్లాస్ మొదలుకొని వ్యాపారస్థులవరకు చాలామంది పెట్టుబడులు పెట్టారు మొట్టమొదటి రెండు, మూడు సంవత్సరాలు మాత్రం లాభాలు బాగానే వచ్చాయి దీనితో ఎక్కువ మంది, పెద్దపెద్ద కోటీశ్వరులు కూడా ఇందులోకి దిగారు అయితే దురదృష్టవశాత్తు వారంతా కూడా దివాళా తీసే పరిస్థితి నేడు వచ్చింది బ్యాంక్స్ అప్పులు ఇవ్వడానికి కూడా నిరాకరిస్తున్నాయి ఈ రొయ్యల పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లో బాగా నష్టపోయిన పరిశ్రమ. వీరు ఈ పరిస్థితిలో ఉండే మొట్టమొదట వీరిపై 1 శాతం సేల్స్ టాక్స్ వేసి దానిని ఇప్పుడు 4 శాతం చేస్తే కట్టలేని పరిస్థితిలో వీరు ఉన్నారన్న మాట వాస్తవం ఇందులో ఉన్న చాలామంది చిన్నవాళ్ళు కూడా ఈనాడు దివాళా తీశారు ఇప్పుడు పెద్దపెద్ద వారు కూడా దివాళా తీసే పరిస్థితిలో ఉన్నారు రేటు బాగా ఉన్నప్పటికీ ఉత్పత్తి మాత్రం పెరగటం లేదు పశ్చిమగోదావరి, కృష్ణ, ప్రకాశం, విశాఖపట్నంలలో ఈ రొయ్యల పరిశ్రమ పెద్దయెత్తున నష్టపోవడం జరిగింది కనుక ఈ విషయాన్ని మానవతా దృష్టితో పరిశీలించి పెంచిన టాక్స్‌ను తగ్గించాలి నష్టపడిన వీరిని దృష్టిలో ఉంచుకొని పెంచిన 4 శాతం టాక్స్‌ను 1 శాతంకు తగ్గించాలి

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం రొయ్యల పరిశ్రమగాని, చేపల పరిశ్రమగాని దినదినం అభివృద్ధి చెందే పరిశ్రమలు

1.40 మ.

అధ్యక్షా, ఇది చాల ఇంపార్టెంట్ విషయం రొయ్యలు, చేపల పరిశ్రమ ఇంకా అభివృద్ధి చెందవలసివుంది చిన్న చిన్న చెరువులు తవ్వి వాటిలో చేపలు, రొయ్యలు పెంచడం జరుగుతూంది ఒక కుటీర పరిశ్రమగా దీనిని నడిపిస్తున్నారు. ప్రభుత్వం దీనిని ఎన్‌కరేజ్ చేయవలసిన అవసరముంది క్రోళ్ళమేతకు పశువులమేతకు 1 శాతం బ్యాక్స్ వసూలు చేస్తున్నారు ఈ రొయ్యలమేతకు కూడా 1 శాతం పన్ను విధిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. 6 శాతం బ్యాక్స్ పెట్టడంవల్ల రైతులు మేతను కొనుక్కోలేకపోతున్నారు; ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది అందువల్ల ఈ

పరిశ్రమ మూతపడే ప్రమాదం కూడా ఉంది కాబట్టి రొయ్యల మేతపై । శాతం పన్ను మాత్రమే విధిస్తే బాగుంటుందని మాపార్టీ తరఫున మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – అధ్యక్షా, ప్రభుత్వం ఒక విషయం స్పష్టంగా చెబుతున్నది రొయ్యల మేతను పశువుల, కోళ్లమేత క్రిందికి తీసుకురావడానికి వీల్లేదని ఎందుకు తీసుకురాకూడదనేది ప్రశ్న మనదేశంలో గాని, మనరాష్ట్రంలో గాని కోళ్ల పెంపకానికి, పశువుల పెంపకానికి ప్రభుత్వం సహకరిస్తూ సబ్సిడీలు ఇస్తున్నారు రొయ్యల పెంపకానికి కూడా ప్రభుత్వం మొదట్లో సహకరించింది సబ్సిడీలు ఇచ్చింది· కాని సుష్రింకోర్టు రొయ్యల పెంపకంకొరకు గ్రామ చెరువులు వాడుకోకూడదని ఉత్తర్వులు జారీచేసింది దీనివల్ల రొయ్యల పెంపకం దారులు దెబ్బతింటారు మన రాష్ట్రంలో కోళ్ల పెంపకాన్ని ఒక పరిశ్రమగా గుర్తించినందున అది అభివృద్ధి చెంది ఈనాడు కోడిగుడ్లను ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేస్తున్నాము అలాగే మనం రొయ్యల పెంపకాన్ని కూడా పరిశ్రమగా తీసుకున్నాము చాలమంది పారిశ్రామికవేత్తలు కాని, సామాన్యులు గాని సముద్రతీరంలో ఉన్నవారు ఈ పరిశ్రమను పెంచడానికి ముందుకు వచ్చారు పశువులమేతకు । శాతం పన్ను విధిస్తున్నారు, గతంలో 6 శాతం విధించేవారు అయా పరిశ్రమల వర్గాలవారు రెప్రజంటేషన్ పెట్టుకుంటే దానిని । శాతానికి తగ్గించారు· ఈ రకంగా కోళ్ల మేతకు, పశువుల మేతకు ఏ రకంగా । శాతానికి పన్ను తగ్గించారో రొయ్యలమేతకు కూడా ఆ రకంగా । శాతం పన్ను విధిస్తే రొయ్యల పెంపకందారులకు నష్టం కలగకుండా వారు ఆ పరిశ్రమను పెంచి, పోషించడానికి అవకాశం కలిగించిన వారమవుతాము ఈ పరిశ్రమను కూడా వ్యవసాయంగా గుర్తించి రొయ్యల మేతకు । శాతం పన్ను విధించాలని కోరుకుంటూ శ్రీ గద్దె రామ్‌మోహన్‌గారు అధికారపార్టీ సభ్యులెనప్పటికి ప్రతిపక్షాల వారందరం కూడా దీనికి సపోర్ట్ చేస్తున్నాము అడగందే అమ్మ అయినా పెట్టదని అధికారపార్టీ సభ్యుడు కోరినప్పటికి ప్రతిపక్ష సభ్యులం కూడా బలపరుస్తున్నాము కాబట్టి వారు చెప్పినట్లుగా రొయ్యల మేతకు । శాతం పన్ను విధించాలని ఆర్థిక శాఖమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ జక్కా వెంకయ్య – అధ్యక్షా, రొయ్యల పరిశ్రమ అనేది మన దేశానికి రాకూడని పద్ధతిలో వచ్చింది క్రోస్తా ప్రాంతమంతా చెట్లు పోయాయి వాతావరణం చెడిపోయింది, రొయ్యల గుంటలు వచ్చాయి అవి ఏ కారణంతోనో గాని పొల్యూషన్‌వల్ల విపరీతంగా వనిపోయి రొయ్యల పెంపకందార్లు దెబ్బతీన్నారు అమెరికా వారి డ్రెసింగ్ టేబుల్స్‌కు వెళ్లి డబ్బు విపరీతంగా వస్తుందనుకున్నవారు దెబ్బతిన్నారు మా నెల్లూరు జిల్లాలో సుమారు 15కోట్ల రూపాయలు పెట్టుబడి పెడితే దాదాపు అన్నీ మూతపడిపోయాయి అదేవిధంగా క్రోస్తా ప్రాంతంలో కూడా ధైర్యం, రిస్క్ చేసిన రొయ్యల పెంపకందార్లకు గోరుచుట్టు మీద రోకటిపోటులాగా అదనపుటాక్స్ వేయడం సరియైనది కాదు నష్టపోయిని పరిశ్రమలకు రాయితీలిస్తున్నారు క్రొత్తగా పెట్టే పరిశ్రమలకు సేల్స్‌టాక్స్ ఎగ్జెంప్షన్, షిడ్యుల్డ్ రాయితీలాంటివి ఇస్తున్నారు, అదేవిధంగా రొయ్యల పరిశ్రమను

బ్రతికించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఇన్‌సెంటివ్ ఇవ్వడమనేది అవసరం రొయ్యల పెంపకందార్లు కోరినట్లు వారికి రాయితీలు ఇవ్వాలని మా పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు – అధ్యక్షా, రొయ్యల పరిశ్రమ కోస్తా ప్రాంతంలో చాల ముఖ్యమైన పరిశ్రమ వ్యవసాయ భూములను చెరువులుగా మార్చి ఈ పరిశ్రమను కొనసాగిస్తున్న కారణంగా ఎంతోమందికి ఉపాధి దొరుకుతుంది రైతులే కాక ఎంతోమంది పేద, మధ్యతరగతి ప్రజలు కూడా దీనిపట్ల ఉపాధి పొందుతున్నారు. ఇటువంటి పరిశ్రమకు అనేక ధపాలుగా తెగుళ్ళు వచ్చి దెబ్బతిన్నది ఈ పరిశ్రమను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది కోళ్ళ మేతకు ట్యాక్స్ 1 శాతం ఉండగా ఇప్పుడు నాలుగు శాతం చేశారు రొయ్యల మేతకు 8 శాతం చేశారు ఇది అధికంగా ఉంది రైతులలో ఎటువంటి అసంతృప్తి రాకుండా ఈ ట్యాక్స్ పెంపువల్ల వచ్చే దానిని పెద్ద ఆదాయంగా పరిగణించకుండా రొయ్యల చెరువు పరిశ్రమను వ్యవసాయంగా తీసుకొని వ్యాపార దృక్పథంతో చూడకుండా దీనికి బాక్స్‌ను ఎక్కువ వేయకుండా తగ్గించాలని కోరుతున్నాను కోళ్ళమేతకు 4 శాతం ఉంది కాబట్టి దీనికి కూడా 4 శాతం చేయాలని కోరుతున్నాను దీనివల్ల జాతీయాదాయం కూడా లభించే అవకాశం ఉంది కాబట్టి దీనిని తప్పకుండా ప్రోత్సహించవలసిన అవసరముంది కాబట్టి ట్యాక్స్ తగ్గించాలని కోరుతున్నాను

శ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రెడ్డి – అధ్యక్షా, ఈ రొయ్యల పెంపకానికి మొదటిసారి వేసిన పన్ను 4 శాతం, అప్పుడు ఉత్పత్తి బాగుండేది అప్పుడు రోగాలు కూడా రాలేదు అందువల్ల మొదటిసారి 4 శాతం పన్నువేయడం జరిగింది కాని ఇప్పటి పరిస్థితి చూస్తే ఈ రొయ్యల పెంపకందార్లు పూర్తిగా దెబ్బతిన్నారు. దీనికి కారణం వాటికి రోగాలు వచ్చాయి ఉత్పత్తి తగ్గిపోయింది అందువల్ల ఎగుమతి అవకాశాలు కూడా లేవు ఇప్పుడు ఉత్పత్తి తగ్గిపోయింది కాబట్టి పన్ను కూడా తగ్గించవలసిన పరిస్థితి ఏర్పడింది కోళ్ళమేతకు, పశువులమేతకు 1 శాతం పన్ను ఉంది దీనికి కూడా 1 శాతం చేయండి ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఈ రొయ్యల పెంపకం జరుగుతున్న ప్రాంతాలను ప్రత్యక్షంగా చూడండి లేకపోతే అధికారులను పంపించండి గతంలో ఎగుమతి పుష్కలంగా ఉండేది, ఇప్పుడు ఎగుమతి కావడం లేదు దానికి కారణం వాటికి రోగాలు రావడంవల్ల రైతులు దివాళా తీశారు ఫైనాన్స్ మినిస్టర్‌గారిని కోరేది ఏమంటే మీరు ఒక ఆఫీసర్‌ను పంపించి ఇన్‌స్పెక్ట్ చేయించండి పరిస్థితి తెలిసిపోతుంది 4 శాతం పన్నును 1 శాతం చేయడానికి ప్రయత్నం చేయండి, ఇది రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌గా ఇవ్వాలి సుమారు మూడు, నాలుగు సంవత్సరాల నుండి విధిస్తున్న పన్నువల్ల వారు దివాళా తీశారు మధ్యతరగతి, పెద్దతరగతి వారు బ్యాంకులనుండి అప్పులు తీసుకున్నారు, ఇప్పుడు బ్యాంకులు కూడా అప్పు ఇవ్వడం లేదు కాబట్టి వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రానివ్వకుండా ఫైనాన్స్ మినిస్టర్‌గారిని కోరేది ఏమంటే అధికారులను పంపించి పరిస్థితులను అర్థంచేసుకొని అనుగుణంగా పన్ను

వివరించండి, కాబట్టి పన్నులు తగ్గించే ప్రయత్నం చేయాలని మీద్వారా ఫైనాన్స్ మినిస్టర్ గారిని ప్రత్యేకంగా కోరుతున్నాను

1:50 | శ్రీ పి అశోక్‌గజపతిరాజు – అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినదంతా విన్నాను
మ: | The shrimp business is going through rough weather. ఇది అందరికీ తెలిసిన విషయమే అయితే ముఖ్యంగా ఈ లిమిటెడ్ ఇష్యూస్‌లో There are two points that are primarily raised by the Hon'ble Members. One is relating to what should be the tax for the future. 1957లో ఈ అమ్మకం పన్నుచట్టాన్ని తీసుకువచ్చాము and the then Legislative passed it. దాంట్లో అన్‌క్వాసిఫైడ్ ఐటెమ్స్ కొన్ని వున్నాయి డెఫినిషన్ చేకషోతే అది అన్‌క్వాసిఫైడ్ ఐటెమ్ క్రిందకు వస్తుంది దానికి ఒక రేటును పెట్టారు They did it in their own wisdom at that time. In the year 1957, I don't think there were any shrimp farms in our State, much less in our country. క్వాసిఫైడ్ మరియు అన్‌క్వాసిఫైడ్ ఐటెమ్స్‌కు సంబంధించి పలురకాల అధికారులు విభిన్నమయిన రేట్లను పెట్టారు. వారు క్యాసేజుడిషియల్ కవుతారు గనుక ఏదో అసెస్‌మెంట చేశారు అయితే ప్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్‌తో 31 3 95 నాడు లైవ్‌స్టాక్‌కు నాలుగుశాతంగా రేటును నిర్ణయించారు From then onwards there is no problem on prospective effect. అయితే ప్రాస్‌పెక్టివ్‌కు సంబంధించి రేటును తగ్గించాలని ఒక సలహా యిచ్చారు ఇది ఒక ఇష్యూ ఇక రెండవదైన రెట్రాస్పెక్టివ్‌కు సంబంధించి చాలా యిబ్బందులున్నాయి This is the first time that cutting across Party lines everyone is requesting for a retrospective waiver of this tax ఇంతకుముందు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అంటే కవినితి ఆరోపణలతో కూడిన చర్యలని అంటుండేవారు మన ప్రభుత్వం ఏమి చేసిందంటే, From the first day because I handled Commercial Taxes also from 1995 onwards, which I handled it first we have not been giving any relief on tax with retrospective effect గతంలో కాంగ్రెస్ హయాంలో వారు లిక్కర్‌కు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌ను యిచ్చారు దాంతో కంపు ఏర్పడింది కోట్లకొలది రూపాయలు చేతులు మారాయనీ ఆరోపణలు వచ్చాయి So, the principle itself was incorrect.

శ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రెడ్డి – మీరు ఎమెండ్‌మెంట్ తీసుకురావచ్చుగదా, మీమీద నిందరాదు ఈ అసెంబ్లీలో పాస్ చేయవచ్చు గదా

శ్రీ పి అశోక్‌గజపతిరాజు – అసెంబ్లీలో యిన్‌ఫ్లేషన్ పెట్టవచ్చు అయితే ఇంటర్ ప్రిటేషన్ ఆఫ్ యాక్ట్‌కు సంబంధించి కోర్టులు మాస్తాయి ఏదయినా మనకు యాంబిగ్యిటీ వుంటే ప్రాబ్లం వస్తుంది. అందుకోసం ambiguity has been removed from prospective effect. Speaker Sir, cutting across party lines,

పేజీ నెం

8. ప్రభుత్వ బిల్లు:
1998 ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమనిధి (సవరణ) బిల్లు. . 340

(ప్రవేశపెట్టబడినది).

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము: కోళ్లు, పశువుల దాణాల క్రింద రాయితీల దాణాలను వర్గీకరించుట గురించి . 341

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."